
దర్శించండి - తరించండి
స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్
A/c No. 30178925930, IFSC No. SBIN0010105
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

విజయవాడ, హైదరాబాద్ నుండి ప్రచురణ

| విజయవాడ | సంపుటి : 24 | సంచిక : 272 | ది. 7-1-2026 | బుధవారం | పేజీలు : 8 | వెల : రూ.1/- |
|---|---|---|---|---|---|---|
| VIJAYAWADA | Vol.No : 24 | Issue No : 272 | Date : 7-1-2026 | Wednesday | Pages : 8 | Rs.1/- |


## పోలవరం ప్రాజెక్టుకు సీఎం చంద్రబాబు

### నిర్మాణం పనుల పురోగతిపై పరిశీలన

**అమరావతి,జనవరి 6 (వార్తాప్రభ) :** రాష్ట్ర జీవనాడి పోలవరం ప్రాజెక్టును ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రేపు సందర్శించనున్నారు. ప్రాజెక్టు నిర్మాణం పనుల పురోగతిని సీఎం స్వయంగా పరిశీలించనున్నారు. బుధవారం ఉదయం 10 గంటలకు క్యాంపు కార్యాలయం నుంచి సీఎం నేరుగా హెలికాప్టర్‌లో పోలవరం వెళ్లనున్నారు. ప్రాజెక్టు వ్యూ పాయింట్‌తో పాటు... కాఫర్ డ్యామ్, బట్రస్ డ్యామ్, ఈసీఆర్ఎఫ్ గ్యాప్ 1, గ్యాప్ 2 పనులను పర్యవేక్షిస్తారు. నిర్మాణం చివరి దశకు చేరుకున్న డయాఫ్రమ్ వాల్‌ను కూడా సీఎం పరిశీలించనున్నారు. అనంతరం ప్రాజెక్ట్ సైట్ వద్దనే అధికారులతో సమీక్ష నిర్వహిస్తారు. అలాగే మీడియా సమావేశాన్ని నిర్వహిస్తారు.

## టీమ్ వర్క్... బెటర్ రిజల్ట్స్... ఇవే అభివృద్ధి మంత్రం

- 2026లోనూ పెట్టుబడుల ఫ్లో ఏపీ వైపే ఉండాలి
- విద్యుత్ రంగంలో సంస్కరణలు తెచ్చాం.. ట్రూ డౌన్ కు నాంది పలికా
- సూర్యలంక బీచ్ అభివృద్ధికి మాస్టర్ ప్లాన్
- 14వ ఎస్ఐపీబీ సమావేశంలో సీఎం చంద్రబాబు
- రూ.19,391 కోట్ల పెట్టుబడులకు, 11,753 ఉద్యోగాలకు ఆమోదం
- ఏపీ ఐటీ ఇన్‌ఫ్రా కనెక్ట్ పోర్టల్ ఆవిష్కరించిన ముఖ్యమంత్రి



**అమరావతి,జనవరి 6 (వార్తాప్రభ) :** 2025వ సంవత్సరంలో టీమ్ వర్క్ తో చేయడం వల్లే పెట్టుబడుల్లో బెటర్ రిజల్ట్స్ సాధించామని... ఈ 2026లోనూ అదే ఉత్సాహంతో పని చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంత్రులకు, అధికారులకు దిశా నిర్దేశం చేశారు. మంగళవారం రాష్ట్ర సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన 14వ ఎస్ఐపీబీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వివిధ ప్రాజెక్టులకు రాష్ట్ర స్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు ఆమోదం తెలిపింది. పరిశ్రమలు, పర్యాటకం, ఫుడ్ ప్రాసెసింగ్, ఇంధన రంగాల్లో వివిధ పెట్టుబడులను 14వ ఎస్ఐపీబీ సమావేశం ఆమోదించింది. 14వ ఎస్ఐపీబీ సమావేశంలో మొత్తంగా 14 సంస్థలకు చెందిన రూ.19,391 కోట్ల పెట్టుబడులకు ఆమోదం లభించింది. వీటి ద్వారా 11,753 మందికి ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి. దీంతో ఇప్పటి వరకు రూ.8,74,705 కోట్ల పెట్టుబడులకు ఆమోదం లభించగా, 8,35,675 మందికి ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి. ఎస్ఐపీబీ సమావేశం ప్రారంభం కాగానే మంత్రులు, సీఎస్ సహా వివిధ శాఖల ఉన్నతాధికారులు ముఖ్యమంత్రికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. 2025లో భారీ ఎత్తున పెట్టుబడులు వచ్చేలా చేయగలిగామని సీఎంతో చెప్పారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ..."2025లో రాష్ట్రం కోసం అందరూ అద్భుతంగా పని చేశారు. గత ప్రభుత్వ పాలనలో పోయిన బ్రాండ్ ఇమేజ్ రాష్ట్రానికి తిరిగి వచ్చి పెద్ద ఎత్తున పెట్టుబడులు వచ్చాయి. భారీ పరిశ్రమలు ఏపీలో పెట్టుబడులు పెడుతున్నాయి. గూగుల్, టాటా, జిందాల్, బిర్లా, అదానీ, రిలయన్స్, టీసీఎస్, కాగ్నిజెంట్ వంటి ప్రముఖ సంస్థలు ఏపీలో పెట్టుబడులు పెట్టాయి. ఏ చిన్న పొరపాటుకు తావివ్వకుండా మంత్రులు, అధికారులు బాధ్యత తీసుకోవాలి."అని సీఎం చంద్రబాబు చెప్పారు.

**ప్రజలపై భారాన్ని తగ్గించగలిగాం... సంతోషంగా ఉంది: సీఎం చంద్రబాబు..** "విద్యుత్ రంగంలో అద్భుతంగా పనిచేశాం. 13 పైసలు విద్యుత్ ఛార్జీలు తగ్గించాం. రూ.4500 కోట్ల ట్రూఅప్ ఛార్జీల భారాన్ని ప్రజలపై వేయకుండా ప్రభుత్వమే భరించాలని నిర్ణయించాం. విద్యుత్ కొనుగోళ్ల ధరలను కూడా తగ్గించేలా ప్రణాళికలు రూపొందిస్తున్నాం. 2029 నాటికి విద్యుత్ కొనుగోలు ధరను రూ. 3.70కు తగ్గించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ప్రజలపై విద్యుత్ ఛార్జీల భారం పడకుండా చూడడం నాకు చాలా సంతోషాన్నిచ్చింది. విద్యుత్ రంగంలో మనం చేసిన కృషి వల్లే డేటా సెంటర్లు వచ్చాయి. విద్యుత్ రంగంతోపాటు... వివిధ రంగాల్లో పెట్టుబడులు బాగా వచ్చాయి. దావోస్ సదస్సుకు వెళ్లాం ఏపీ బ్రాండ్ ప్రమోట్ చేయగలిగాం... విదేశీ కంపెనీలను ఆకర్షించగలిగాం. ఏపీకి గూగుల్ ఏఐ డేటా సెంటర్ తీసుకురావడానికి లోకేష్ కృషి చేశారు. స్పస్ ఇచ్చే కిక్ అద్భుతంగా ఉంటుంది... ఆ కిక్ కోసం అందరూ పని చేయాలి. స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్సులో ఫలితాలు రావాలనే లక్ష్యంతో పని చేయాలి."అని సీఎం సూచించారు.

**ఐ ల్యాండ్ టూరిజం అభివృద్ధిపై ఫోకస్..** "సూర్యలంక అత్యంత సురక్షతమైన బీచ్ ప్రాంతం. బీచ్ టూరిజంపై మాస్టర్ ప్లాన్ తయారు చేయండి. సూర్యలంక బీచ్ రిసార్ట్స్ బ్రాండింగ్ చేయండి. సూర్యలంక బీచ్ ఫ్రంట్ అభివృద్ధి చేయాలి. 15 కిలోమీటర్ల మేర క్లీన్ బీచ్ ఫ్రంట్ ఉండాలి. కాలుష్య రహిత ప్రాంతంగా సూర్యలంక బీచ్ ఫ్రంట్ ఉండాలి. సూర్యలంకతో పాటు సూళ్లూరు పేట వద్ద ఉన్న చిన్ని చిన్న ద్వీపాలను కూడా బీచ్ టూరిజం కింద అభివృద్ధి చేయవచ్చు. మాల్దీవ్స్ తరహాలో ఐ ల్యాండ్ టూరిజం తయారు చేసుకోవాలి. 25 వేల గదులు నిర్మించగలిగితే పర్యాటకుల్ని ఆకర్షించవచ్చు. టూరిజం కార్పోరేషన్ మరింత బలోపేతం కావాలి. సూర్యలంక ఏపీటీడీసీ రేటింగ్ పెరగాల్సిన అవసరం ఉంది. రాబోయే 15 ఏళ్లలో వెయ్యి కోట్ల ఆదాయం టూరిజం కార్పోరేషన్ కు వచ్చేలా ప్రణాళికలు సిద్ధం చేయాలి. పాపికొండలు-పోలవరం ప్రాంతాన్ని పర్యాటకంగా అభివృద్ధి చేసే అంశంపై దృష్టి పెట్టండి. కోనసీమ, పులికాట్, విశాఖ క్లస్టర్లు అత్యద్భుత పర్యాటక క్లస్టర్లుగా తయారవుతాయి. అనంతపురం నుంచి గండికోట వరకూ టూరిజం క్లస్టర్లలో కూడా పర్యాటకానికి అవకాశం ఉంది. తిమ్మమ్మ మర్రిమాను అతిపెద్ద మర్రిచెట్టు. గూగుల్ మ్యాపింగ్ చేయండి. ఈ చెట్టుకు 2 వేల ఏళ్ల చరిత్ర ఉంది. ఆవకాయ్ ఫెస్టివల్, ఫ్లెమింగో ఫెస్టివల్, గండికోట ఉత్సవాలు, విశాఖ అరకు ఉత్సవ్, సీ టూ స్కై, ఏపీ ట్రావెల్ మార్ట్ లను ఘనంగా నిర్వహించండి. విశాఖ, అమరావతికి హోటళ్లు, ఆస్పత్రులు విద్యా సంస్థలు వచ్చేలా చూడండి. ప్రతిష్టాత్మక విద్యా సంస్థలకు మాన్సాస్ ట్రస్ట్ తన భూములను విరాళంగా ఇచ్చేందుకు సిద్ధంగా ఉంది. ఆ దిశగా ప్రణాళికలు సిద్ధం చేయండి." అని సీఎం చెప్పారు.

**ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లతో రైతులకు మేలు..** "మరిన్ని ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు తిరుపతి ప్రాంతానికి రావాల్సి ఉంది. అప్పుడే రైతులకు ప్రయోజనం కలుగుతుంది. వివిధ రకాల వెరైటీలు, ఫుడ్ ప్రాసెసింగ్ ఉత్పత్తులు గ్లోబల్ మార్కెట్లకు వెళ్లాలి. వాల్యూ అడిషన్ జరిగితేనే రైతులకు గరిష్ట ప్రయోజనం దక్కుతుంది. ఫుడ్ ప్రాసెసింగ్ సంస్థలతో సమావేశం ఏర్పాటు చేయండి. ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో ఏపీ ఛాంపియన్ కావాలి. ప్రస్తుతం రైతులు ఉద్యాన పంటల వైపు మొగ్గు చూపుతున్నారు. భవిష్యత్తులో ఉద్యాన ఉత్పత్తులు పెద్ద ఎత్తున పండే అవకాశం ఉంది. దానికి అనుగుణంగా ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు కావాలి. పాలసీల అమలు విషయంలో ఎలాంటి డీవియేషన్ ఉండేందుకు వీల్లేదు. అందరికీ సమానంగా అవకాశాలు అందాలి. పాలసీ నిబంధనల్లో ఎలాంటి మినహాయింపులూ ఉండకూడదు.

## తీర ప్రాంత అడవుల రక్షణ.. ఆక్రమణల నిరోధంపై దృష్టి

- గ్రేట్ గ్రీన్ వాల్, 50 శాతం గ్రీన్ కవర్ ప్రాజెక్టుల పర్యవేక్షణకు ప్రత్యేక టాస్క్ ఫోర్స్
- నిర్దేశిత లక్ష్యలకు అనుగుణంగా పనుల్లో ఖచ్చితమైన పురోగతి కనబడాలి
- జనవరి నెలాఖరులోపు రూట్ మ్యాప్ సిద్ధం చేయాలి
- సచివాలయంలో అటవీశాఖతో సమీక్ష సమావేశంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్



**అమరావతి,జనవరి 6 (వార్తాప్రభ) :** తీర ప్రాంత అడవుల రక్షణ ఆక్రమణల నిరోధానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ.. గ్రేట్ గ్రీన్ వాల్, 50 శాతం గ్రీన్ కవర్ ప్రాజెక్టులను యుద్ధ ప్రాతిపదికన ముందుకు తీసుకువెళ్లాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, అటవీ పర్యావరణ శాఖల మంత్రి పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. జనవరి నెలాఖరులోపు అందుకు సంబంధించి ఒక రూట్ మ్యాప్ సిద్ధం చేయాలని ఆదేశించారు. తీర ప్రాంతం వెంబడి ఉన్న మొక్కలకు భద్రత కల్పించడం, అటవీ భూములు ఆక్రమణలకు గురి కాకుండా చూసే బాధ్యతను తీర ప్రాంత నివాసిత సమాజాలకు అప్పగించాలని తెలిపారు. రాష్ట్రాన్ని 50 శాతం పచ్చదనంతో నింపడం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తనకు వ్యక్తిగతంగా నిర్దేశించిన లక్ష్యల్లో ఒకటని, ఈ ప్రాజెక్టును ప్రతిష్టాత్మకంగా ముందుకు తీసుకువెళ్లాలని తెలిపారు. అనుబంధంగా ఉండే అన్ని ప్రభుత్వ శాఖలతో ఒక టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేసి ప్రాజెక్టులను ముందుకు తీసుకువెళ్లాలన్నారు. మంగళవారం వెలగపూడి, సచివాలయం 2వ బ్లాక్ లోని క్యాంపు కార్యాలయంలో అటవీ శాఖ ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. గ్రేట్ గ్రీన్ వాల్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్, 50 శాతం గ్రీన్ కవర్ ప్రాజెక్టుల పురోగతిపై చర్చించారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ "భారత దేశంలో సుదీర్ఘ తీర ప్రాంతం ఉన్న రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ ఒకటి. సుమారు 974 కిలోమీటర్ల పొడవు ఉన్న తీర ప్రాంతాన్ని విపత్తుల నుంచి రక్షించడంతోపాటు రాష్ట్రంలో పచ్చదనాన్ని పెంపొందించ ఒదుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్తుంది. తీర ప్రాంతం మొత్తాన్ని 5 కిలోమీటర్ల వెడల్పు పచ్చదనంతో నింపేయాలి. ఆ పరిధిలో మడ, సరుగుడు, తాటిచెట్లు లాంటి మొక్కలతో నింపేసి తుపానులు లాంటి విపత్తుల నుంచి తీర ప్రాంతానికి, తీర ప్రాంతం వెంబడి ఉన్న ఆవాసాలకు రక్షణ కల్పించాలి. ఇప్పటికే మన కోస్తా తీరం వెంబడి 402 కిలోమీటర్ల పరిధిలో 500 మీటర్ల వెడల్పున అటవీ శాఖ మొక్కలు నాటి, వాటి సంరక్షణ చర్యలు చేపడుతోంది. మిగిలిన భూముల్లో కోస్టల్ రెగ్యులేటరీ జోన్ పరిధిలో ఉన్న భూ విస్తీర్ణం ఎంత? అందులో అటవీ శాఖ పరిధిలో ఎంత ఉంది? ప్రైవేటు సంస్థలు, వ్యక్తుల చేతులో ఉన్న భూమి ఎంత? అన్న అంశాలపై అధ్యయనం జరిపాలి. మూడు దశల్లో గ్రేట్ గ్రీన్ వాల్ గ్రేట్ గ్రీన్ వాల్ ప్రాజెక్టును మూడు దశల్లో ముందుకు తీసుకువెళ్లాలి. మొదటి దశలో కోస్తా ప్రాంతానికి ఆనుకుని ఉండే ప్రాంతం మొత్తం మొక్కలు పెంచాలి. మలి దశలో తీర ప్రాంతానికి ఆనుకుని ఉండే కాలువలు, రోడ్లు, డొంకల వెంబడి మొక్కలు నాటాలి. చివరి దశలో వ్యవసాయ భూముల్లో రైతులకు కూడా ఉపయోగపడే విధంగా మొక్కలు పెంచే విధంగా ప్రణాళికలు రూపొందించాలి. మిష్టీ, కాంపా, గ్రీన్ క్లైమెట్ ఫండ్ తో పాటు సీఎస్ఆర్ నిధులు, ఉపాధి హామీ నిధులతో పెద్ద ఎత్తున చెట్లు నాటే విధంగా ప్రణాళికలు రూపొందించాలి. స్థానిక సమాజాలను ఈ ప్రక్రియలో భాగస్వామ్యం చేస్తూ.. ఉన్న మొక్కలను రక్షించడం, తీర ప్రాంతం వెంబడి ఆక్రమణలను నిరోధించడంపై దృష్టి సారించాలి.

## సోషల్ మీడియాలో విద్వేషపూరిత వ్యాఖ్యలు చేసేవారిపై కఠిన చర్యలు

- సద్విమర్శలను స్వాగతిస్తాం...
- మహిళలపై అసభ్య పోస్టులపై నిఘా పెట్టాలి
- ఇతర రాష్ట్రాలు, దేశాల్లో అమలు చేస్తున్న చట్టాలపై అధ్యయనం చేయాలి
- సోషల్ మీడియాపై మంత్రుల బృందం సమావేశంలో మంత్రి నారా లోకేష్



**అమరావతి,జనవరి 6 (వార్తాప్రభ) :** సోషల్ మీడియాలో కుట్ర పూరిత విద్వేష పోస్టులు పెట్టేవారిపై కఠినంగా వ్యవహరించాలని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ స్పష్టం చేశారు. సోషల్ మీడియా జవాబుదారీతనం, పౌరుల రక్షణను బలోపేతం చేయడం అనే అంశంపై రాష్ట్ర సచివాలయంలో నిర్వహించిన మంత్రుల బృందం సమావేశంలో మంత్రి లోకేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఐటీ యాక్ట్ 2000 ఉ సేఫ్ హార్బర్, బ్లాకింగ్ పవర్స్, ఐటీ రూల్స్ 2021 ఉ కంప్లయన్స్ అండ్ ట్రేసబిలిటీ, డిపీడీపీ యాక్ట్-2023 డేటా ప్రొటెక్షన్ ఫ్రేమ్ వర్క్, జ్యుడీషియల్ సేఫ్ గార్డ్స్ ఉ ఫ్రెష్ స్పీచ్ ఉ ప్రైవసీ లపై చర్చించారు. మంత్రి లోకేష్ మాట్లాడుతూ... ప్రభుత్వ నిర్ణయాలపై సద్విమర్శలను స్వాగతిస్తాం, ఉద్దేశపూర్వక విద్వేష వ్యాఖ్యలను సహించం. ఏఐ ఆధారిత డీప్ ఫేక్ అసభ్య కంటెంట్ ను అరికట్టాలి, నిర్ణీత వయసు ఆధారిత సోషల్ మీడియాకు వచ్చేలా నిబంధనలు రూపొందించాలి. మహిళలపై అవమానకర, అసభ్య పోస్టులు పెట్టే వారిపై నిఘా పెట్టాలి. ప్రజాభీష్టాన్ని అడ్డుకోవడం మా ఉద్దేశం కాదు, అదే సమయంలో ఫ్రీడమ్ ఆఫ్ స్పీచ్ పేరుతో ఆర్గనైజ్డ్ గా దురుద్దేశపూర్వక పోస్టులు పెడుతున్నారు. దీనిని ఎట్టి పరిస్థితుల్లో సహించం. ప్రతిపక్షలు ధర్నా చౌక్ లాంటి ప్రదేశాల్లో నిరసన తెలియజేయడానికి ప్రభుత్వం అవకాశం ఇస్తుంది. గతంలో జ్యుడీషియరీతో పాటు కొంతమందిని టార్గెట్ చేసి అసభ్య పోస్టులు పెట్టారు. విదేశాల్లో ఉండి అభ్యంతర పోస్టులు పెట్టే వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటుచేస్తాం. ఇందుకోసం బలమైన లీగల్ ఫ్రేమ్ వర్క్ ఏర్పాటు చేయాలి. ఉద్దేశపూర్వకంగా తప్పుడు పోస్టుల కట్టడికి కేంద్రప్రభుత్వం సహయోగ్ ఇంటిగ్రేషన్ పోర్టల్ ప్రవేశపెట్టింది. మాజీ ముఖ్యమంత్రి భార్యపై పోస్టు చేస్తే మా పార్టీ వాడైనా జైలుకు పంపించాం. వ్యక్తిత్వ హననం, వ్యక్తిగతమైన వ్యాఖ్యలు, ముఖ్యంగా మహిళల పట్ల అసభ్యకర పోస్టులు పెట్టేవారిపై కఠినంగా వ్యవహరిస్తాం. సోషల్ మీడియాలో సెకన్ల వ్యవధిలో కంటెంట్ స్ప్రెడ్ అవుతోంది. ఫలితంగా వెనువెంటనే ప్రభావం చూపుతుంది. కాంట్రవర్సీ ఎక్కువగా జనంలోకి వెళుతోంది. ఉద్దేశపూర్వకంగా వివాదాస్పద వ్యాఖ్యలు చేసేవారిపై నిఘా పెట్టాలి. ఇతర రాష్ట్రాలు, ఇతర దేశాలలో అమలు చేస్తున్న చట్టాలను అధ్యయనం చేయాలి. ఆస్ట్రేలియా, ఈయూ, యూకేలలో ఇండిపెండెంట్ రెగ్యులేషన్స్ అమలు చేస్తూ హెవీ పెనాలిటీస్ విధిస్తున్నారని చెప్పారు. హోంమంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ... సోషల్ మీడియా పోస్టులకు సంబంధించి కేసు నమోదు, చార్జిషీటుకు సమయం పడుతోంది. సైబర్ క్రైమ్ కెపాసిటీ బిల్డింగ్ చేయాల్సిన అవసరం ఉంది. నెలరోజుల్లో చార్జిషీటు ఏర్పాటుచేసేలా చర్యలు చేపట్టాలి. అటువంటి వ్యక్తుల సోషల్ మీడియా ఎకౌంట్లను సస్పెండ్ చేయడంపై దృష్టిపెట్టాలి. రిటైర్డ్ జడ్జిలు, న్యాయకోవిదుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని లీగల్ ఫ్రేమ్ వర్క్ ఏర్పాటు చేస్తామని అన్నారు. రాష్ట్రస్థాయి కోఆర్డినేషన్ సెల్స్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

## స్మార్ట్ వ్యవసాయంతో రైతు ఆదాయం పెంపు -వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు



**అమరావతి, జనవరి 6 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ రంగం సాంకేతికత, ఖచ్చితత్వం, స్థిరమైన అభివృద్ధి దిశగా ముందడుగు వేస్తోందని వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు గారు తెలిపారు. మంగళవారం విజయవాడలోని గవర్నర్ పేట నందు గల సమగ్ర జలవనరుల నిర్వహణ రైతు శిక్షణ కేంద్రం లోని సమావేశ మందిరంలో రాష్ట్ర ఉద్యానశాఖ ఆధ్వర్యంలో సూక్ష్మ సాగునీటిలో ఆటోమేషన్ ను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నా యుడు మాట్లాడుతూ నీటి వనరుల తగ్గుదల, వాతావరణ మార్పులు, సాగు వ్యయాల పెరుగుదల వంటి సవాళ్ల మధ్య రైతును కాపాడాలంటే వ్యవసా యాన్ని స్మార్ట్ వ్యవసాయంగా మార్చాల్సిన అవసరం ఉందని చెప్పారు. దేశానికి మార్గదర్శక మైన మైక్రో ఇరిగేషన్‌ను మరింత బలోపేతం చేస్తూ, "పర్ డ్రాప్ మోర్ క్రాప్" నుంచి "పర్ డ్రాప్ మోర్ రిటర్న్స్" దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోం దని పేర్కొ న్నారు. ఇకపై నీరు, ఎరువుల వినియోగం ఊహలపై కాకుండా సెన్సర్లు, డేటా, ఆటోమేషన్ ఆధారంగా జరగడంతో 20-30 శాతం నీటి ఆదా, కార్మిక వ్యయాల తగ్గింపు, దిగుబడి, నాణ్యత పెరుగుదల సాధ్యమవు తాయని చెప్పారు.

## భోగాపురం విమానాశ్రయంతో ఉత్తరాంధ్రకు విశ్వఖ్యాతి

- భోగాపురం ఎయిర్‌పోర్ట్‌కు ప్రాణం పోసింది సీఎం చంద్రబాబే
- ఫైళ్లలో మగ్గిన ప్రాజెక్ట్‌ను పరుగులు పెట్టించిన సీఎం
- ఉత్తరాంధ్ర భవితకు భోగాపురం గేట్వే ఉ చంద్రబాబు దూరదృష్టికి నిదర్శనం
- అభివృద్ధిని అడ్డుకోవడమే జగన్ పాలన
- రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్



**రామచంద్రపురం,జనవరి 6 (వార్తాప్రభ) :** భోగాపురంలో అంతర్జాతీయ విమానాశ్రయం ఏర్పాటు ద్వారా ఉత్తరాంధ్ర కు విశ్వక్యాతి దక్కనుందని, ఎయిర్ పోర్ట్ నిర్మాణంలో కర్త, కర్మ, క్రియాగా సీఎం చంద్రబాబు నాయుడే చేసారని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. భోగాపురం ఎయిర్‌పోర్ట్ విషయం జగన్ పాలనలో మరుగున పడిందని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక శరవేగంతో భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయ నిర్మాణం పూర్తయ్యే దశకు చేరిందని ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దూరదృష్టి, నిర్ణయాత్మక నిర్ణయాలుతో ఎయిర్ పోర్ట్ కు 2014-19 మధ్య శంకుస్థాపన చేశారని గుర్తు చేశారు. ఉత్తరాంధ్ర ప్రాంతాన్ని అంతర్జాతీయ అభివృద్ధి పటంపై నిలపాలన్న సంకల్పంతో భోగాపురం విమానాశ్రయాన్ని రూపకల్పన చేసి భూసేకరణ, కేంద్ర ప్రభుత్వ అనుమతులు, పెట్టుబడుల సమీకరణ వంటి క్లిష్ట అంశాలన్నింటినీ సమర్థంగా పరిష్కరించి ప్రాజెక్టును పట్టాలెక్కించిన ఘనత ఆయనకే దక్కుతుందని మంత్రి తెలిపారు. జగన్ పాలనలో ఈ కీలక ప్రాజెక్ట్‌ను పూర్తిగా నిర్లక్ష్యం చేసి, ఫైళ్లలోనే మగ్గేలా చేసి ఉత్తరాంధ్ర ప్రజలకు తీవ్ర అన్యాయం చేశారని విమర్శించారు. అభివృద్ధి అంటే ఫ్లెక్సీలు, ప్రకటనలు కాదనొ అభివృద్ధి అంటే నిర్ణయాలు, కార్యాచరణ, ఫలితాలు అని చంద్రబాబు పాలన మరోసారి నిరూపిస్తోందని ఆయన అన్నారు. భోగాపురం విమానాశ్రయం ద్వారా ఉత్తరాంధ్రకు అంతర్జాతీయ గుర్తింపు, పరిశ్రమలు, ఐటీ, పర్యాటక రంగాల్లో భారీ పెట్టుబడులు రావటం ద్వారా వేలాది యువతకు ఉపాధి అవకాశాలు విశాఖపట్నం పరిసర ప్రాంతాల ఆర్థిక విప్లవం, ఇవన్నీ సాధ్యమవు తుందన్నారు. సీఎం చంద్రబాబు ప్లానింగ్, ఎగ్జిక్యూషన్, విజన్ వల్ల రాష్ట్రంలో అభివృద్ధి పరుగులు పెడుతుందని మంత్రి సుభాష్ స్పష్టం చేశారు. నాలుగేళ్లు అభివృద్ధిని అడ్డగించినవారు ఇప్పుడు విమర్శలు చేసే నైతిక హక్కు కోల్పోయారని, పని చేసే నాయకుడు ఎవరో.. అభివృద్ధిని ఎవరు అడ్డుకున్నారో ప్రజలు స్పష్టంగా చూస్తున్నారని మంత్రి సుభాష్ ఘాటుగా వ్యాఖ్యానించారు.

## ప్రజలలో ఉండే పత్రికలే మనుగడిని సాగిస్తాయి

- వార్తాప్రభ దినపత్రిక 2026 క్యాలెండర్ ఆవిష్కరించిన రాష్ట్ర సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థ సారథి





**విజయవాడ,జనవరి 6 (వార్తాప్రభ) :** ప్రజలలో వుండే వార్తా పత్రికలే మనుగడను సాగిస్తాయని అందుకే వార్తలు ప్రచురణలో ఎంతో ప్రత్యేక శైలిలో గుర్తింపు పొందిన "వార్తాప్రభ దినపత్రిక" నూతన సంవత్సర క్యాలెండర్ ముద్రించిన తీరు కూడా అంతే ప్రత్యేకతను సంతరించుకొందని రాష్ట్ర సమాచార శాఖా మంత్రి కొలుసు పార్థ సారథి అన్నారు. వార్తలు వాస్తవానికి అద్దం పట్టేలా తమదైన శైలిలో గత 23 సం.లుగా పాఠకులని ఆకట్టుకొంటున్న వార్తా ప్రభ, "2026 క్యాలెండర్" ముద్రణ కూడా చూడ ముచ్చటగా వుందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. మంగళవారం ఉదయం మంగళగిరి లోని రాష్ట్ర తెదేపా కార్యాలయంలో మంత్రి చేతులు మీదుగా "వార్తాప్రభ" దినపత్రిక 2026 క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పత్రికలు ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలకు తగు ప్రాధాన్యత ఇస్తూనే, ప్రజా సమస్యలను, వాటి పరిష్కారానికి విశ్లేషణాత్మక సూచనలు ప్రభుత్వం, అధికారుల దృష్టికి తీసుకువస్తే పరిష్కారానికి తగు కృషి జరుగుతుందన్నారు. ప్రజలలో ఉండే పత్రికలే మనుగడను సాగిస్తాయన్నారు. వార్తాప్రభ చీఫ్ బ్యూరో యేమినేని వెంకట రమణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్, వార్తాప్రభ దినపత్రిక ఎడిటర్ వీర్ల శ్రీరామ్, రాష్ట్ర బీసీ సంఘం నాయకులు పెద్దిబోయిన శ్రీనివాస్ యాదవ్, సీనియర్ జర్నలిస్టులు మన్నే సోమేశ్వరరావు, తాళ్లూరి అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే బిక్షపతి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి



**శేరిలింగంపల్లి,జనవరి 6 (వార్తాప్రభ):**శేరిలింగంపల్లి మాజీ శాసనసభ్యులు,బిజెపి సీనియర్ నాయకులు మారబోయిన బిక్షపతి యాదవ్ జన్మదినాన్ని పురస్కరించుకొని గచ్చిబౌలి కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి గోపనపల్లి లోని వారి నివాసం లో మర్యాదపూర్వకంగా కలిసి శాల్వాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ బిక్షపతి యాదవ్ శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎన్నో గొప్ప కార్యక్రమాలను చేపట్టారని,ఆయన చూపించిన మార్గంలో తాను కూడా ప్రజలకు సేవ చేయాలని అభిలషిస్తున్నానని తెలిపారు.తన గురువు బిక్షపతి యాదవ్ పుట్టినరోజు నాడే తనపుట్టిన రోజు కూడా కావడం తన అదృష్టంగా భావిస్తున్నానని పేర్కొన్నారు.ఈ ప్రత్యేక సందర్భంలో బిక్షపతి యాదవ్,రవికుమార్ యాదవ్ ఆశీస్సులతోనే తన రాజకీయ ప్రస్థానం మొదలయిందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ,ప్రజల ఆశీస్సులతో కార్పొరేటర్ గా గెలిచి ఐదు సంవత్సరాలు పూర్తి చేసుకోవడం గర్వకారణమని తెలిపారు.ఈ ఐదు సంవత్సరాల కాలంలో గచ్చిబౌలి డివిజన్ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేశామని,రోడ్లు, డ్రైనేజీ, సీసీ రోడ్లు, పారిశుద్ధ్యం,తాగునీటి సమస్యల పరిష్కారం,విద్యుత్ సమస్యల నివారణ,పార్కుల అభివృద్ధి వంటి అనేక ప్రజా సమస్యలకు పరిష్కారం చూపామని పేర్కొన్నారు.ప్రజల నమ్మకాన్ని ఎప్పుడూ వృథా చేయకుండా,ప్రతి సమస్యపై వెంటనే స్పందిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండే కార్పొరేటర్ గా పనిచేశానని తెలిపారు.భవిష్యత్తులో కూడా బిక్షపతి యాదవ్ చూపిన మార్గంలోనే నడుస్తూ,గచ్చిబౌలి డివిజన్ ను మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు అంకితభావంతో పనిచేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గచ్చిబౌలి డివిజన్ పరిధి లోని రాష్ట్ర,జిల్లా,సీనియర్ నాయకులు,డివిజన్ నాయకులు,అభిమానులు,కాలనీ వాసులు స్థానిక నేతలు కార్యకర్తలు,పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే బిక్షపతి జన్మదిన సందర్భంగా గణేష్ ముదిరాజ్ అన్నదాన కార్యక్రమం





**శేరిలింగంపల్లి,జనవరి 6 (వార్తాప్రభ):**శేరిలింగంపల్లి మాజీ ఎమ్మెల్యే బిక్షపతి యాదవ్ జన్మదినం సందర్భంగా మియాపూర్ డివిజన్ కు చెందిన బిజెపి సీనియర్ నాయకుడు గుండె గణేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో మియాపూర్ లోని అనాధ సత్రం లో వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.శేరిలింగంపల్లి నియోజకవర్గా నికి బిక్షపతి యాదవ్ చేసిన సేవలు మరువలేనివి,అలాంటి గొప్ప వ్యక్తి పుట్టిన రోజు సందర్భంగా మా వంతు సాయంగా ఈ అన్నదానం చేయడం ఆదర్శంగా భావిస్తున్నట్లు అయన తెలిపాడు. ఇలాంటి పుట్టిన రోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని,అందరి ఆశీస్సులు అయన పై ఉండాలని భగవంతుణ్ణి కోరుకుంటున్నట్లు పేర్కొన్నాడు.అంతకు ముందు మసీద్ బండలోని బిజెపి కార్యాలయం లో కాంటెస్టేడ్ ఎమ్మెల్యే రవి కుమార్ యాదవ్ తో కలిసి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు రాఘవేంద్రరావు,జాజేరావు శ్రీను,కొంచె శివరాజ్ ముదిరాజ్, రాము,శేఖర్,దుర్గేష్ తదితరులు పాల్గొన్నారు.

## జవహర్ నగర్ సర్కిల్‌లో బాలాజీ నగర్ డబుల్ బెడ్ రూమ్ కాలనీలో నూతన రేషన్ షాపు

### ప్రారంభించిన తోటకూర వజ్రేష్ యాదవ్




**జవహర్ నగర్, జనవరి 06:(వార్తా ప్రభ)**మేడ్చల్ నియోజకవర్గం, గ్రేటర్ హైదరాబాద్ జవహర్ నగర్ సర్కిల్ పరిధిలోని బాలాజీ నగర్ డబుల్ బెడ్ రూమ్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన రేషన్ షాపు (చౌక ధరల దుకాణం) ప్రారంభోత్సవ కార్యక్రమం మంగళవారం రోజున ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మేడ్చల్‌ఉమల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ హాజరై రేషన్ షాపును అధికారికంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పేద ప్రజలకు నిత్యావసర సరుకులు చౌక ధరలకు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, రేషన్ షాపులు సామాన్య ప్రజలకు ఎంతో ఉపయోగకరమని తెలిపారు. అలాగే కాలనీ వాసులకు ఈ సౌకర్యం అందుబాటులోకి రావడం ఆనందకరమని పేర్కొన్నారు. డీలర్ రజిత గోపాల్ ని అభినందించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మార్కెట్ కమిటీ ఛైర్మెన్ బొమ్మలపల్లి నరసింహులు యాదవ్,కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్, మాజీ మేయర్ శాంతి కోటేష్ గౌడ్, మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ కారింగుల శంకర్ గౌడ్,సీనియర్ నాయకులు సాధనంద్,మాజీ కార్పొరేటర్లు, మాజీ ప్రజాప్రతినిధులు ,సీనియర్ నాయకులు, కార్యకర్తలు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన మహిళ ప్రమాదానికి కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలి

- అనుమతులు లేకుండా ఇసుక తవ్వకాలు చేపట్టిన వారిపై చర్యలేవి!!??
- జేబీపీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్



**భద్రాద్రి కొత్తగూడెం జనవరి 06 :(వార్తా ప్రభ ప్రతినిధి)**కొత్తగూడెం: లక్ష్మదేవిపల్లి మండలంలోని చాతకొండ బిసి కాలనీలో ఎటువంటి అనుమతులు లేకుండా ఇసుక తవ్వకాలు చేపట్టడమే కాకుండా గిరిజన మహిళ ప్రమాదానికి కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని జై భీమ్ రావ్ భారత్ పార్టీ (జేబీపీ) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ డిమాండ్ చేశారు.ఇసుక లోడ్ చేస్తుండగా ప్రమాదానికి గురై జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న చుంచుపల్లి తండాకు చెందిన అజ్మీరా పద్మను పరామర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో అనుమతులు లేకుండా విచ్చల విడిగా అక్రమ ఇసుక రవాణా చేస్తున్నా పట్టించుకునే నాథుడు లేడని విమర్శించారు.గిరిజన మహిళకు ప్రమాదం జరిగి,కాలు ఎముక రెండు చోట్ల విరిగి వారం రోజులు కావస్తున్నా మహిళకు మెరుగైన వైద్యం అందించకుండా అధికార పార్టీ అండదండలతో మహిళను ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించి చేతులు దులుపుకున్నారని ఇది సరైంది కాదన్నారు.జిల్లా కేంద్రంలో యదేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా,ఎక్కడ పడితే అక్కడ ఇసుక నిల్వలు ఏర్పాటు చేసుకుంటున్నా అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించడం పలు అనుమానాలకు తావిస్తుందన్నారు.అధికారులు వెంటనే స్పందించి అనుమతులు లేకుండా ఇసుక అక్రమ రవాణాకు పాల్పడటమే కాకుండా గిరిజన మహిళ ప్రమాదానికి కారణమైన సదరు వ్యక్తిపై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని,అదేవిధంగా గిరిజన మహిళకు తక్షణమే మెరుగైన వైద్యం అందించాలని, అంతేకాకుండా ఆ కుటుంబానికి ఆర్థిక చేయూత ఇవ్వాల్సిన బాధ్యత వారిపై ఉందని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో అజ్మీరా రాములు,శివ,ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

# అమెరికా సామ్రాజ్యవాది ఆధిపత్య, దురాక్రమణ చర్యలపై ఖండన

- వెనెజువెలా ప్రజలపై అమెరికా చేపట్టిన చట్టవిరుద్ధమైన చర్యలను భారత ప్రభుత్వం ఖండించాలి.
- వెనెజువెలాలో తిష్టవేసిన అమెరికా సైన్యం వెంటనే వెనక్కి వెళ్ళాలి.
- నికోలస్ మదురో, అతని బార్యను వెంటనే విడుదల చేయాలని డొనాల్డ్ ట్రంప్ దిష్టిబొమ్మ దహనం.
- సిపిఎం నగేష్, పీఒడబ్ల్యూ(విముక్తి) పి.సునీత అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న వివిధ రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలకు చెందిన నేతలు.



**జవహర్ నగర్, జనవరి 06:(వార్తా ప్రభ)**లాటిన్ అమెరికా కు చెందిన వెనెజువెలా కరాకస్ పై అమెరికా సామ్రాజ్యవాది డోనాల్డ్ ట్రంప్ చేపట్టిన వైమానిక, రహస్య సైనిక దొంగల ముఠా చర్యలను వివిధ రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు ముక్త కంఠంతో ఖండించాయి. 2026, జనవరి–06, మంగళవారం రోజున, మేడ్చల్, కాప్రా, జవహర్ నగర్ జీహెచ్ఎంసి, బాలాజినగర్, అంబేద్కర్ విగ్రహం దగ్గర అమెరికా ఆధిపత్య దురాక్రమణ దాడులకు వ్యతిరేకంగా సిపిఎం సీనియర్ నాయకులు నగేష్, పిఒడబ్ల్యూ(విముక్తి) పి.సునీత అధ్యక్షతన నిరసన కార్యక్రమం జరిగింది. జనవరి–3, వెనిజులాపై అమెరికా జరిపిన దాడులు, అభివృద్ధి చెందుతున్న మూడవ ప్రపంచ దేశాల ప్రజలపై జరిపిన దాడి అని అన్నారు. అమెరికాలోకి మాదకద్రవ్యాలను చేరవేస్తున్నారనే పేరిట వెనెజువెలా అధ్యక్ష భవనంపై మెరుపు దాడులకు పాల్పడి, రెండు గంటలలోనే మదురోను, అతని బార్యాను ఎత్తుకెళ్ళడాన్ని తీవ్రంగా ఆక్షపిస్తూ, ట్రంప్ దిష్టి బొమ్మను దహనం చేశారు. ఈ దాడిలో సైనికులతో పాటు ప్రజలు మరణించారని, వందలాదిమంది గాయపడ్డారని గుర్తుచేశారు. గతంలో కూడా ఇలాంటి అసత్య ఆరోపణలతో ఇరాక్, లిబియా, ఆఫ్ఘన్ లాంటి దేశాలలో ఇలాంటి దాడులకే పాల్పడ్డారని, నేడు కొలంబియా, క్యూబా లాంటి దేశాల ప్రజలను భయాందోళనకు గురిచేస్తున్నాడని ఆగ్రహించారు. ప్రపంచంలోనే ఎక్కువ చమురు నిల్వలు ఉన్న దేశం వెనెజువెలా అని, వాటిని కొల్లగొట్టేందుకే డ్రగ్స్ టెర్రరిజం అనే ముద్రవేసి ఆ దేశ సార్వభౌమత్వాన్ని కాలరాచిందని మండిపడ్డారు. అంతర్జాతీయ చట్టాలను సహితం లెక్క చేయని అమెరికా సామ్రాజ్యవాది ట్రంప్ అనైతిక, చట్టవిరుద్ధమైన చర్యలను ఖండించి, వెనెజువెలా ప్రజలకు మద్దతుగా భారత ప్రభుత్వం బహిరంగ ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. న్యూయార్క్ జైలులో అక్రమంగా నిర్బంధించిన మదురోను, అతని బార్యాను విడుదల చేసి, వెనెజువెలాలో మోహరించిన సైనిక బలగాలను వెనుకకు మళ్ళేలా అంతర్జాతీయ న్యాయ సూత్రాలను ప్రధాని మోదీ ఎత్తిపట్టాలని కోరారు. చమురు నిల్వలు, అపార సంపదలు ఉన్న దేశాలపై తన ఆధిపత్యాన్ని ప్రదర్శించే క్రమంలో చేస్తున్న అన్నిరకాల అహంకార పూరితమైన దురాక్రమణ యుద్ధ బెదిరింపులు, హెచ్చరిక చర్యల పట్ల ఐక్యరాజ్య సమితి, భద్రతా మండలి జోక్యం చేసుకొని, ప్రపంచ శాంతిలో బాగంగా ప్రపంచ మానవ మనుగడకు పూనుకోవాలని కోరారు. లేనియేడల సద్దాం హుసేన్, గడాఫీలను హత మర్చినట్లుగా మదురోను, అతని బార్యాను హతమారుస్తారని ఆందోళన వ్యక్తం చేశారు. యుద్ధ పిపాసి డోనాల్డ్ ట్రంప్ కు వ్యతిరేకంగా మూడవ ప్రపంచ దేశాల ప్రజలు ఐక్యంగా ఉద్యమించాలని ఈసందర్భంగా పిలుపునిచ్చారు. ఈపై కార్యక్రమంలో ఇఫ్టూ షేక్ షావలి, సిపిఎం శివన్నారాయణ, బాలు, సిపిఐ దర్శనం యాదగిరి, శంకర్, ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ మహ్మద్ పాషామియా, టి.కాలేషా, చైతన్య మహిళా సంఘం అల్లూరి సావిత్రి, పిఒడబ్ల్యూ(విముక్తి) ఐలపు పద్మ, ఏఐటీయూసీ యాదగిరి, మల్లిక, స్వరూప, రవి నాయక్, ఎల్లన్న, రాములు, బాలరాజు, సైయద్, అబ్బు, సలావుద్దీన్, గౌస్ బాబా, వెంకటాద్రి, మదన్ మోహన్ తదితరులు పాల్గొన్న వారిలో ఉన్నారు.

# ఎన్.సి.ఆర్.సి. తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా ఉదయ్ శ్రావణ్ నియామకం







**కుత్బుల్లాపూర్, జనవరి 6, (వార్తాప్రభ) :** వినియోగదారుల హక్కుల రక్షణ కోసం జాతీయ స్థాయిలో పనిచేస్తున్న నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమిషన్ (ఎన్ సి ఆర్ సి)తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన ప్రముఖ సామాజిక కార్యకర్త ఉదయ్ శ్రావణ్ నియమితులయ్యారు. శుక్రవారం జరిగిన ఒక ప్రత్యేక కార్యక్రమంలో (ఎన్ సి ఆర్ సి) వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ ఎం.వి.ఎల్. నాగేశ్వరరావు ఉదయ్ శ్రావణ్ కు అధికారిక నియామక పత్రాన్ని అందజేశారు.

**బాధ్యతాయుతంగా పనిచేస్తా: ఉదయ్ శ్రావణ్** ఈ సందర్భంగా ఉదయ్ శ్రావణ్ మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో రాష్ట్ర స్థాయి బాధ్యతలను అప్పగించిన డాక్టర్ ఎం.వి.ఎల్. నాగేశ్వరరావు కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తనకు అప్పగించిన ఈ బాధ్యతను అత్యంత మనస్సాక్షిగా, నిబద్ధతతో నిర్వహిస్తానని ఆయన హామీ ఇచ్చారు.

**వినియోగదారులకు కీలక సూచనలు:**ప్రజలు తాము తీసుకునే ఆహారం పట్ల అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా హోటళ్లు మరియు తినుబండారాల కేంద్రాలు తప్పనిసరిగా నాణ్యత, శుభ్రత పాటించాలని కోరారు.వినియోగదారుల హక్కులకు భంగం కలిగినా లేదా మోసాలకు గురైనా కాపాడడానికి తాను 24 గంటల పాటు అందుబాటులో ఉంటానని స్పష్టం చేశారు. ఏదైనా సమస్య తలెత్తితే వెంటనే ఎన్.సి.ఆర్.సి హెల్ప్ లైన్ ను సంప్రదించాలని ఆయన సూచించారు.

**అభినందనల వెల్లువ:** కుత్బుల్లాపూర్ ప్రాంతం నుండి రాష్ట్ర స్థాయి పదవికి ఉదయ్ శ్రావణ్ ఎంపికవ్వడం పట్ల స్థానిక నాయకులు, మిత్రులు మరియు పలువురు ప్రముఖులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఆయనకు పెద్ద ఎత్తున శుభాకాంక్షలు తెలుపుతూ, వినియోగదారుల గొంతుకగా నిలవాలని కోరుకుంటున్నారు.

# పాఠశాల ముసుగులో కామాంధుడి లీలలు

### విద్యార్థినుల పట్ల అసభ్య ప్రవర్తన.. హెడ్ మాస్టర్‌కు దేహశుద్ధి







**కుత్బుల్లాపూర్/జగద్గిరిగుట్ట జనవరి 6, (వార్తాప్రభ) :** విద్యను నేర్పించి, విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దాల్సిన ఒక ప్రధానోపాధ్యాయుడు కంచె చేను మేసిన చందంగా ప్రవర్తించాడు. పవిత్రమైన పాఠశాల దేవాలయాన్ని తన వికృత చేష్టలకు అడ్డాగా మార్చుకున్నాడు. గత కొంతకాలంగా విద్యార్థినుల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తూ, వారిని వేధిస్తున్న ఒక ప్రైవేట్ పాఠశాల యజమాని ఉదంతం జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో తీవ్ర కలకలం రేపింది.వివరాల్లోకి వెళితే జగద్గిరిగుట్టలోని చంద్రగిరి నగర్ కాలనీలో 'నిస్సీ స్వాతి' పేరుతో ఒక ప్రైవేట్ పాఠశాల నడుస్తోంది. విజయ్ కుమార్ అనే వ్యక్తి ఈ పాఠశాలకు అటు యజమానిగా, ఇటు ప్రధానోపాధ్యాయుడిగా వ్యవహరిస్తున్నాడు. అయితే, కనీస అనుమతులు లేకుండానే యథేచ్ఛగా ఈ పాఠశాలను నిర్వహిస్తున్నట్లు సమాచారం.

**బెదిరింపులు.. ఇంటి పనులు.. అసభ్య చేష్టలు!**విజయ్ కుమార్ తన పాఠశాలలో చదివే బాలికలను చదువు సాకుతో తన ఇంటికి పిలిపించుకుని ఇంటి పనులు చేయించుకునేవాడని బాధితులు ఆరోపిస్తున్నారు. అంతటితో ఆగక, వారి పట్ల అసభ్యంగా ప్రవర్తించడమే కాకుండా, ఎవరికైనా చెబితే పరీక్షల్లో ఫెయిల్ చేస్తానని, సర్టిఫికెట్లు ఇవ్వనని విద్యార్థినులను భయభ్రాంతులకు గురిచేసేవాడు. లోలోపల నలుగుతున్న విద్యార్థినుల బాధ సోమవారం నాటి ఘటనతో ఒక్కసారిగా బద్దలైంది.

**పదవ తరగతి బాలికపై వేధింపులు: తిరగబడ్డ తల్లిదండ్రులు** సోమవారం నాడు పదవ తరగతి చదువుతున్న ఒక విద్యార్థిని పట్ల విజయ్ కుమార్ మరీ దారుణంగా ప్రవర్తించడంతో, ఆ బాలిక ధైర్యం చేసి తన తల్లిదండ్రులకు గోడు వెళ్లబోసుకుంది. ఈ విషయం తెలుసుకున్న స్థానికులు, విద్యార్థుల తల్లిదండ్రులు ఆగ్రహంతో ఊగిపోయారు. మంగళవారం ఉదయం పాఠశాల పై మెరుపు దాడి చేశారు. పాఠశాలలోని ఫర్నీచర్, కంప్యూటర్లను ధ్వంసం చేశారు. అనంతరం కామాంధుడైన విజయ్ కుమార్‌ను రోడ్డుపైకి లాగి, దేహశుద్ధి చేశారు.



**పోలీసుల రంగప్రవేశం – విచారణ ప్రారంభం** సమాచారం అందుకున్న జగద్గిరిగుట్ట పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని నిందితుడు విజయ్ కుమార్‌ను అదుపులోకి తీసుకున్నారు. బాధిత విద్యార్థిని తండ్రి ఫిర్యాదు మేరకు నిందితుడిపై కఠిన సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

**అనుమతులు లేని పాఠశాలలపై చర్యలు: ఎంఈఓ జెమినీ కుమారి** ఈ ఘటనపై సమాచారం అందుకున్న మండల విద్యాశాఖాధికారి (ఎంఈఓ) జెమినీ కుమారి స్పందిస్తూ.. నిస్సీ స్వాతి పాఠశాలకు ఎలాంటి అధికారిక అనుమతులు లేవని ప్రాథమికంగా గుర్తించామని తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ఇటువంటి పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకుంటామని, విద్యార్థుల భద్రత విషయంలో రాజీ పడబోమని ఆమె స్పష్టం చేశారు. ఈ ఘటనతో స్థానిక కాలనీ వాసులు భయాందోళనకు గురవుతున్నారు. ఇటువంటి వ్యక్తులపై కేవలం కేసులు మాత్రమే కాకుండా, పిడి యాక్ట్ వంటి కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

# వార్తా ప్రభ

# హైదరాబాద్

## ఘనంగా మాజీ శాసన సభ్యులు బిక్షపతి యాదవ్ జన్మదిన వేడుకలు



**కూకట్ పల్లి,జనవరి 6(వార్తాప్రభ):**శేరిలింగంపల్లి నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు బిక్షపతి యాదవ్ జన్మదిన వేడుకలు మంగళవారం మసీద్ బండ, భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. హైదర్ నగర్ డివిజన్ సీనియర్ బిజెపి నాయకులు వీరు యాదవ్ ఆధ్వర్యంలో హైదర్ నగర్ డివిజన్ల నుండి అభిమానులు,పార్టీ నేతలు పెద్ద ఎత్తున వచ్చి శాలువాతో సన్మానించి పూల మొక్క అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలపడం జరిగింది.ఈ కార్యక్రమంలో సునీల్ రెడ్డి,బాబు,బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆమనగల్ లో రూ.4.10కోట్లతో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే కసిరెడ్డి శంఖుస్థాపన.

**కాంగ్రెస్ నాయకులతో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొననున్న కల్వకుర్తి ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి.**



**ఎల్బీనగర్/ జనవరి 06 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఆమనగల్ పట్టణంలో బుధవారం ఉదయం 11 గంటలకు కల్వకుర్తి ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణ రెడ్డి రూ.4.10 కోట్లతో పలు కీలక అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయనున్నారు. టియుఎఫ్ఐడిసి నిధులతో రూ.2 కోట్ల వ్యయంతో నర్సరీ సమీపంలో నూతన మున్సిపల్ కార్యాలయ భవనం, రూ.2.10 కోట్లతో 14 వార్డుల్లో డ్రైనేజీ పనులు ప్రారంభం కానున్నాయి. అనంతరం మధ్యాహ్నం 1 గంటలకు కడ్తాల్ రైతు వేదికలో రైతులకు కూరగాయల బుట్టలు, వెర్మీ బెడ్స్, తేనెటీగల బాక్సులు పంపిణీ చేయనున్నారు. కార్యక్రమాలకు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, పార్టీ శ్రేణులు, మీడియా ప్రతినిధులు హాజరుకావాలని ఎమ్మెల్యే పిఎం శేఖర్ కోరారు.

## ప్రముఖ దర్శకులు ఎస్వీ కృష్ణారెడ్డికి క్యాలెండర్ అందజేత



**కూకట్ పల్లి, జనవరి6 (వార్తాప్రభ):**అలనాటి సెన్సేషనల్ డైరెక్టర్ ఎస్వీ కృష్ణారెడ్డి ని బంజారాహిల్స్ లో ఉన్న తన కార్యాలయంలో కలిసి కూల్ ఎవరెస్ట్ క్యాలెండర్ ను అందజేసిన కూల్ ఎవరెస్ట్ ఐస్ క్రీమ్ కంపెనీ అధినేత వెంకట రెడ్డి. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి కూల్ ఎవరెస్ట్ కంపెనీ యొక్క నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూల్ ఎవరెస్ట్ కంపెనీ ఈ సంవత్సరం వ్యాపార పరంగా మంచి లాభాలను అందుకోవాలని ఆకాంక్షించారు.

# ఎడిటోరియల్

## వైసీపీ వీక్...టీడీపీ హౌస్ ఫుల్

ఉత్తరాంధ్రాలో చాలా నియోజకవర్గాలు టీడీపీకి కంచుకోటలు. అవి పార్టీ ఆవిర్భావం నుంచి అలా కొనసాగుతూ వస్తున్నాయి. అందులో ఒకటి ఉమ్మడి విశాఖ జిల్లాలోని అనకాపల్లి. ఇక్కడ టీడీపీ ఓటమి చెందింది మూడు సార్లు. మిగిలిన అన్ని సార్లూ మంచి మెజారిటీతో గెలిచింది. దానికి కారణం బలమైన స్థానిక నాయకత్వం ఉండడమే. టీడీపీ నుంచి 1983లో కొత్త వారికే టికెట్ ఇచ్చారు. అయితే నాదెండ్ల ఎపిసోడ్ లో పార్టీ మారిపోయారు. ఇక అప్పటికి హిందీ మాస్టార్ గా ఉన్న దాడి వీరభద్రరావుని తెచ్చి 1985లో ఎన్టీఆర్ టికెట్ ఇచ్చి గెలిపించారు. ఆయన వరసగా నాలుగు సార్లు గెలిచి రెండు దశాబ్దాల పాటు ఎమ్మెల్యేగా ఉన్నారు. ఆయన 2004లో ఓటమి చెందారు. ఆ తరువాత శాసనమండలిలో ఎమ్మెల్సీగా ప్రతిపక్ష నేతగా అవకాశం దక్కింది. కానీ రెండోసారి ఎమ్మెల్సీ చాన్స్ రాలేదని ఆయన వైసీపీలోకి చేరిపోయారు. అలా ఆయన రాజకీయ జాతకం మారిపోయింది. ఇక టీడీపీ కొత్త నాయకత్వాన్ని ప్రోత్సహించింది. అలా పీలా గోవింద్ అనకాపల్లి నుంచి 2014లో ఎమ్మెల్యే అయ్యారు ఆయన మంచి పట్టు సాధించి పార్టీలో కీలక నేతగా ఎదిగారు. వైసీపీలో ఏ విధమైన రాజకీయ అవకాశాలు రాకపోవడంతో దాడి వీరభద్రరావు ఫ్యామిలీ తిరిగి టీడీపీలోకి వచ్చి చేరింది. అప్పటికే పీలా గోవింద్ నాయకత్వం బలంగా ఉంది. 2024 ఎన్నికల్లో జనసేన నుంచి కొణతాల రామకృష్ణ పోటీ చేసి గెలిచారు. ఆయన పీలా గోవింద్ వియ్యంకులు కావడంతో కూటమి రాజకీయ బంధం మరింతగా ఇక్కడ బలోపేతం అయింది. పీల వర్గం హవాయే ఇప్పటికీ అనకాపల్లిలో ఉంది. దాంతో దాడి వర్గం ఉక్కిరి బిక్కిరి అవుతోంది అని అంటున్నారు. వైసీపీకి సరైన నాయకత్వం లేకపోవడం ఇబ్బందిగా ఉంది. 2014లో కొణతాల రామకృష్ణ సోదరుడు ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓటమి పాలు అయ్యారు. ఆ తరువాత కొణతాల వైసీపీని వీడడంతో అనకాపల్లిలో వైసీపీలి బలమైన సామాజిక వర్గం దూరం అయింది. 2019లో జగన్ ఊపులో గుడివాడ అమర్నాథ్ గెలిచినా 2024లో కొత్త అభ్యర్థిగా ఎన్నారై అయిన భరత్ ని తెచ్చి పోటీ చేయించారు. దాంతో టీడీపీ కూటమి మంచి మెజారిటీతో గెలిచింది. ఇక దాడి ఫ్యామిలీ కూడా వైసీపీ నుంచి తప్పుకోవడంతో గవరల మద్దతు కూడా వైసీపీకి పెద్దగా దక్కడం లేదు అని అంటున్నారు. ఇప్పటికీ సరైన నాయకత్వం లేక అనకాపల్లిలో వైసీపీ అయోయమంగా ఉందని ప్రచారం ఉంది. ఇక టీడీపీలో దాడి వర్గం అసంతృప్తితో ఉంది అని అంటున్నారు. తమకు పార్టీలో సరైన అవకాశాలు లేవని మథన పడుతోంది. దాడి కుమారుడికి జిల్లా అధ్యక్ష పదవి కూడా దక్కలేదు, నామినేటెడ్ పదవిలో ఆయన పేరు లేదు, టీడీపీ మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద్ కి కీలకమైన నామినేటెడ్ పదవి ఇచ్చి ప్రోత్సహిస్తున్నారు. దీంతో దాడి వర్గం పరిస్థితి స్వపక్షంలో విపక్షంగా తయారైంది అని అంటున్నారు. ఇంకో వైపు చూస్తే వైసీపీలో పెద్ద నాయకులు లేక అల్లాడుతూంటే టీడీపీ కూటమిలోనే మొత్తం నాయకులు చేరడంతో బలంగా మారింది. ఏది ఏమైనా వైసీపీకి సరైన వ్యూహాలు లేక చతికిలపడుతూంటే హెవీ వెయిట్ తో కూటమి ఆపసోపాలు పడుతోంది. ఎక్కడా లేని విచిత్రమైన పరిస్థితి అనకాపల్లిలో ఉందని అంటున్నారు.

## యువ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 300 మంది వృద్ధులకు చీరలు పంపిణీ.

**ఉచిత కంటి పరీక్షలు.**

**పాల్గొన్న టిడిపి నాయకులు పోకలు జోగిరాజు, జక్కుల పాల్ రాజు**





**కలిదిండి జనవరి 6 (వార్తా ప్రభ)** కైకలూరు నియోజకవర్గం,కలిదిండి మండలం, భాస్కరావుపేట గ్రామంలో యువ ఫౌండేషన్ ఎనిమిదవ వార్షికోత్సవం సందర్భంగా యువ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో మ్యాక్స్ విజన్ ఐ హాస్పటల్ వారి సహకారంతో వందమందికి కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం భాస్కరావుపేట,పొలు పేట, శాంతినగర్ నుండి వచ్చిన వారికి సుమారు 300 మంది వృద్ధులకు మందికి చీరల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కలిదిండి తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పోకల జోగిరాజు,భాస్కరావుపేట గ్రామ సర్పంచ్ గద్దె ఆనంద్ కుమార్, టిడిపి నాయకులు జక్కుల పాల్ రాజు పాల్గొన్నారు, యువ ఫౌండేషన్ నుంచి మణికంఠ, సూరం పవన్ కుమార్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలిదిండి టిడిపి నాయకులు జక్కులు పాల్ రాజు మాట్లాడుతూ, యువ ఫౌండేషన్ వారు నిర్వహిస్తున్న ఈ శిబిరం చాలా మంచి విషయమని, అందరూ అభినందనయించవలసిన విషయమని ప్రతి ఒక్కరు కూడా ఈ విధంగా సహాయం చేయడానికి ముందుకు రావాలని అన్నారు. ఈ సందర్భంగా యువ ఫౌండేషన్ వారిని అభినందించారు.ఈ కార్యక్రమంలో వేగిరెడ్డి చిన్నారావు,బి. వసంతరావు, జి దిలీప్ కుమార్, కే థామస్, పెనుమాల డేవిడ్ తదితరులు పాల్గొన్నారు

## పెద్దయ్య ప్రబోధం



సమస్యలకు భయపడకు
యోచించు పరిష్కారము
జీవితాన తడబడకు
అందుకోవాలి విజయము
పేదోళ్లను వేదించకు
అతిగా వాదన చేయకు
ఏమాత్రం పిరికితనము
మనసులో రానీయకు
చిన్న చిన్న కలతలకు
ధూళిలాంటి భయాలకు
పసి పిల్లాడిలా ఇల
కుమిలి కుమిలి ఏడ్వకు
గుండెలోని ధైర్యమే
కావాలి కంఠహారము
కాసింత సాహసమే
ఊపిరిగా కానిమ్ము

**-గద్వాల సోమన్న,**
గణితోపాధ్యాయుడు సెల్:9966 414580

## శ్రీ వేణుతల కాటమరాజు దేవాలయ ప్రాంతంలో వారం రోజులలో సెల్ ఫోన్ టవర్ల కోసం స్థల పరిశీలిన చేస్తాం

- **పార్లమెంట్ సభ్యుని విజ్ఞప్తి కేంద్ర మంత్రి ఆదేశాలతో కదలిన ఫైల్**
- **దేవస్థాన ముఖ్య బాధ్యులు పి.ఎల్. పి. యాదవ్ వెల్లడి**



**మార్కాపురం,జనవరి 06 :(వార్తా ప్రభ ప్రతినిధి)** శ్రీ వేనూతన కాటమరాజు అభివృద్ధి కమిటీ గత సంవత్సరం నవంబర్,డిసెంబర్ నెలల్లో ఎర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి మాజీ లిడ్ క్యాప్ చైర్మన్ బాబు సంపూర్ణ సహకారాలతో ఒంగోలు పార్లమెంటు సభ్యులకు శ్రీ వేణుతుల కాటంరాజు గంగాభవాని దేవస్థానం వద్ద సెల్ ఫోన్ టవర్ ఏర్పాటు చేయవలసిందిగా వినతి పత్రాన్ని ఆలయ కమిటీ చైర్మన్ గుమ్మా గంగరాజు యాదవ్ సమర్పించారు. అనంతరం ఒంగోలు ఎంపీ సిఫార్సు లేఖను తీసుకొని గుంటూరు పార్లమెంటు సభ్యులు కేంద్ర టెలికం శాఖ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ని కూడా కలిసి వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగింది. అందుకు స్పందించినటువంటి కేంద్ర మంత్రి వీలున్నంత త్వరగా భక్తులు అనేక ఇబ్బందులు సెల్ఫోన్ టవర్ లేని కారణంగా ఎదుర్కొంటున్న విషయాన్ని అర్థం చేసుకున్నానని త్వరలో అక్కడ సర్వే జరిపించి సంబంధిత అధికారులను పంపించి టవర్ ఏర్పాటుకు తీవ్రమైనటువంటి ప్రయత్నాన్ని చేస్తానని మాట ఇచ్చారు. వారు ఇచ్చిన మాట ప్రకారం గా వారి కార్యాలయం నుండి కేంద్ర స్థాయిలో ఉన్నటువంటి టెలికం శాఖ ఉన్నతాధికారులందరికీ కూడా రెగమండేషన్ లెటర్లు వెళ్లినాయని ఈ సందర్భంగా తెలియజేయడమైనది. అందుకు సంబంధించి విజయవాడ సర్కిల్ అధికారి అడపా శ్రీరామ లక్ష్మనరసింహారావు గారు సంబంధిత అంశాలన్నీ క్రోడీకరిస్తూ ఢిల్లీలో ఉన్న పై స్థాయి అధికారులకు లెటర్ రాయడం జరిగింది. ఢిల్లీలో ఉన్నటువంటి టెలికాం శాఖ ఉన్నతాధికారి పుష్పందర్ సింగ్ కూడా విషయాన్ని తమ పరిధిలోని అధికారులకు తెలియపరచడం కూడా జరిగింది. అందుకు సంబంధించి ఈరోజు స్థానిక బిఎస్ఎన్ఎల్ ఉన్నతాధికారి శ్రీనివాస్ రెడ్డి కమిటీ వారికి అనేక విషయాలు తెలియపరుస్తూ త్వరలో వారం రోజుల్లోపు అటవీ ప్రాంతంలో ఉన్నటువంటి శ్రీ కాటంరాజు ఆలయ పరిసరాల్లో టవర్ ఏర్పాటు చేయడానికి ఉన్నటువంటి పరిస్థితులను గమనించడానికి ఒంగోలు నుంచి రానున్నటువంటి ప్రత్యేక అధికారుల బృందంచే స్థల సేకరణ వగైరా అంశాల మీద పరిశీలన చేసేందుకు వెళుతున్నట్టుగా ఆలయ కమిటీ ముఖ్య బాధ్యులు పి ఎల్ పి యాదవ్ తో తెలియజేశారు. గౌరవనీయ ఎర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి క్యాప్ చైర్మన్ అయినటువంటి గూడూరు ఎలక్షన్ బాబు ఆలయం వద్ద చేస్తున్నటువంటి అభివృద్ధి కార్యక్రమాలకు ఇప్పటికే అనేక మంది యాదవులు భక్తులు ఎంతో ప్రేమతో వారిని ఘనంగా సన్మానించడం జరిగింది. సుమారు పది లక్షల రూపాయల వ్యయంతో ఏర్పాటు చేసినటువంటి విద్యుత్తు దీపాలు స్తంభాలే కాక కమిటీ వారి కోరిక మేరకు ఆలయానికి వచ్చేటువంటి భక్తులతో పాటు పశుపక్షదులు కూడా నీటిని ఏర్పాటు చేయాలన్నటువంటి కోరికను మన్నించి ఓవర్ హెడ్ ట్యాంక్ విత్ పవర్ బోరుకు జిల్లా కలెక్టర్ వారితో మాట్లాడి అనుమతిని పొందిన భీమట తన అమృత హస్తాలతో ఆలయం వద్ద బోరు కోసం పూజారికాలు నిర్వహించి ప్రారంభించారు. త్వరలో అందుకు సంబంధించిన ఆర్డర్స్ సంబంధిత ఆర్డబ్ల్యూఎస్ కార్యాలయ అధికారులకు చేరుతుందని అది వచ్చిన పిమ్మట టెండర్ ప్రక్రియ తదితరాలు ముగించుకున్న తర్వాత ఆలయం వద్ద ఆలయ కమిటీ చైర్మన్ గుమ్మ గంగరాజు యాదవ్ ముఖ్య బాధ్యులు పి ఎల్ పి యాదవుల కోరిక మేరకు కమిటీ వారందరి అభిమానాన్ని చూడగలంతోపాటు విజ్ఞులైనటువంటి పెద్దారవీడు మండల వివిధ పార్టీల నాయకులు అందర్నీ కూడా కలుపుకొని ఆలయ అభివృద్ధికి తాను పాటుపడతారని తాను స్వయానా కాటంరాజు స్వామికి గంగమ్మ తల్లికి భక్తుండని తెలియపరచినటువంటి ఎరిక్సన్ బాబు ఇటువంటి అభివృద్ధి కార్యక్రమాలు చేయడం నిజంగా ప్రతి ఒక్కరూ రాజకీయ పార్టీలకు అతీతంగా వర్గాలకు వర్ణాలకు దూరంగా అభినందిస్తున్నారు. అదేవిధంగా గతంలో కమిటీ వారు కోరిన మేరకు ఎలక్షన్ బాబు ఇచ్చినటువంటి హామీ స్వచ్ఛభారత్ పథకం కింద అత్యంత అధినాభినమైనటువంటి 10 యూనిట్ల బయో మరుగుదొడ్లను కూడా తీసుకువచ్చేందుకు వారు కలెక్టర్ తో మాట్లాడినట్టుగా తెలియజేయడం ఆనందించదగ్గ విషయం. సెల్ఫోన్ సిగ్నలింగ్ వ్యవస్థ. దట్టమైనటువంటి నల్లమల అడవి ప్రాంతంలో ఉన్నటువంటి శ్రీ కాటంరాజు గంగాభవాని దేవస్థానానికి సమీపంలో ఉన్నటువంటి కాటంరాజు తండా దగ్గర ఉన్న ప్రజలకు కూడా సిగ్నల్ లేని కారణంగా ఏ అత్యవసర పరిస్థితుల్లో కూడా ఎలాంటి 108 వంటి సహకారాన్ని పొందాలన్నా కూడా సిగ్నల్ లేకుండా ఇబ్బందులు పడుతున్నటువంటి పరిస్థితిని గమనించి ఆలయ కమిటీ చైర్మన్ ముఖ్య బాధ్యులు ఇరువురు దేవస్థానం పరిధిలో సెల్ఫోన్ సిగ్నల్ కావాలని ఎలక్షన్ బాబును అడగడం అందుకు సంబంధించిన పని వారు ప్రారంభించి ఈరోజు సంబంధిత అధికారులు తల పరిశీలనకు వచ్చేదాకా జరిగిందని ఈ సందర్భంగా తెలియపరుచున్నాము దాదాపు ఒక వారం రోజుల్లోపు సంబంధిత మార్కాపురం ప్రాంత ఒంగోలు ప్రాంత అధికారులచే ఈ సిగ్నల్ వ్యవస్థ కోసం జరిగే ఎటువంటి సర్వే కార్యక్రమంలో ఆలయ కమిటీ కూడా తగిన వసతి సౌకర్యాలు ఏర్పాటు చేస్తుందని పత్రికా ముఖంగా తెలియజేయడమైనది. ఈనాటి కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి బుర్రి చిన్న వెంకటేశ్వర్లు యాదవ్, ఉపాధ్యక్షులు అల్లంరాజు శ్రీనివాస్ యాదవ్, కోశాధికారి గోసు వెంకట సుబ్బారావు యాదవ్, నాయకులు గుమ్మా బాల నాగయ్య యాదవ్, గంగుల ఎల్లయ్య యాదవ్, ఒంటేరు నాగేశ్వరరావు యాదవ్, కాయకాకుల శ్రీనివాస్ యాదవ్, తాళ్ల అల్లూరి కుమార్ యాదవ్, పాముల పోల్రాజు యాదవ్, ఆర్మీ, నాగం రామకృష్ణ, వెంకటేష్ యాదవ్, న్యాయవాది పిన్నిక నాగార్జున ప్రసాద్ యాదవ్ పాల్గొన్నారు.

## సామాజిక సేవల్లో తరిస్తున్న వైపీసీ ప్రసాద్...









**గుడ్లవల్లేరు: జనవరి 06 :(వార్తా ప్రభ ప్రతినిధి)**జిల్లా లయన్స్ మాజీ గవర్నర్ వై పి సి ప్రసాద్ సమాజానికి నిత్యం సేవలందిస్తూ... ప్రజా సేవలో తరిస్తున్నారు. ప్రజల్లో ఆరోగ్యంతో పాటు ఆహ్లాదం, ఆధ్యాత్మికత చేకూర్చేందుకు జిల్లా మాజీ గవర్నర్ వైపీసీ ప్రసాద్ నిరంతర సేవలను అందిస్తున్నారు. ఆయన కృషితో గుడ్లవల్లేరు గ్రామ పంచాయితి కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పిల్లల పార్కుకు స్థానికంగా పిల్లల నుంచే గాక పెద్దల నుంచి కూడా మంచి స్పందన లభిస్తుంది. ఈ పార్కులో పిల్లలకు ఆటల వలన పిల్లలు ఎంతో ఆరోగ్యంగా ఉండాలన్న ఉద్దేశ్యంతో అప్పటి జిల్లా లయన్స్ గవర్నరుగా ఉన్న వై.పి.సి.ప్రసాద్, జిల్లా లయన్స్ కన్వీనర్ కొసరాజు బాపయ్యచౌదరి చొరవతో ఇంటర్నేషనల్ లయన్స్ నుంచి రూ.8లక్షలను ఈ పార్కుకు కేటాయించారు. ఆ స్థలంలోనే పిల్లల పార్కును ఏర్పాటు చేయాలని లయన్స్ జిల్లా కన్వీనర్ దివంగత కొసరాజు వెంకటాద్రిచౌదరి (డాక్టర్ బాబు) కృషి చేశారు. వైపిసి ప్రసాద్ కృషి చేసి ఏర్పాటు చేసిన వాకింగ్ ట్రాక్ నిర్మాణానికి ఎస్ఆర్ఎమ్ విద్యా సంస్థల అధినేత వల్లభనేని వెంకట్రావు కృషి ఎనలేనిది. ఎస్ఈఆర్ఎమ్ హైస్కూల్ ఆవరణలో వైపీసీ ప్రసాద్ నిర్మించిన వాకింగ్ ట్రాక్ ఎంతోమందికి వాకింగుకు ఉపయోగపడి దేహ దారుఢ్యంతో పాటు ఆరోగ్యాన్ని అందిస్తోంది. అలాగే కౌతవరం ఒకటో వార్డులో పిరమిడ్ ఆధ్యాత్మిక కేంద్రంలో ఎంతోమందికి మనశ్శాంతిని చేకూర్చేందుకు సేవలను అందిస్తూ... వైపీసీ ప్రసాద్ కృషి చేస్తున్నారు. చిల్డ్రన్స్ డే రోజు ఏటా వెల్బేబీ షోలో ఆయన కుమార్తె, కుమారులు యలమంచిలి సుష్మ(ఆస్ట్రేలియా), యలమంచిలి రాహుల్కుమార్(యూఎస్ఏ) వారు విజేతలకు బహుమతులను అందిస్తున్నారు. అలాగే ఏటా సంక్రాంతి ముందే వచ్చిందా... అన్నట్లుగా నిర్వహించే రంగవల్లుల పోటీల్లో గెలుపొందిన మహిళా విజేతలకు ఆయన కుమార్తె, కుమారులు యలమంచిలి సుష్మ (ఆస్ట్రేలియా), యలమంచిలి రాహుల్కుమార్ (యూఎస్ఏ) వారు బహుమతుల ప్రదానం చేస్తున్నారు.

## భోగాపురం ఎయిర్ పోర్టుపై అసత్య ప్రచారం

- **చంద్రబాబు కృషితోనే భోగాపురం ఎయిర్పోర్ట్ కల సాకారం**
- **పల్లెల్లో రహదారుల అభివృద్ధికి కృషి**
- **మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్**





**ఇబ్రహీంపట్నం,06(వార్తా ప్రభ ప్రతినిధి):** ప్రతినిధి భోగాపురం ఎయిర్ పోర్టుపై ప్రతిపక్ష పార్టీ బోగస్ ప్రచారం చేస్తుందని, సీఎం చంద్రబాబు కృషితోనే భోగాపురం ఎయిర్ పోర్ట్ కల సాకారమైందని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ తెలిపారు. ఇబ్రహీంపట్నం మండలం గుంటుపల్లి గ్రామంలో రూ.25 లక్షల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో సిమెంట్ రహదారుల నిర్మాణానికి, రూ.36 లక్షల 15వ ఆర్థికసంఘం నిధులతో హెల్త్ సెంటర్ నిర్మాణానికి ఎమ్మెల్యే ఈ రోజు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ భోగాపురం ఎయిర్ పోర్టు విషయంలో ఎవరికో పుట్టిన బిడ్డ మేమే కారణం, మేమే పెంచాం అనే పరిస్థితులు దాపురించాయన్నారు. భోగాపురం ఎయిర్ పోర్టు పనులను అప్పట్లో సీఎం చంద్రబాబు ప్రారంభించారన్నారు. ఎన్నో పత్రికా సమావేశాల్లో అక్కడకు ఎర్రబస్సు వెళ్లదూ అభివృద్ధి లేని ప్రాంతమది అని అప్పట్లో ప్రతిపక్ష నేత విమర్శించాడన్నారు.40 కిలోమీటర్ల పరిధిలోనే ఎయిర్ పోర్టు ఉంటే అక్కఅబశ్రీశ్రీడికి ఎవరు వస్తారని ఎన్నో హేళనలు చేశారఅబశ్రీశ్రీన్నారు. ఇప్పుడు ఎయిర్పోర్ట్ కల సాకారం అవుతుంటే అది నేనే చేశాను అంటూ నిస్సిగ్గుగా ప్రతిపక్ష పార్టీ, అతని గ్యాంగ్ చెప్పుకోవడం దురదృష్టకరమని అన్నారు. పీపీపీ విధానంలో వైద్య కళాశాలల అభివృద్ధికి చర్యలు చేపడితే కోటి సంతకాలని డ్రామాలు ఆడుతున్నారని అన్నారు. ప్రశాంతంగా ఉన్న నియోజకవర్గంలో అలజడులు సృష్టించి, గొడవలు చేసి, గందరగోళ పరచాలని ప్రయత్నం చేసి చివరకు తను తీసిన గోతిలో తానే పడి జైలులో కూర్చున్న వ్యక్తులకు సూచించారు. ప్రజాస్వామ్య పద్ధతిలో హుందాగా వ్యవహరిద్దామన్నారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ అభివృద్ధి, సంక్షమం రెండు కళ్ళుగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. పేద ప్రజల ఆరోగ్యం కోసం ఇప్పటికి రూ.12.29 కోట్లు మంజూరు చేశామన్నారు. మైలవరం నియోజకవర్గంలో దాదాపుగా 95% నికి పైగా ప్రధాన రహదారుల అభివృద్ధి పనులు పురోగతిలో ఉన్నాయని అన్నారు. గుంటుపల్లిలో ఎస్సీ ఏరియాలో కమ్యూనిటీ ఏర్పాటుకు త్వరలోనే నిధులు కేటాయిస్తామన్నారు. కొండపల్లి ప్రధాన సెంటర్ లో మెయిన్ రోడ్డు విస్తరణకు చర్యలు తీసుకుంటామన్నారు. ఇక్కడ అఖిలపక్ష నేతలు అందరూ కొండపల్లి ప్రధాన రోడ్డు అభివృద్ధికి విజ్ఞప్తి చేశారన్నారు. పల్లెపండుగ 2.0తో గ్రామీణ ప్రాంతాల్లో రహదారుల రూపురేఖలు మారుతున్నాయన్నారు. హెల్త్ సెంటర్ నిర్మాణాలతో పేదలకు ఉచిత వైద్యం మరింత చేరువ అవుతుందన్నారు. పనుల్లో నాణ్యత తప్పనిసరిగా పాటించాలని అధికారులను, కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నేతలు, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి జనార్ధనరెడ్డి ఎంపీ ఎమ్మెల్యే ఘన స్వాగతం



**ఇబ్రహీంపట్నం, జనవరి 06(వార్తా ప్రభ ప్రతినిధి):**విజయవాడ రూరల్ మండలం గొల్లపూడిలోని శాసనసభ్యుని కార్యాలయంలో ఆర్ అండ్ బి శాఖ మంత్రి బీసీ జనార్ధనరెడ్డి కు స్వాగతం పలికిన విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని), మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ ఘన స్వాగతం పలికారు. మైలవరం నియోజకవర్గంలో కార్యక్రమాలు పాల్గొనడానికి వచ్చిన మంత్రికి స్థానిక నాయకులతో కలిసి స్వాగతం పలికారు.ఈ సందర్భంగా మైలవరం నియోజకవర్గ అభివృద్ధి గురించి పలు అంశాలపై చర్చించారు. నియోజకవర్గంలో రహదారుల అభివృద్ధికి నిధులు మంజూరు చేసిన మంత్రి కు కృతజ్ఞతలు తెలిపారు. మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ), మైలవరం నియోజకవర్గ బీజేపీ ఇంచార్జి నూతులపాటి బాలకోటేశ్వరరావు (బాల) తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ శతవార్షికోత్సవ ముగింపు వేడుకలను జయప్రదం చేయండి...

**పంచదార్ల దుర్గాంబ పిలుపు**




**విజయవాడ పశ్చిమ జనవరి 6 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య, విజయవాడ నగర సమితి అధ్యక్షురాలు ఓర్సు భారతి అధ్యక్షతన జరిగిన మహిళా సమాఖ్య విజయవాడ నగర సమితి సమావేశం పిలుపునివ్వడం జరిగింది.భారత దేశంలో కమ్యూనిస్టు ఉద్యమం పుట్టి వంద సంవత్సరాలు పూర్తయిన సందర్భముగా భారత కమ్యూనిస్టు పార్టీ జాతీయ సమితి ఆధ్వర్యంలో జనవరి 18 వ తేదీ ఖమ్మం లో జరగనున్న మహా ప్రదర్శన బహిరంగ సభలలో పాల్గొనేందుకు విజయవాడ నగరం నుంచి ఎర్ర చీరలతో పాల్గొనే వందలాది మంది మహిళా కార్యకర్తలతో ప్రదర్శన ముందు భాగాన్న నిలుస్తూ ఎర్ర కవాతుతో ప్రదర్శన జయప్రదం చేయాలని ఆకాక్షంచారు. ఈ సమావేశంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న మహిళా సమాఖ్య నగర కార్యదర్శి పంచదార్ల దుర్గాంబ మాట్లాడుతూ స్వాతంత్ర్యానికి ముందే ఏర్పడి స్వాతంత్రోద్యమంలో అనేక నిర్బంధాలకు ఎదురొడ్డి అనేక త్యాగాల ద్వారా సాధించుకున్న స్వాతంత్ర ఫలాలు ప్రతి పౌరునికి అందాలనే అజెండాగా 100 సంవత్సరాలుగా నడుస్తున్న ఏకైక పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని మహిళా హక్కులు,అవకాశాలు, చట్ట సభలలో రిజర్వేషన్ల కోసం నిరంతరం అలుపెరుగని పోరాటాలు నిర్వహిస్తున్న సిపిఐ పార్టీ శతవసంతాలు పూర్తి చేసుకున్న సందర్భముగా ఖమ్మం లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి విజయవాడ నగరం నుండి పెద్ద ఎత్తున మహిళా కార్యకర్తలు పాల్గొనడం ద్వారా పాలకుల అవలంబిస్తున్న మహిళా వ్యతిరేక మను సిద్ధాంతాలపై తిరుగుబావుటా ఎగరేయాలని పిలుపునిచ్చారు.

## తిమ్మాయిపాలెం లో రీ సర్వే పై అవగాహన ర్యాలీ



**చేజర్ల జనవరి 06 (వార్తాప్రభ)** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు అమలు చేస్తున్న రీఉసర్వే ప్రాజెక్టు క్రింద చేజర్ల మండలంలోని తిమ్మాయపాలెం గ్రామంలో రీఉసర్వే నిర్వహించాలని నిర్ణయించగా అందుకు సంబంధించిన కార్యక్రమాలు మంగళవారం గ్రామంలో ప్రారంభించ బడ్డాయి.ఈ సందర్భంగా శ్రీయుత తహశీల్దారు చేజర్ల మండలం శ్రీయుత రీఉసర్వే ఉప తహశీల్దారు మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ మండల సర్వేయర్ విలేజ్ సర్వేయర్ మరియు గ్రామ రెవెన్యూ అధికారి పాల్గొని గ్రామంలో రీఉసర్వే గ్రామ సభను నిర్వహించారు.గ్రామ సభలో అధికారులు మాట్లాడుతూ రీఉసర్వే ద్వారా గ్రామంలోని భూ సంబంధిత సమస్యలు శాశ్వతంగా పరిష్కారం అవుతాయని సరిహద్దుల స్పష్టత రికార్డుల శుద్ధి మరియు రైతులకు సంబంధించిన భూ హక్కుల భద్రత కలుగుతాయని గ్రామస్తులకు వివరించారు.రీఉసర్వే ప్రక్రియకు గ్రామస్తులు సహకరించాలని కోరారు.అనంతరం గ్రామస్తుల్లో అవగాహన కల్పించేందుకు గ్రామంలో ర్యాలీ నిర్వహించి రీఉసర్వే ప్రాజెక్టు లక్ష్యాలు ప్రయోజనాలను ప్రజలకు తెలియజేశారు.గ్రామస్తులు కూడా ఈ కార్యక్రమానికి మంచి స్పందన చూపి పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు.

### ఎమ్మెల్యే అశోక్ రెడ్డి కి బీసీ నేతల ధన్యవాదాలు



**గిద్దలూరు, జనవరి 06 :(వార్తా ప్రభ ప్రతినిధి)** గిద్దలూరు నియోజకవర్గం బీసీ కుటుంబ సభ్యులందరూ కలిసి నియోజకవర్గ శాసనసభ్యులు మత్తుమల అశోక్ రెడ్డి ని కలిసి భవనం కోసం బాధ్యత తీసుకొని 30 లక్షల రూపాయలు శాంక్షన్ చేయించినందుకు గాను అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జాడి శ్వేత, 139 కులాల జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఓ వెంకటయ్య యాదవ్, డాక్టర్ జే.వి నారాయణ, గిద్దలూరు విశ్వబ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు బంగారు శ్రీనివాసాచారి, ఆంధ్రప్రదేశ్ యాదవ సంఘం అధ్యక్షులు జంగాల బాలయ్య యాదవ్, ప్రధాన కార్యదర్శి కడిదం శ్రీనివాస్ యాదవ్, గిద్దలూరు మండల బీసీ సంక్షమ సంఘం అధ్యక్షుడు అద్దంకి మధుసూదనా రావు, నల్లగట్ల వీర బ్రహ్మాచారి, నందవరం పాండు, ఆచారి పాలక వీటి బాలా చెన్నయ్య, పి గంగయ్య, ఎన్ పీరయ్య యాదవ్, అలసందల పల్లె పాండు, సుండి వెంకటరమణ, దగ్గుబాటి శేఖర్ మరియు బీసీ సంఘాల సభ్యులందరూ పాల్గొన్నారు.

# విశ్రాంతి భవనం పునః ప్రారంభించాలి

## బీసీ సంఘం డిమాండ్.



**మచిలీపట్నం జనవరి 06 :(వార్తా ప్రభ ప్రతినిధి)**అధికారులు రోగుల పట్ల విజ్ఞతతో మెలుగుతూ ఆసుపత్రి ప్రాంగణంలో ఉన్న విశ్రాంతిభవనాన్ని మరలా ప్రారంభించాలనికృష్ణా జిల్లా బీసీ సంక్షమ సంఘం అధ్యక్షులు సేకు బోయిన సుబ్రమణ్యం డిమాండ్ చేశారు. స్థానిక ఈడేపల్లి లోని బీసీ సంక్షమ సంఘం కార్యాలయం లో మంగళవారం పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోగులకు సౌకర్యార్థం 2020లో మెగాస్టార్ చిరంజీవి రాజ్యసభ సభ్యుడుగా ఉన్న సమయంలో 20 లక్షల వ్యయంతో ప్రస్తుతం ఉన్న సర్వజన ప్రభుత్వ ఆసుపత్రిలో విశ్రాంతి భవనాన్ని నిర్మించడం జరిగింది,ఎంతో మంది చికిత్స కోసం ఆస్పత్రికి చేరుకోగా వారికి సహాయర్థం ఎవరో ఒకరు వస్తారు. వారు ఇబ్బంది పడకుండా ఉండడం కోసం ఆ భవన నిర్మించడం ఆనాడు జరిగింది,రోగి తరపున వచ్చిన బంధువులు భోజనాలు చేయడానికి విశ్రాంతి తీసుకోవడానికి సౌకర్యార్థం ఆ భవనాన్ని నిర్మించడం జరిగిందని ఆయన అన్నారు. దాన్ని ప్రస్తుతం ల్యాబ్ కింద వాడుకోవడం చాలా దారుణమని అన్నారు.ప్రస్తుతం రోగుల కోసం వచ్చేవాళ్ళు విశ్రాంతి తీసుకోవడానికి ఆ ప్రాంతంలో ఏ విధమైన సౌకర్యాలు లేవు దానివల్ల వచ్చిన రోగుల బంధువులు నానా ఇబ్బందులు పడాల్సి అనే ఆవేదన వ్యక్తం చేశారు. 20 లక్షల వ్యయంతో ఆనాడు మెగాస్టార్ చిరంజీవి ఎంపీ నిధుల్ని వెచ్చించగా నేడు పాలకవర్గం రోగి బంధువుల ఇబ్బందులను పట్టించుకోకుండా చూడడం చాలా దారుణం. రోగితరు బంధువులు విశ్రాంతిభవనం లేకపోవడం వల్ల ఎక్కడపడితే అక్కడ భోజనాలు చేసి ఆ ప్రాంతాన్ని అంతా ఇబ్బంది గురయ్యాలా చేస్తున్నారు? ఇబ్బందులు పడుతున్నారు,వాళ్ల ఇబ్బందులనుప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ దృష్టిలో ఉంచుకొని ఆ ల్యాబ్ ను ఖాళీ చేయించి రోగుల కు, రోగి బంధువులకు ఇబ్బందులు లేకుండా చూడాల్సిన బాధ్యత ఆవిడ పై ఉందని బీసీ సంక్షమం తరపున మా అభిప్రాయమని ఆయన అన్నారు. ప్రస్తుతం మన రాష్ట్రానికి డిప్యూటీ సీఎం అయిన పవన్ కళ్యాణ్ దీనిపై దృష్టి సారించాలని నా విజ్ఞప్తి చేస్తున్నానని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో జోగి శివ, భోగి రెడ్డి సుభాని, నిక్క రాధాకృష్ణ, బెల్లంకొండ రవి, బోయిన సాంబ, ఎం రామరాజు, చేయబోయిన కోటేశ్వరరావు, బోయిన రమేష్, ఎం గోపి తదితరులు పాల్గొన్నారు.

## అంధుల కంటీలో కాంతి పుంజమైన బ్రెయిలీ




**పోదూరు: జనవరి 06 :(వార్తా ప్రభ ప్రతినిధి)**అంధుల జీవితంలో అక్షర కాంతులను నింపిన లూయిస్ బ్రెయిలీ వర్ధంతి కార్యక్రమాన్ని పోదూరు మండలం చింతలగరువు పాఠశాలలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. మొదటగా బ్రెయిలీ చిత్రపటానికి సూర్య కుమార్ పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఓటు ఎలా వేయాలి? అని బ్రెయిలీ లిపిలో ముద్రించబడిన చార్టును, లూయి 200వ జయంతిని పురస్కరించుకుని భారత ప్రభుత్వం 2009లో విడుదల చేసిన రెండు రూపాయల నాణెములను కన్ను ఆకారంలో అమర్చి సూర్య కుమార్ ప్రదర్శించి,విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రెయిలీ లిపిని రూపొందించి అంధుల కంటిలో లూయిస్ బ్రెయిలీ కాంతి పుంజమై నిలిచాడని అన్నారు. ఈ కార్యక్రమంలో టీచర్ మట్టా నాగరాజు విద్యార్థులు పాల్గొని నివాళులర్పించారు.

## మన ఆచారాలు, సంప్రదాయాలను మరువకూడదు

### - ,ప్రిన్సిపాల్ శేషగిరి....







**పెనుగంచిప్రోలు, జనవరి 6 ( వార్త ప్రభ)** సంక్రాంతిని పురస్కరించుకొని మండల కేంద్రంలోని తపోవన్ విద్యాలయంలో మంగళవారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. సుమారు 56 టీములు ఈ పోటీలో పాల్గొని రకరకాల అందమైన ముత్యాల ముగ్గులు వేసి అందరిని ఆకట్టుకున్నారు. ఈ పోటీలకు విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ గుమ్మడపు శేషగిరి మాట్లాడుతూ, ముగ్గుల పోటీలు మన సాంప్రదాయాన్ని, సంస్కృతిని ప్రతిబింబించే అంశమే కాకుండా ఆరోగ్యానికి, మెదడుకు పదునపెట్టే ఎక్సర్సైజ్ అన్నారు. మహిళలను ప్రోత్సహించడం కోసం మహిళలకు ఉన్న నైపుణ్యాన్ని కూడా భవిష్యత్తు తరాలకు అందించడం కోసం ముగ్గులు వేయడం అనేది చిన్నప్పటినుండి కాదు ఇది చాలా టాలెంటెడ్ గా, చాలా నీట్ గా వేస్తారన్నారు. గతం నుంచి వచ్చిన ఆచారాలను కాపాడుకొనే వ్యవస్థలో భాగంగానే ఈ ముగ్గులను మన ఇళ్ళ ముందు వేసుకుంటామన్నారు. ముగ్గులను చూస్తే మనకు సంతోషం కలుగుతుందన్నారు. నానాటికి అంతరించిపోతున్న ఆచారాలు, సంప్రదాయాలను కాపాడుకోవాలని ఆయన మహిళలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న పారా మౌంట్ సంస్థ అధినేత వెనిగళ్ళ సురేష్ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ ఆచారాలు, సంప్రదాయాలను, సంస్కృతిని ఆచరించాలని మహిళలను కోరుతూ, ఈ సందర్భంగా తపోవన్ విద్యాసంస్థల యాజమాన్యాలను ఆయన అభినందించారు. ముగ్గుల పోటీలో గెలుపొందిన విజేతలకు మొదటి బహుమతి 5.116/- రూ.బహుమతులు ప్రధానం చేశారు. కార్యక్రమంలో తపోవన్ విద్యాసంస్థల కరస్పాండెంట్ మందడపు సుధీర్, మాజీ ఎం.పీ.పీ మరియు పాఠశాల డైరెక్టర్ గూడపాటి శ్రీనివాసరావు, తపోవన్ పాఠశాల డైరెక్టర్ మందడపు రాధాకృష్ణ పాల్గొన్నారు...

## విద్యార్థులు ప్రణాళిక ప్రకారం చదవాలి

### - యం.ఇ.ఓ జీ.వీ.సూర్యనారాయణ



**పోదూరు:జనవరి 06 :(వార్తా ప్రభ ప్రతినిధి)** పదవ తరగతి విద్యార్థులు ఆందోళన చెందకుండా ప్రణాళిక ప్రకారం చదవాలని పోదూరు యం.ఇ.ఓ జీ.వి.సూర్య నారాయణ అన్నారు.పెనుమదం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థుల కోసం నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతులను యం.ఇ.ఓ సూర్యనారాయణ మంగళవారం పరిశీలించి విద్యార్థులకు పలుసూచనలు చేశారు. ఈ సందర్భంగా గా ఆయన మాట్లాడుతూ సమయాన్ని వృధాచేసుకోకుండా ప్రణాళికను ఏర్పరుచుకుని చదివి విజయం సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొవ్వలి రామ్మోహన్ మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జగన్మాత శ్రీ లక్ష్మ తిరుపతమ్మ అమ్మవారికి భక్తిపూర్వక స్వాగతం పలికిన శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య



**జగ్గయ్యపేట జనవరి 6 (వార్తప్రభ)**రంగుల మహోత్సవమనే మహానుభావక్షణంలో జగ్గయ్యపేట పట్టణాన్ని పుణ్యధామంగా మార్చుతూ విచ్చేసిన కరుణాసాగరి, సర్వలోక జననీ జగన్మాత శ్రీ లక్ష్మ తిరుపతమ్మ అమ్మవారిని దర్శించుకోవడం అపూర్వ సౌభాగ్యంగా భావించిన శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య అమ్మవారి పాదపద్మాలకు శిరసు వంచి భక్తిపూర్వకంగా ఘన స్వాగతం పలికారు.ఈ పవిత్ర ఘడియల్లో వేదమంత్రోచ్చారణల నడుమ, అగ్నిహోత్ర సుగంధ ధూపదీప నైవేద్యాలతో అమ్మవారి ప్రతిమకు విశేష పూజలు, అర్చనలు నిర్వహించి, జగన్మాత కటాక్షంతో ప్రజలకు ఐశ్వర్యం, ఆరోగ్యం, సుఖశాంతులు సిద్ధించాలని హృదయపూర్వకంగా ప్రార్థించారు. అమ్మవారి దివ్య అనుగ్రహంతో జగ్గయ్యపేట పట్టణం సర్వకాల సుభిక్షంగా, ధర్మమార్గంలో వెలుగొందాలని సంకల్పించారు.ఈ మహోత్సవంలో భక్తజనసమూహం అమ్మవారి నామస్మరణతో పరిసరాలను దివ్యమయంగా తీర్చిదిద్దగా, ఆలయ వాతావరణం భక్తిరసంతో పరిపూర్ణమైంది.

## జగ్గయ్యపేట రంగుల మండపం కు తరలి వెళ్లిన శ్రీ తిరుపతమ్మ సహా దేవాతమూర్తులు





**పెనుగంచిప్రోలు, జనవరి 6( వార్త ప్రభ)** పెనుగంచిప్రోలు శ్రీ తిరుపతమ్మ అమ్మ వారి విశ్రాంతి మండపం వద్ద నుండి సోమవారం రాత్రి లాటరిలో కలిసిన 11 యడ్ల బండ్లు విద్యుత్ కాంతులతో ఏర్పాటు చేసి పలు రకాల దేవతా వేషాధరణ లతో సంస్కృతి క కార్యక్ర మాలు చేస్తూ కొళాటాల బృందాలతో, బ్యాండ్ మేళాలతో ఊరేగింపుగా జగ్గయ్యపేట రంగుల మండపం కు అమ్మ వారు తరలి వేళారు.. మొదటి బండి పెద్దతిరుపతమ్మ అమ్మ వారి బోల్లేదునవ్య.. రెండువ బండి పేద గోపయ్య స్వామి వారు.. చుంచు. అఖిల్. మూడొవ బండివున్న ఊరు అంకమ్మ వారు కొత్త పల్లి. తులసి. నాలుగో వ బండి.చంద్రమ్మ అమ్మవారు వేమూరి. వెంకట నరసింహారావు. ఐ దోవ బండి మల్ల య్య స్వామి.పద్మాల లక్ష్మ. ఆరోవ బండి మద్ది రావమ్మ అమ్మ వారు.గూ డపాటి. మల్లిక.ఏడోవబండి.వినుకొండ అంకమ్మ. ఎనిమిదోవ బండి తిరుపతమ్మ అమ్మ వారు( ఉత్సవ మూర్తులు) పెనుగొండ నాగమణి, తోమిదోవ బండి గోపయ్య స్వామి ( ఉత్సవ మూర్తులు) దివ్వెల గణేష్ భారాద్వజ్, పదొవ బండి పెద్దమ్మ అమ్మ వారు లాహోరి య శోద. పద కొండొవ బండి గుర్రపు వాహనం.జాల వెంకటేశ్వర్లు. ఈ 11 మంది యడ్ల బండ్లు రైతు లు వీరి బండ్ల పై జగ్గయ్యపేట రంగుల మండపం కు తీసుకు వేళారు.. మధ్యలో భోజనాలు ఏర్పాటు చేసినట్లు ఆలయ కమిటీ ఛైర్మన్ చుంచు రమేష్. ఆలయ అధికారులు తెలిపారు. మంగళవారం ఉదయం కు మక్కపేట చేరు కుంటారు అన్ని మధ్యాహ్నం కు చిల్లకల్లు చేరు కుంటారు, జగ్గయ్యపేట రంగులు మండపం కు సాయంత్రం 6 గంటలకు అమ్మ వారి యడ్ల బండ్లు చేరుకుంటాయని ఛైర్మన్ చుంచు రమేష్ తెలిపారు...ఈ యడ్ల బండ్లు వెంట ఆలయ కమిటీ ఛైర్మన్ చుంచు రమేష్, ఈ ఓ. బి. మహేశ్వర రెడ్డి, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షలు చింతల సీతారామయ్య, గజ్జి కృష్ణ మూర్తి. నూతల పాటి చెన్న కేశవరావు, కాకాని బ్రాహ్మం. మాదినేని విక్రమ్. వెంకట్రావు, లగడపాటి ప్రవీణ్, పాలక వర్గ సభ్యులు,మరియు నందిగామ డివిజన్ ఏ సి పి తిలక్ జగ్గయ్యపేట సి ఐ వెంకటేశ్వరరావు పెనుగంచిప్రోలు, వత్స వాయి, చిల్లకల్లు, జగ్గయ్యపేట.. ఎస్ ఐ లు పోలీస్, రెవిన్యూ.దేవా దాయ ధర్మ దాయ, శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉలవపల్లి లో వన్ మంత్ - వన్ విలేజ్ - ఫోర్ విజిట్స్



**చేజర్ల జనవరి 06 (వార్తాప్రభ)** నాలుగవ పర్యటనను ఉలవపల్లి గ్రామం పంచాయితీ కార్యాలయంలో మజరా గ్రామం తిమ్మాయిపాలెం ఉలవపల్లి కి సంబంధించిన వన్ మంత్ వన్ వన్ విలేజ్ ఫోర్ విజిట్స్ కార్యక్రమంలో భాగంగా ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో చేజర్ల మండలం శ్రీయుత తహశీల్దారు ఆర్ మస్తానయ్య గ్రామాన్ని సందర్శించి ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఇదే గ్రామంలో నిర్వహించిన మూడు పర్యటనల సందర్భంగా స్వీకరించిన రెవెన్యూ సంబంధిత అర్జీలను పూర్తిగా పరిశీలించి సదరు సమస్యలను పరిష్కరించి వారికి పట్టాదారు పాసుపుస్తకాలు జారీ చేసి అందజేశామని తెలిపారు.పెండింగ్‌లో ఉన్న సమస్యలను వేగంగా పరిష్కరించడం ద్వారా ప్రజలకు తక్షణ ఉపశమనం కలిగించడమే ఈ కార్యక్రమం ముఖ్య లక్ష్యమని పేర్కొన్నారు.రెవెన్యూ శాఖ ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటుందని గ్రామస్థులు తమ సమస్యలను భయపడకుండా నేరుగా అధికారులకు తెలియజేయవచ్చని హామీ ఇచ్చారు.ప్రజల సమస్యలకు శాశ్వత పరిష్కారం అందించే దిశగా ప్రభుత్వం కట్టుబడి ఉందని "వన్ మంత్ ఉ వన్ విలేజ్ ఉ ఫోర్ విజిట్సు వంటి కార్యక్రమాలు ప్రజలకు మరింత చేరువయ్యేలా రూపొందించబడ్డాయని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా రెవెన్యూ శాఖ పనితీరుపై ప్రజల్లో విశ్వాసం పెరుగుతోందని భవిష్యత్తులో కూడా ఇలాంటి ప్రజోపయోగ కార్యక్రమాలను కొనసాగిస్తామని ఆయన పేర్కొన్నారు.

## పల్లెల్లో ఆరోగ్య నిలయాలు... అందుబాటులో వైద్యసేవలు

### ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్



**ఇబ్రహీంపట్నం, జనవరి 06 (వార్తా ప్రభ ప్రతినిధి):**పల్లెల్లో ఆరోగ్య నిలయాల నిర్మాణంతో వైద్యసేవలు అందుబాటులోకి తేవడంతో పాటు ప్రజారోగ్య సంరక్షణకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ తెలిపారు. ఇబ్రహీంపట్నం మండలం దాములూరు గ్రామంలో రూ.36లక్షల 15వ ఆర్థికసంఘం నిధులతో గ్రామీణ ఆరోగ్య కేంద్ర భవనం (హెల్త్ సెంటర్) నిర్మాణానికి ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ మంగళవారం శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో హెల్త్ సెంటర్లు ప్రజలకు అందుబాటులో ఉంటాయన్నారు. సార్వత్రిక ఆరోగ్య సంరక్షణను సాధించడం, ఆరోగ్య సంరక్షణ వ్యవస్థను బలోపేతం చేయడమే ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాల ప్రధాన లక్ష్యమన్నారు. రూ.9.35 కోట్లతో నియోజకవర్గంలో 29 హెల్త్ సెంటర్ల నిర్మాణాలు చేపట్టినట్లు పేర్కొన్నారు. నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ సకాలంలో భవనం పూర్తి చేయాలని ఆదేశించారు. మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ), ఎన్డీఏ కూటమి నేతలు తదితరులు పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపిన 69 మంది వ్యక్తులకు జరిమానా విధించిన న్యాయస్థానం

**విజయవాడ పశ్చిమ జనవరి 6 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ నగరంలో రోడ్డు ప్రమాదాలను నివారించడానికి ఎన్.టి.ఆర్ జిల్లా పోలీసు కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు అదేశాల మేరకు ట్రాఫిక్ డి.సి.పి. శ్రీమతి షిరీన్ బేగం పర్యవేక్షణలో నగరంలో వివిధ ప్రదేశాలలో మద్యం సేవించి వాహనములు నడిపే చోదకులపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరిగినది. ఈ నేపథ్యంలో మంగళవారం 2వ, 4వ ట్రాఫిక్ పోలీసులు మొత్తం 69 కేసులలో మద్యం సేవించి వాహనములు నడిపే చోదకులను ఆరవ ఆడిషనల్ జ్యూడిషల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్ట్ లో ప్రవేశపెట్టగా, న్యాయమూర్తి జి.లెనిన్ బాబు మొత్తం 69 మందిలో 6 మందికి ఒకొక్కరికి రూ.15,000/- చొప్పున రూ.90,000/- మిగిలిన 63 మందికి ఒకొక్కరికి .10,000/- చొప్పున రూ.6,30,000/- మొత్తం రూ.7,20,000/- జరిమానా విధించడం జరిగింది.ప్రతి రోజు ప్రత్యేక డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమాలు నిర్వహించి పట్టుబడిన వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుంది. కాబట్టి వాహన చోదకులు ట్రాఫిక్ నియమ నిబంధనలు, మోటార్ వాహన చట్టాలను పాటిస్తూ సురక్షతంగా ప్రయాణం చేయాలని పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు తెలియజేశారు.

## మహిళా సాధికారతే లక్ష్యం.

### - ఎన్ ఎస్ ఎస్ ఆధ్వర్యములో మహిళా సదస్సు
### - ఐదవ రోజు కు ఎన్ ఎస్ ఎస్ శిబిరం




**మచిలీపట్నం జనవరి 06 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మహిళలు ఆర్థికంగా, సామాజికంగా వృద్ధి సాధించిన రోజు నిజమైన సాధికారిత వచ్చినట్లు అని హ్యుమానిటీ ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకురాలు నూర్జహాన్ బేగం అన్నారు. కృష్ణా విశ్వవిద్యాలయం ఎన్ ఎస్ ఎస్ యూనిట్ - 1 ఆధ్వర్యములో బందరు కోట లో నిర్వహిస్తున్న శిబిరం ఐదవ రోజు కు చేరుకుంది. మంగళవారం ఉదయం మహిళా సాధికారిత సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో పాల్గొన్న నూర్జహాన్ బేగం మాట్లాడుతూ డ్వాక్రా సంఘాల లో పొదుపు చేయడమే కాకుండా వ్యక్తిగతంగా కూడా ఆర్థిక స్వావలంబన సాధించేలా మహిళలు ముందడుగు వేయాలన్నారు. ఒక లక్ష్యన్ని నిర్దేశించుకుని దానిని సాధించేందుకు కష్టించాలన్నారు. తదుపరి మధ్యాహ్నం బ్యాంకింగ్ రంగం పై విశాఖ కో ఆపరేటివ్ బ్యాంక్ వారి ఆధ్వర్యములో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రామ్ అధికారిణి డా. సల్మా, విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీ శ్రీనివాస ఎడ్యుకేషన్ సొసైటీ ద్వారా 125 మందికి చీరలు పంపిణీ



**ఎన్టీఆర్ జిల్లా, రెడ్డిగూడెం జనవరి 6(వార్తాప్రభ ప్రతినిధి ):**రెడ్డిగూడెం మండలం, రెడ్డిగూడెం గ్రామంలో గల ఫ్రెండ్స్ సర్వీస్ సొసైటీ డే కేర్ సెంటర్ నందు విస్సన్నపేట శ్రీ శ్రీనివాస ఎడ్యుకేషన్ సొసైటీ ద్వారా శ్రీ శ్రీ విద్యా సంస్థల ఆధ్వర్యంలో 125 మంది నిరుపేదలైన వృద్ధులు, వితంతువులకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రీ శ్రీ విద్యా సంస్థల డైరెక్టర్ డాక్టర్ భీమిరెడ్డి రాజేశ్వరరెడ్డి మాట్లాడుతూ పేదలైన వారికి ఇలా నూతన వస్త్రాలు పంపిణీ చేయడం ఆనందంగా ఉందని అన్నారు. శ్రీ శ్రీ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ మద్దిరెడ్డి పూర్ణ చంద్రారెడ్డి మాట్లాడుతూ తమ సంస్థ ద్వారా పేదలైన వారికి అతి తక్కువ ఫీజులతో నాణ్యమైన విద్యను అందించడమే కాకుండా ప్రతి సంవత్సరం ఇలా పేదలైన వారికి తమ వంతు సేవలు అందిస్తున్నామని తెలిపారు. ఈ నూతన సంవత్సరంలో అందరికీ శుభం కలగాలని అన్నారు. అనంతరం చీరలు పంపిణీ చేశారు. కొంత మందికి ఇంటికి వెళ్లి చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ సర్వీస్ సొసైటీ స్వచ్ఛంద సేవా సంస్థల అధ్యక్షుడు చాట్ల విజయకుమార్, కార్యదర్శి సిహెచ్ హన్న, గౌరవ సలహాదారుడు ప్రత్తిపాటి పాల్ఇమ్మానుయేలు తదితరులు పాల్గొన్నారు.

## అన్న క్యాంటీన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య



**జగ్గయ్యపేట జనవరి 6 (వార్తప్రభ)**రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో పేదలకు నాణ్యమైన ఆహారం అందించాలనే ఉద్దేశంతో నిర్వహిస్తున్న అన్న క్యాంటీన్లలో ఆహార సరఫరా పరిస్థితులపై అవగాహన పొందేందుకు జగ్గయ్యపేట పట్టణం కమల సెంటర్ వద్ద ఉన్న అన్న క్యాంటీన్‌ను శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య మంగళవారం నాడు ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా క్యాంటీన్‌లో భోజనం చేస్తున్న వారితో మాట్లాడి, ఆహారం నాణ్యత, రుచి, శుభ్రతపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. దీనికి స్పందించిన లబ్ధిదారులు అందరూ కూడా భోజనం చాలా రుచిగా, శుభ్రంగా అందిస్తున్నారని, తాము పూర్తిగా సంతృప్తి చెందుతున్నామని తెలియజేశారు.దీనిపై ఎమ్మెల్యే మాట్లాడుతూ, పేదలకు భరోసా కలిగించే విధంగా అన్న క్యాంటీన్లను నడపడం రాష్ట్ర ప్రభుత్వ సంకల్పమని, ఇలాంటి సేవల్లో ప్రజలు కూడా భాగస్వాములై, ప్రభుత్వం చేస్తున్న సంక్షమ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ఈ సేవలు నిరంతరం ఇలాగే కొనసాగాలని ఆకాంక్షించారు.

## రైతులు తప్పనిసరిగా సాగు పంట నమోదు చేసుకోవాలి



**చేజర్ల జనవరి 06 (వార్తాప్రభ)** చేజర్ల మండలంలోని యనమదల మరియు కోటితీర్థం రైతు సేవా కేంద్రం నందు మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి హిమబిందు మాట్లాడుతూ రైతులందరూ వరి నారుమడిలో జింకు లోపం ఉన్నట్లయితే చిలెట్ జింకు 12 శాతం స్ప్రేయార్ చేసుకోవాలని తెలిపారు అదేవిధంగా రైతులు అందరూ ఏపిఎఫ్ఆర్ పోర్టల్ రిజిస్టర్ కానీ వాళ్ళ పేర్లు రైతు సేవా కేంద్రం వారిగా వచ్చి ఉన్నాయి.వాళ్ళు వెంటనే ఆ రైతు సేవ కేంద్రంలో ఏపిఎఫ్ఆర్ పోర్టల్ నందు రిజిస్ట్రేషన్ చేసుకోవాలి అలానే ప్రతి రైతు సాగుచేసిన ప్రతి పంటను పంట నమోదు చేసుకోవాలని తెలియజేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో ఏఈఓ ఎల్.సుజాత విఏలు రూప,హాసన్ కుమార్ మరియు రైతులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో క్రికెట్ ను మరింతగా అభివృద్ధి చేయటమే ఏసీఏ ధ్యేయం

● రూరల్ టాలెంట్ సెర్చ్ పేరుతో 82 రూరల్ నియోజకవర్గాల్లో కోచింగ్ క్యాంప్స్ ● ఏసీఏ అధ్యక్షుడు,ఎంపీ కేశినేని శివనాథ్, సెక్రటరీ, రాజ్యసభ ఎంపీ సానా సతీష్ బాబు వెల్లడి ● ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ అడ్మినిస్ట్రేషన్ కార్యాలయం ప్రారంభోత్సవం ప్రారంభించిన ఏసీఏ అధ్యక్షుడు,ఎంపీ కేశినేని శివనాథ్, సెక్రటరీ సానా సతీష్ ● స్పోర్ట్స్ సెంటర్ గా మంగళగిరి క్రికెట్ స్టేడియం ● రాబోయే ఏపీఎల్ సీజన్ లో వైజాగ్, మంగళగిరి, మూలపాడు, కడప స్టేడియాల్లో మ్యాచులుఅమరావతి సెకండ్ ఫేజ్ లో స్పోర్ట్స్ సీటి కి స్థలం ....మూడేళ్లలో స్టేడియం నిర్మాణం





**విజయవాడ పశ్చిజనవరి 6 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఆంధ్రప్రదేశ్ లో వైజాగ్, మంగళగిరి, మూలపాడు, కడప క్రికెట్ స్టేడియాలను మ్యాచులు జరిగే విధంగా మౌలిక వసతుల కల్పనతో పాటు అభివృద్ధి చేయటమే ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ ప్రధాన ధ్యేయమని...ఆ విధంగా ముందుసాగుతున్నట్లు ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు, విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ తెలిపారు. పటమట, ఎన్టీఆర్ సర్కిల్, కృష్ణవేణి స్కూల్ రోడ్ లో నూతన నిర్మించిన ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ అడ్మినిస్ట్రేషన్ కార్యాలయం ప్రారంభోత్సవ కార్యక్రమం మంగళవారం అత్యంత ఘనంగా జరిగింది. ముఖ్యఅతిథి గా హాజరైన ఏసీఏ ప్రెసిడెంట్ కేశినేని శివనాథ్ ఏసీఏ అడ్మినిస్ట్రేషన్ కార్యాలయాన్ని సెక్రటరీ సానా సతీష్ బాబు తో కలిసి ప్రారంభించారు. అనంతరం సెక్రటరీ సానా సతీష్ బాబు, వైస్ ప్రెసిడెంట్ నరసింహారావు, జాయింట్ సెక్రటరీ విజయ్ కుమార్, ట్రెజరర్ దండమూడి శ్రీనివాసరావు , కౌన్సిలర్ దంతు గౌరు విష్ణు తేజ లతో పాటు కలిసి ఏసీఏ ప్రెసిడెంట్ కేశినేని శివనాథ్ పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఏసీఏ ప్రెసిడెంట్ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ ఏసీఏ కు వైజాగ్ లో గేమ్ డెవలప్ మెంట్ కార్యాలయం , విజయవాడలో అడ్మినిస్ట్రేషన్ కార్యాలయం వుంటుందని తెలిపారు. రెండు కార్యాలయాల ద్వారా ఏసీఏ కార్యకలాపాలు నిర్వహిస్తోందన్నారు. ఈ ఏడాదిన్నర కాలంలో సెక్రటరీ సానా సతీష్ సహకారంతో బిసిసిఐ నుంచి రాష్ట్రంలో ఎప్పుడు రానీ విధంగా అంతర్జాతీయ మ్యాచులు రావటం జరిగిందన్నారు. గత పదేళ్ల కాలంలో వైజాగ్ కు ఎన్ని అంతర్జాతీయ మ్యాచులు జరిగాయో...దానికి రెండింతలు మ్యాచులు ఈ ఏడాదిన్నర కాలంలో తీసుకురావటం జరిగిందన్నారు. ఏసీఏ బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి రాష్ట్రంలో అన్ని ప్రాంతాల్లో క్రికెట్ గేమ్ డెవలప్ మెంట్ కోసం కృషి చేస్తున్నట్లు తెలిపారు. ముందుగా వైజాగ్ క్రికెట్ స్టేడియంలో డ్రెస్సింగ్ రూమ్, రెస్ట్ రూమ్స్, బాక్స్ లు ఆధునీకరణ చేయటం జరిగిందన్నారు. మీడియా బాక్స్ ఆధునీకరణ పనులు కూడా నెల రోజుల్లో పూర్తి చేస్తామన్నారు. బి గ్రౌండ్ ను కూడా ఎ గ్రౌండ్ కు సమానంగా తయారు చేయటం జరిగిందని, వైజాగ్ స్టేడియంలో ప్రేక్షకులు కూర్చునే కుర్చీలు మార్చనున్నట్లు తెలిపారు. విశాఖ స్టేడియానికి అన్ని వసతులు కల్పించనున్నట్లు చెప్పారు. గత ఏడాది వుమెన్స్ వరల్డ్ కప్ ప్రిపరేషన్ మ్యాచులు ఇరవై రోజుల పాటు విశాఖ స్టేడియంలో జరిగాయని, ఆ సమయంలో మంత్రి నారా లోకేష్ ఇండియా వుమెన్స్ తో మాట్లాడి వారి ఇబ్బందులను తెలుసుకుని వారిని ఉత్తేపర్చారు. మంత్రి నారా లోకేష్ ఎంకరేజ్ చేసిన ఇండియా టీమ్ విశ్వవిజేతగా నిలవటం ఎంతో ఆనందం కలిగించిందన్నారు. ప్రపంచంలోనే ఎక్కడలేని విధంగా వైజాగ్ స్టేడియంలోనే ఇద్దరు మహిళల క్రికెటర్ల పేర్లు పెట్టడం జరిగిందని, మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో వుమెన్ క్రికెట్ అకాడమీ ప్రారంభించబోతున్నట్లు ప్రకటించారు. మంగళగిరి క్రికెట్ స్టేడియాన్ని స్పోర్ట్స్ సెంటర్ గా తయారు చేసేందుకు టెండర్లు పిలవటం జరిగిందన్నారు. ఈ స్పోర్ట్స్ సెంటర్ కింద 50 రూమ్స్ నిర్మించి మ్యాచులు జరిగే విధంగా ఆదునీకరించి అందుబాటులోకి తీసుకురాబోతున్నట్లు తెలిపారు. బెంగుళూర్ లో బిసిసిఐ సెంట్రాఫ్ ఎక్సలెన్స్ ఏ విధంగా పెట్టిందో అదే విధంగా మూలపాడు స్టేడియం లో అకాడమీ ఫర్ క్రికెట్ ప్రారంభించబోతున్నట్లు వివరించారు. అక్కడ 50 రూమ్ లు నిర్మించి అక్కడే ప్లేయర్స్ శిక్షణ పొందే విధంగా స్టేడియాన్ని అభివృద్ధి చేసేందుకు..టెండర్లు పిలవటం జరిగిందన్నారు. కడప స్టేడియం లో క్రికెట్ మ్యాచ్ లు నిర్వహించటానికి కావాల్సిన రూమ్ లు లేవని, అందుకే మౌలిక వసతులు ఏర్పాటు అభివృద్ధి పనులు ప్రారంభించటం జరిగిందన్నారు. ప్రస్తుతం స్టేడియంలో 30 రూమ్ లు వుండగా, మరో 50 నుంచి 70 రూములు వచ్చే విధంగా స్టేడియాన్ని తయారు చేయబోతున్నట్లు పేర్కొన్నారు. రాబోయే ఏపీఎల్ మ్యాచ్ లు వైజాగ్, మంగళగిరి, మూలపాడు, కడపలో నిర్వహించేందుకు స్టేడియాలను తయారు చేస్తున్నట్లు వివరించారు. రూరల్ టాలెంట్ సెర్చ్ రాష్ట్రంలో రూరల్ ప్రాంతంలో వున్న ప్రతిభ గల క్రికెటర్స్ వెలుగులోకి తీసుకువచ్చేందుకు 82 రూరల్ నియోజకవర్గాల్లో రెండు రోజుల పాటు ప్రత్యేక క్యాంప్ లు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఎంపిక చేసిన 82 నియోజకవర్గాల్లో ఈ క్యాంప్ నిర్వహించి బ్యాటర్స్, బౌలింగ్ , ఫీల్డర్స్ ను ఎంపిక చేయటం జరుగుతోందన్నారు. ఈ క్యాంప్ లో ఎంపికైన వారికి సమ్మర్ లో 3 నెలల పాటు కోచింగ్ ఇవ్వనున్నట్లు చెప్పారు.. రూరల్ ప్రాంతాల్లో వున్న ప్రతిభను వెలుగులోకి తీసుకువచ్చేందుకు ఈ ప్రయత్నం చేస్తున్నామని, రూరల్ అండ్ క్లీన్ క్రికెట్ పై దృష్టి పెట్టినట్లు తెలిపారు. క్రికెట్ తో పాటు ఇతర క్రీడలకు కూడా ఏసీఏ మద్దుతగా నిలుస్తుందన్నారు. అలాగే ప్రకృతి విపత్తు సమయాల్లో ప్రజలకు అండగా నిలబడుతోందని, విజయవాడ వరదల సమయంలో సీఎం చంద్రబాబు నాయుడు సీఎం రిలీఫ్ ఫండ్ కింద కోటీ రూపాయాలు ఇవ్వటం జరిగిందన్నారు. అలాగే ఇంటర్నేషనల్ మ్యాచ్ లో బాగా రాణించిన ఆంధ్ర క్రికెటర్లు నితీష్ రెడ్డి, శ్రీ చరణి లకు నగదు ప్రోత్సాహక బహుమతులు అందించినట్లు తెలిపారు. ఇండియా వుమెన్స్ బ్లైండ్ క్రికెట్ టీమ్ కి రూ.15 లక్షలు అందించామన్నారు. స్పోర్ట్స్ సిటీలోనే క్రికెట్ స్టేడియం వుండాలనేది ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆలోచన...ఆ విధంగా అమరావతి సెకండ్ ఫేజ్ లో స్పోర్ట్స్ సీటి కి స్థలం కేటాయింపు జరుగుతుందని, మూడేళ్లలో స్టేడియం నిర్మాణం పూర్తి అవుతుందని తెలిపారు. అనంతరం ఏసీఏ సెక్రటరీ సానా సతీష్ మాట్లాడుతూ ఏసీఏ ప్రెసిడెంట్ కేశినేని శివనాథ్ ఆధ్వర్యంలో ఏడాదిన్నర కాలంలో క్రికెట్ లో నూతన ఒరవడి తీసుకువచ్చేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. క్రికెట్ ప్లేయర్స్ ను ప్రోత్సహించాలనే ఉద్దేశ్యంతో విదేశీ కోచ్ గ్యారీ స్టీడ్ ను నియమించటం జరిగిందన్నారు. ఇండియా లో మొదటిసారిగా ఏసీఏ మాత్రమే విదేశీ కోచ్ తో క్రికెట్ ప్లేయర్స్ శిక్షణ ఇప్పిస్తుందన్నారు.అలాగే మాజీ మహిళ క్రికెట్ కెప్టెన్ మిథాలి రాజ్ ఉమెన్ టీమ్ మెంటర్ గా నియమించటం జరిగిందని, వీళ్లు వచ్చిన తర్వాత ఈ ఏడాదిలో వుమెన్, మెన్స్ క్రికెట్ లో మంచి ఫలితాలు వచ్చాయన్నారు. రంజీ ట్రోఫీలో ఆడిన అన్ని మ్యాచ్ లో ముందు వున్నట్లు తెలిపారు. ఇది హైయెస్ట్ సక్సెస్ రేట్...ముస్తాక్ అలీలో నెంబర్ త్రీ పోజిషన్ లో వుండగా, అండర్ 19 నాకౌట్ , వుమెన్స్ అండర్ 19 ఫైనల్స్ కి వెళ్ళినట్లు చెప్పారు. రాజకీయ ఒత్తిళ్లు ఎన్ని వున్నా.. పారదర్శకత్వంగా ముందుకు వెళుతున్నట్లు తెలిపారు. అండర్ 14 విభాగంలో రాష్ట్ర వ్యాప్తంగా టాలెంట్ హంట్ ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. అండర్ 14 సెలక్షన్స్ లో సెలెక్ట్ కానీ క్రికెట్ ప్లేయర్స్ కు, రూరల్ ప్రాంతాల్లో ప్రతిభ గల వాళ్లను గుర్తించి అవకాశం కల్పించేందుకు ఈ హంట్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## సీఎం ప్రజావాణిలో 545 దరఖాస్తులు



**హైదరాబాద్, జనవరి 06 :(వార్తా ప్రభ ప్రతినిధి):** మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్ లో మంగళవారం నిర్వహించిన సీఎం ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 545 దరఖాస్తులు అందాయి. పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖకు సంబంధించి 135, రెవెన్యూ శాఖకు సంబంధించి 36, విద్యుత్ శాఖకు 27, ఇందిరమ్మ ఇండ్ల కోసం 268, ప్రవాసి ప్రజావాణికి 01 దరఖాస్తులు వచ్చాయి. ఇతర శాఖలకు సంబంధించి 78 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు. సీఎం ప్రజావాణి ఇంచార్జ్, రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జీ. చిన్నారెడ్డి, స్టేట్ నోడల్ అధికారి దివ్య దేవరాజన్ దరఖాస్తులు స్వీకరించి ప్రజల సమస్యలు విని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి పలు సమస్యలను పరిష్కరించారు.

## నూజివీడు ఎక్సైజ్ శాఖ పరిధిలో అవగాహనా కార్యక్రమం



**నూజివీడు:జనవరి 06 :(వార్తా ప్రభ ప్రతినిధి)** సంక్రాంతి పండుగ సందర్భంగా నూజివీడు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో, ఏలూరు జిల్లా డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ప్రొహిబిషన్ ఒ ఎక్సైజ్ బి. శ్రీలత, ఏలూరు జిల్లా అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ ప్రొహిబిషన్ ఒ ఎక్సైజ్ నాగ ప్రభు కుమార్, ఏలూరు జిల్లా డిస్ట్రిక్ట్ ప్రొహిబిషన్ ఒ ఎక్సైజ్ ఆఫీసర్ అవులయ్య ఆదేశాల మేరకు, నాటు సారా రహిత ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన నవోదయంఒ2.0 కార్యక్రమంలో భాగంగా చర్యలు చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా నూజివీడు ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని పాత నేరస్తులు 5 మందిని నూజివీడు తహసిల్దార్ (మండల కార్యనిర్వాహక మేజిస్ట్రేట్) ఎదుట హాజరు పరచి బైండ్ ఓవర్ చేయడం జరిగింది.ఈ సందర్భంగా మండల కార్యనిర్వాహక మేజిస్ట్రేట్ గారు, ఈ బైండ్ ఓవర్ ఒక సంవత్సరం కాల పరిమితి కలిగి ఉంటుందని, ఈ కాల వ్యవధిలో మరల ఎక్సైజ్ నేరాలకు పాల్పడితే సంబంధిత వ్యక్తుల నుండి రూ.1,00,000/- (లక్ష రూపాయలు) జరిమానా విధించబడుతుందని మరియు ప్రభుత్వ పథకాలు కూడా రద్దు చేయబడతాయని పాత నేరస్తులను కఠినంగా హెచ్చరించారు. మాటూరి దత్త ప్రకాష్, దేవరకొండ కోటమ్మ, అజ్మీర విజయ్, కొనకళ్ళ కోటేశ్వర రావు, లావురి వెంకట శ్రీనివాస రావు లను బెల్లం అమ్మినా, రవాణా చేసినా, నాటు సారా తయారు చేసినా, అమ్మినా కఠిన చర్యలు తప్పవని సీఐ మస్తానయ్య హెచ్చరించారు.నూజివీడు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని ఆగిరిపల్లి నూజివీడు ముసునూరు చాట్రాయి మండలంలో బెల్ట్ షాపులు నిర్వహించే వారి పైన నాటు సారాయి తయారుచేసిన అమ్మిన కలిగి ఉన్న నేరమని నాటు సారా తయారీకి ఉపయోగించే బెల్లం సప్లై చేసే వ్యాపారుల పైన మరియు నాటు సారా తయారీ ఉపయోగించే బెల్లపు ఊట కలిగి ఉన్న భూ యజమానుల పైన కూడా కేసులు నమోదు చేస్తామని ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ హెచ్చరించారు.

## ఆవకాయ్ ఉత్సవాల్లో పర్యాటకులకే పెద్దపీట..

**- భద్రత విషయంలో రాజీపడే ప్రసక్తే లేదు - ప్రతి సెక్టార్‌కూ ప్రత్యేక అధికారుల బృందం - నిబద్ధతతో విధులు నిర్వర్తించి ఉత్సవాలను విజయవంతం చేద్దాం- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, సీపీ ఎస్వీ రాజశేఖరబాబు**





**విజయవాడ, జనవరి 06 :(వార్తా ప్రభ ప్రతినిధి):** ఈ నెల 8వ తేదీ నుంచి 10వ తేదీ వరకు మూడు రోజుల పాటు ఆవకాయ్.. సినిమా, సంస్కృతి, సాహిత్యాల అమరావతోత్సవం జరగనుందని, ఈ ఉత్సవాల్లో పర్యాటకులకే పెద్దపీట ఉంటుందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, సీపీ ఎస్వీ రాజశేఖరబాబు అన్నారు.మంగళవారం విజయవాడలోని తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రంలో కలెక్టర్ లక్ష్మీశ.. సీపీ ఎస్వీ రాజశేఖరబాబు, జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, ఏపీటీఏ డిప్యూటీ సీఈవో ఎ.శ్రీనివాస్, టీమ్‌వర్క్ (సెలబ్రేటింగ్ ది ఆర్ట్స్) సంస్థ ప్రతినిధి సయ్యద్ శామ్స్ తదితరులతో కలిసి ఆవకాయ్ అమరావతోత్సవానికి సంబంధించి సమన్వయ శాఖల అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. అధికారులు, సిబ్బంది క్షేత్రస్థాయిలో కార్యక్రమాల విజయవంతానికి తీసుకోవాల్సిన చర్యలను పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ జైపూర్ లిటరేచర్ ఫెస్టివల్ వంటి ప్రపంచ ప్రఖ్యాత ఉత్సవాల నిర్వహణలో విశేష అనుభవమున్న టీమ్‌వర్క్స్ సంస్థ భాగస్వామ్యంతో రాష్ట్ర ప్రభుత్వం అవకాయ్ ఉత్సవాలను అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. పున్నమిఘాట్‌తో పాటు భవానీ ద్వీపంలో సినిమా, సంస్కృతి, సాహిత్యాలకు సంబంధించి వినూత్న కార్యక్రమాలు జరగనున్నాయని తెలిపారు. వీటిని దృష్టిలో ఉంచుకొని 20 సెక్టార్లకు సంబంధించి ఒక్కో సెక్టార్‌కు జిల్లా అధికారితో పాటు రెవెన్యూ, పోలీస్, వీఎంసీలకు చెందిన అధికారులు, సిబ్బందితో బృందాలను ఏర్పాటు చేశామని.. ఎక్కడా ఎలాంటి పొరపాటుకు తావులేకుండా నిబద్ధతతో విధులు నిర్వర్తించి ఉత్సవాలను విజయవంతం చేయాలన్నారు. అగ్నిమాపక, విద్యుత్ శాఖలతో పాటు ఎస్‌డీఆర్ఎఫ్ అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. ఉత్సవాలకు ఉచితంగా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని.. వేదికల వద్ద కూడా స్పాట్ రిజిస్ట్రేషన్‌కు వీలుకల్పించినట్లు తెలిపారు. తాగునీరు, తాత్కాలిక మరుగుదొడ్లు, పారిశుద్ధం వంటి కనీస సౌకర్యాల కల్పనతో పాటు పర్యాటకుల భద్రత విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని కలెక్టర్ లక్ష్మీశ స్పష్టం చేశారు.సాంకేతికత సహాయంతో: సీపీ రాజశేఖరబాబుఆధునిక సాంకేతికత సహాయంతో ఇప్పటికే దసరా ఉత్సవాలతో పాటు భవానీ దీక్షల విరమణ వంటి కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించామని.. ఇదే స్ఫూర్తితో రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక ఆవకాయ్ ఉత్సవాల నిర్వహణకు పకడ్బందీ భద్రతా ఏర్పాట్లు చేశామని సీపీ ఎస్వీ రాజశేఖరబాబు అన్నారు. సీసీటీవీలు, డ్రోన్లు, కమాండ్ కంట్రోల్ రూమ్ సేవలను ఉపయోగించుకోవడం జరుగుతుందన్నారు. ఈ ఉత్సవాలు పర్యాటకులు మధురానుభూతులను సొంతం చేసుకునేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.ఏపీటీఏ డిప్యూటీ సీఈవో ఎ.శ్రీనివాస్ మాట్లాడుతూ భవానీ ద్వీపంలో ఉత్సవాల నిర్వహణకు తొమ్మిది బోట్లు, నాలుగు జెట్టీలను సిద్ధం చేసినట్లు తెలిపారు. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరక్కుండా ప్రణాళికాయుత ఏర్పాట్లు చేసినట్లు వివరించారు.సమావేశంలో విజయవాడ ఆర్‌డీవో కావూరి చైతన్య, జిల్లా టూరిజం అధికారి ఎ.శిల్ప, ఏడీసీ డా. డి.చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ పోలీసుల టాక్టికల్ ఆర్బానిజం స్పెషల్ డ్రైవ్

**ట్రాఫిక్ సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కసరత్తులు**






**విజయవాడ పశ్చిమ జనవరి 6 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని ట్రాఫిక్ సమస్యల పరిష్కారం కోసం ట్రాఫిక్ పోలీసులు నిరంతరం కసరత్తులు చేస్తూనే ఉన్నారు. ఎన్టీఆర్ డిస్ట్రిక్ట్ పోలీస్ కమిషనర్ రాజశేఖర్ బాబు ఉత్తర్వుల ప్రకారం, ట్రాఫిక్ డిసిపి శ్రీమతి షేక్ పర్వీన్ బేగం సూచన మేరకు టాక్టకల్ అర్బనిజం స్పెషల్ డ్రైవ్ లో భాగంగా మంగళవారం కేఆర్ మార్కెట్ నుండి పంజా సెంటర్ వరకు రోడ్డుకి ఇరువైపులా ఆక్రమించి, పాదచారులకు, ట్రాఫిక్ కి అంతరాయం కలిగిస్తున్న వివిధ రకాల సైకిల్ షాపులు, పండ్ల దుకాణాలు, ట్రాక్టర్ స్పేర్ పార్ట్స్ షాపులు, ఇంటి దర్వాజా లకు సంబంధించిన షాపులు ఇతర షాపుల యొక్క సామానులను అడ్డు తొలిగింపు చర్యలు చేపట్టారు. అలాగే యజమానులకు రేపు పోలీస్ స్టేషన్లో మీటింగ్ కు హాజరు కావాలని నోటీసులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వన్ ట్రాఫిక్ ఏసిపి రామచంద్ర , వన్ ట్రాఫిక్ సెక్టర్ వన్ సిఐ ఉమామహేశ్వర , వన్ టౌన్ లాండ్ ఆర్డర్ సిఐ గుణ రామ్ , ట్రాఫిక్ ఎస్ ఐ ఓంకార్ , సిబ్బంది పాల్గొన్నారు. రెండవ టీం గా ట్రాఫిక్ పోలీసులు మరోవైపు పంజా సెంటర్ నుండి తారపేట, గణపతి రావు స్ట్రీట్ వైపు టూటౌన్ సీఐ కొండలరావు తో ట్రాఫిక్ ఏసిపి రామచంద్ర రావు ఉత్తర్వుల మేరకు వన్ ట్రాఫిక్, ఎస్ఐ శ్రీధర్ సిబ్బందితో ట్రాఫిక్ కి అంతరాయం కలిగిస్తున్న వివిధ రకాలైన వెల్డింగ్ షాపులు, వస్త్ర దుకాణాలు మరీ ముఖ్యంగా హోటల్స్ యజమానులకు రోడ్డును ఆక్రమించరాదని, ఇష్టానుసారం రోడ్డుపై వాహనాలు పార్కింగ్ చేయరాదని తెలిపి, ట్రాఫిక్ కి అంతరాయం కలిగిస్తున్న వివిధ రకాలైన 53 షాపులను గుర్తించి సదరు యజమానులకు నోటీసులు జారీ చేసి బుధవారం ఉదయం 10:30 గంటలకు వన్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ నందు నందు మీటింగ్ కు హాజరు కావాలని నోటీసు జారీ చేశారు.

## మైనర్ బాలికపై అత్యాచారం కేసులో నింధితునికి 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష

**జరిమానా విధించిన పోక్సో కోర్ట్ జడ్జ్ శ్రీమతి వేల్పుల భవాని.**

**విజయవాడ పశ్చిమ జనవరి 6 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ అజిత్ సింగ్ నగర్ పోలీసు స్టేషన్ పరిదిలోని వాంబే కాలనీ ఏరియాలో నివశిస్తున్న ఫిర్యాదికి ఇద్దరు కుమార్తెలని, చిన్న కుమార్తె (8 సం.)ను ఫిర్యాది అమ్మ వాళ్ళతో కలిసి ఉంటునట్లు, ఆ ఇంటిపక్కన నివశిస్తున్న రావూరి వేంకటేశ్వర రావు (50 ) అనే వ్యక్తి మే31 2019 తేదీ రాత్రి సమయంలో బాలికతో అసభ్యంగా ప్రవర్తించినట్లు, సదరు ఘటనపై గొడవ జరిగినట్లు చెప్పగా, ఈ క్రమంలో ఫిర్యాదికి గతంలో సదరు బాలిక ఇబ్బంది పడిన విషయం గుర్తుకు వచ్చి బాలికను విచారించగా గత కొద్ది రోజులుగా సదరు బాలికను వేంకటేశ్వర రావు పలుమార్లు అత్యాచారం చేసినట్లు, ఎవరికైనా చెపితే చంపుతాను అని బెదిరించినట్లు తెలియజేయగా ఆ ఘటనపై విచారించి తగు చర్య తీసుకోవాలని ఇచ్చిన ఫిర్యాదుపై అజిత్ సింగ్ నగర్ పోలీసు స్టేషన్ ఇన్స్పెక్టర్ బొంతు శ్రీనివాస్ క్రైమ్ నెంబర్ 184/2019 యూ/ఎస్ 376(2)(1) ,(ఎన్)ఐ పి సీ మరియు సెక్షన్ 6 ఆఫ్ పోక్సో యాక్ట్ గా కేసు నమోదు చేశారు. అప్పటి నార్త్ ఏ.సి.పి.లు కె.రమేష్ బాబు , ఎస్.కె.షర్ఫుద్దీన్ కేసు ధర్యాప్తులో బాగంగా ఆధారాలు సేకరించిన అనంతరం జూన్ 1 2019 తేదీన అజిత్ సింగ్ నగర్ పోలీసు స్టేషన్ వాంబే కాలనీ ఏరియాకు చెందిన రావూరి వేంకటేశ్వర రావు (50)ను అదుపులోనికి తీసుకుని అరెస్టు చేసి కోర్ట్ లో హాజరుపరచడం జరిగింది. అనంతరం చార్జ్ షీట్ ఫైల్ చేసినారు.విచారణ అనంతరం పైన తెలిపిన నిందితుడిపై నేరం ఋజువైనందున మంగళవారం తేదీన విజయవాడ పోక్సో కోర్టు జడ్జి శ్రీమతి వేల్పుల భవానీ ముద్దాయి రావూరి వేంకటేశ్వర రావు (56 )కు 20 సంవత్సరాలు కఠిన కారాగార శిక్ష మరియు రూ 15,000/- జరిమాన విధించడం జరిగింది. అదేవిధంగా బాధిత బాలికకు 5 లక్షల రూపాయలు నష్ట పరిహారం కింద అందేలా చూడాలని డిస్ట్రిక్ట్ లీగల్ సెల్ ఆధారిటీ వారిని ఆదేశించడం జరిగింది.ఈ కేసులో ప్రాసిక్యూషన్ తరుపున స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ గద్దం రాజేశ్వరరావు, శ్రీమతి వి.కృష్ణవేణి, ప్రస్తుత నార్త్ ఏ.సి.పి. డాక్టర్ కె.స్రవంతి రాయ్, అజిత్ సింగ్ నగర్ ఇన్స్పెక్టర్ వేంకటేశ్వర , సి.యమ్.ఎస్. ఇనస్పెక్టర్ జగదీశ్వరరావు , సి.ఎమ్.యస్. సిబ్బంది పర్యవేక్షణలో మొత్తం 12 మంది సాక్షలను విచారించడం జరిగింది.

## ప్రతి విద్యార్థిని తనకు గల రక్షణ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

**- మహిళా పోలీస్ స్టేషన్ సిఐ.**



**మచిలీపట్నం జనవరి 06 :(వార్తా ప్రభ ప్రతినిధి)** సమాజంలో మహిళలు, బాలికలపై జరుగుతున్న నేరాల నుంచి తమను తాము ఎలా రక్షించుకోవాలో ప్రతి విద్యార్థిని తెలుసుకోవాల్సిన అవసరం ఉందని మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ వాసా వెంకటేశ్వరరావు అన్నారు. ఈ సందర్భంగా మచిలీపట్నంలోని లేడీ యాంప్టిల్ కళాశాలలో మహిళా పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఐ , పోలీసు అధికారులు పాల్గొని విద్యార్థినిలకు మహిళా రక్షణ చట్టాలు, బాల్యవివాహాల వల్ల కలిగే దుష్పరిణామాలు, సైబర్ నేరాల నుంచి ఎలా రక్షించుకోవాలి, అత్యవసర పరిస్థితుల్లో తీసుకోవాల్సిన చర్యలపై విపులంగా అవగాహన కల్పించారు. ప్రత్యేకంగా సోషల్ మీడియా వినియోగంలో అప్రమత్తంగా ఉండాలని, అపరిచితుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, మెసేజ్‌లు, లింక్‌లకు స్పందించవద్దని సూచించారు. అలాగే ఆత్మరక్షణకు సంబంధించిన ప్రాథమిక సెల్ఫ్ డిఫెన్స్ పద్ధతులను నేర్చుకోవడం ద్వారా విద్యార్థినిలు తమ భద్రతను మరింత మెరుగుపరుచుకోవచ్చని వివరించారు.ఎలాంటి సమస్య ఎదురైనా భయపడకుండా వెంటనే పోలీసులను సంప్రదించాలని, మహిళా హెల్ప్‌లైన్ నంబర్లు 181, 112లను వినియోగించు కోవాలని తెలిపారు.ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థినిలలో చట్టపరమైన అవగాహన పెరిగిందని, తమ భద్రత పట్ల మరింత జాగ్రత్తగా ఉండాలనే భావన ఏర్పడిందని కళాశాల యాజమాన్యం పేర్కొంది.

## పరిశ్రమలను నిర్మించడానికి అనువైన వాతావరణం కల్పించాలి

**-జిల్లా కలెక్టరు డీకే బాలాజీ.**



**మచిలీపట్నం జనవరి 06 :(వార్తా ప్రభ ప్రతినిధి)** జిల్లాలో విరివిగా పరిశ్రమలు నెలకొల్పుటకు అడ్డుగా ఉన్న సమస్యలన్నిటిని వేగంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. మంగళవారం మధ్యాహ్నం జిల్లా కలెక్టర్ నగరంలోని వారి చాంబర్లో వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించి జిల్లాలో పారిశ్రామిక యూనిట్ల పురోగతి, పారిశ్రామికవేత్తల సమస్యల పరిష్కారంపై సమీక్షించారు. గత డిసెంబర్ 30 వ తేదీన పారిశ్రామికవేత్తలతో నిర్వహించిన సమావేశంలో అందిన అన్ని సమస్యలపై జిల్లా కలెక్టర్ చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పరిశ్రమలు నెలకొల్పుటలో ఉన్న అడ్డంకులను వెంటనే తొలగించి వేగవంతంగా వాణిజ్యం (స్పీడ్ అప్ డూయింగ్ బిజినెస్) జరిగేలా చూడాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశించారన్నారు ఇందులో భాగంగా జిల్లాలో మంజూరైన 377 పరిశ్రమలను సత్వరమే ఏర్పాటు చేయుటకు 20 మంది జిల్లా అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమించామన్నారు. వారిలో ఒక్కొక్కరికి 20 మంది పారిశ్రామిక వేత్తలను కేటాయించడం జరిగిందన్నారు.ప్రత్యేక అధికారులు ప్రతి పారిశ్రామికవేత్తను నేరుగా సంప్రదించి వారికి ఎదురవుతున్న సమస్యలను సానుకూలంగా పరిష్కరించేందుకు ప్రత్యేక చొరవ చూపాలన్నారు. పరిశ్రమలకు కేటాయించిన భూములకు సంబంధించి సరిహద్దు సమస్యలు లేకుండా యుద్ధ ప్రాతిపదికన కొలతలు కొలిచి సరిహద్దులు నిర్ధారించాలని, ఇందుకోసం అవసరమైన సర్వేయర్లను ఆర్డిఓ కేటాయించాలన్నారు. అలాగే విద్యుత్ సరఫరా, బ్యాంకు రుణాలు తదితర అంశాలపై కూడా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఈ సమావేశంలో ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ కే బాబ్జి, జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ ఆర్ వెంకటరావు, ఎల్డీఎం రవీంద్రారెడ్డి, ప్రత్యేక అధికారులు, తదితర అధికారులు నేరుగా పాల్గొనగా గుడివాడ ఆర్డీవో జి బాలసుబ్రమణ్యం వర్చువల్ గా పాల్గొన్నారు.

# గోపికా గీతం

**(తిరుప్పావై) ధనుర్మాస స్నాన, వ్రత సంకీర్తనం**

**పాశురాం - 22**



అంగణ్ మా ఇలత్తరశర్,
అభిమాన బంగమాయ్ వందు నిన్ పళ్ళిక్కట్టిల్కీళే,
శంగమిరుప్పార్ పోల్ వందు తలైప్పెయ్దోం,
కింకిణి వాయ్చ్చెయ్ద తామరై ప్పూప్పోలే,
శెంగణ్ శిఱుచ్చిఱిదే యెమ్మేల్ విళియావో,
తింగళుమాదిత్తియను మెళుందాఱ్పోల్,
అంగణిరండుంకొండు ఎంగళ్ మేల్ నోక్కుదియేల్,
ఎంగళ్ మేల్ శాపమిళిందేలోరెంబావాయ్

**వివరణ:** అభిమాన భంగం – సింహావలోకనం

ఈ పాశురంలో గొల్లభామలు శ్రీకృష్ణుని కటాక్ష వీక్షణాల కోసం (చల్లని చూపు కోసం) పరితపిస్తూ వేడుకుంటున్నారు.

**1. రాజుల వలె శరణాగతి:** ఓ యాదవరత్నమా! ఈ విశాలమైన భూమండలాన్ని పాలించే చక్రవర్తులు, తమ రాజ్యాలను, ःనేనుః అనే అహంకారాన్ని (అభిమానాన్ని) కోల్పోయి, వేరే గతి లేక నీ మంచం కోళ్ళ కింద గుంపుగా వచ్చి పడి ఉన్నట్లుగా... మేము కూడా మా అహంకారాన్ని వదిలి నీ పాదాల చెంతకు చేరాము.

**2. కింకిణీలు పలికే కన్నులు:** సగము వికసించిన తామర పువ్వుల వంటి నీ ఎర్రని కన్నులను, చిన్నగా, మెల్లగా మాపై తెరిచి చూడవా? ఆ చూపులు మాకు కింకిణీలు (చిరు గంటలు) చేసే మంగళ ధ్వని వలె ఉన్నాయి.

**3. సూర్య చంద్రుల వంటి చూపులు:** చంద్రుడు మరియు సూర్యుడు ఒకేసారి ఉదయించినట్లుగా, నీ రెండు విశాలమైన నేత్రాలతో మాపై ఒక్కసారి దృష్టి సారించు. ఓ స్వామీ! నీ చల్లని చూపు మాపై పడితే చాలు... ఈ గోకులంలోని మా కష్టాలన్నీ, మాపై ఉన్న శాపాలన్నీ (పాపాలన్నీ) పటాపంచలైపోతాయి.

సందేశం – కటాక్షం యొక్క మహిమ

ఈ పాశురం భగవంతుని చూపు (కృప) ఎంత శక్తివంతమైనదో తెలియజేస్తుంది.

**అహంకార నాశనం:** రాజులైనా సరే, భగవంతుని ముందు తమ అహంకారాన్ని వదలాల్సిందే. అభిమానం నశిస్తేనే ఆ పరమాత్మ దరి చేరుతుంది.

**చల్లని చూపు:** భగవంతుని ఒక కన్ను సూర్యుని వలె అజ్ఞానాన్ని పోగొడితే, మరొక కన్ను చంద్రుని వలె తాపాన్ని చల్లార్చుతుంది.

**పాప విముక్తి:** మనం ఎన్ని పాపాలు చేసినా, ఆ స్వామి ఒక్కసారి కరుణతో మన వంక చూస్తే చాలు, సమస్త దోషాలు నశించిపోతాయి.

**భక్తుల పిలుపు:** ఓ యాదవరత్నమా! నీ దివ్య కటాక్షం కోసం మేము వేచి ఉన్నాము. నీ చల్లని చూపులతో ఈ గోకులం అంతా పావనమయ్యేలా మమ్మల్ని ఆశీర్వదించు. మా శాపాలను తొలగించి, నీ సేవలో తరించే భాగ్యాన్ని ప్రసాదించు.

// ఆండాళ్ తిరువడిగలే శరణం//

**–రచయిత: వై.ఎస్. యాదవ్,**
**చైర్మన్, జై యాదవ్ జై మాధవ్ ట్రస్ట్.**

## అందుల అక్షర శిల్పి లూయిస్ బ్రెయిన్లీ వర్ధంతి...




**కృత్తివెన్ను,జనవరి 6 (వార్తాప్రభ) :** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పల్లె పాలెం నందు అంధుల అక్షరశిల్పి లూయీ బ్రెయిలీ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు టి వి వి ప్రసాదు పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కొప్పినీడి సూర్య ప్రకాష్ మాట్లాడుతూ లూయిస్ బ్రెయిలీ 1809 జనవరి 4 న ఫ్రాన్స్ లో జన్మించారని,చిన్నతనంలోనే ప్రమాదవశాత్తు చూపును కోల్పోయాడని,4వ ఏటనే పూర్తిగా అందుడయ్యాడని అన్నారు.తన అద్భుతమైన మేధస్సుతో దృష్టి లోపం ఉన్నవారికోసం బ్రెయిలీ లిపి అనే 6 చుక్కల సులభమైన స్పర్శజ్ఞాన పద్ధతిని కనిపెట్టడం ద్వారా అంధులు సైతం ఇతర వ్యక్తులతో సమానంగా విద్యను అభ్యసించి,జ్ఞానాన్ని సంపాదించుకునే అవకాశం కల్పించిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. ఈ కృషిలో భాగంగా ఆయన పద్ద శ్రమవల్ల క్షయ వ్యాధికి గురి అయ్యి1852 జనవరి 6 న మరణించారని సూర్య ప్రకాష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు యేసు పాదం, విజయ్ కుమార్, మురళీ కృష్ణ, ప్రభ, రేఖ, దుర్గా జ్యోతి మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## మల్లపరాజగూడెం గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం...




**కృత్తివెన్ను,జనవరి 6 (వార్తాప్రభ) :** బంటుమిల్లి మండలం మలపరాజు గూడెం గ్రామంలో బంటుమిల్లి వ్యవసాయ అధికారుల ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రైతుల మినుము క్షేత్రాల్లో కలుపు యాజమాన్యం మరియు చీడపీడల యాజమాన్యం గురించి తెలియజేశారు. రైతు కాట్రగడ్డ సుబ్బారావు వరి పంటలో ఎకరాకు పంట కాలం మొత్తంలో 45 కేజీలు యూరియానే వాడడం వలన పంట పడిపోకుండా చీడపేడలు తక్కువగా ఆశించాయి అని రైతులతో తన అనుభవాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు బంటుమిల్లి ఎన్ రమాదేవి , మండల వ్యవసాయ అధికారి బంటుమిల్లి టి అజయ్, వి ఏ ఏ దుర్గా మౌనిక లతో పాటు గ్రామ రైతులు గుండాబత్తుల రామకృష్ణ, పుప్పాల శ్రీరామ్మూర్తి పుప్పాల రామకృష్ణ, నాగేశ్వరరావు, దూసనపూడి నాగేశ్వరరావు తదితర రైతులుపాల్గొన్నారు.

# కూటమి పాలన.. అభివృద్ధిలో దూసుకుపోతోన్న గుడివాడ

**● రూ॥ 23లక్షలతో అభివృద్ధి చేసిన రైతు బజార్‌ను పున:ప్రారంభించిన ఎమ్మెల్యే రాము..**



**గుడివాడ,జనవరి 6 (వార్తాప్రభ) :** కూటమి ప్రభుత్వ 18 నెలల పాలనలో గుడివాడ ప్రజలు అభివృద్ధిని చూస్తున్నారని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. ప్రాధాన్యత ప్రకారం ఒక్కొక్కటిగా సమస్యలను పరిష్కరిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. రూ.23 లక్షల నిధులతో అభివృద్ధి పనులు పూర్తి చేసుకున్న.. గుడివాడ రైతు బజార్ ను ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పునర్ ప్రారంభించి, కూటమి నేతలతో కలిసి శిలాఫలకం ఆవిష్కరించారు. అనంతరం రైతు బజార్ లోని దుకాణాల వద్దకు వెళ్లి రైతులతో, ఎమ్మెల్యే రాము ముఖాముఖిగా మాట్లాడారు. సమస్యలు ఉంటే నేరుగా తన దృష్టికి తీసుకురావాలని సూచించిన ఎమ్మెల్యే, రైతు బజార్లో శుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో భాగంగా జరిగిన సభలో ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా రైతు బజార్ వ్యవస్థను ప్రవేశపెట్టిందన్నారు. గత వైసిపి ప్రభుత్వం సర్వ వ్యవస్థలతో పాటు, రైతు బజార్లను కూడా నాశనం చేసిందన్నారు. గుడివాడ రైతు బజార్ అయితే మరి దుర్భర స్థితిలోకి జారుకుందని, చిన్నపాటి వర్షానికి ఇక్కడ పరిస్థితులు అధ్వాన్నంగా ఉండేవన్నారు. అస్తవ్యస్తంగా ఉన్న రైతు బజార్ పరిస్థితుల కారణంగా రైతులు, కొనుగోలుదారుల కష్టాలు వర్ణనాతీతామని ఎమ్మెల్యే రాము అన్నారు. కూటమి ప్రభుత్వ పాలనలో సమస్యలను పరిష్కరించడంలో భాగంగా, రైతు బజార్ లో అభివృద్ధి పనులు పూర్తి చేసినట్లు ఎమ్మెల్యే రాము తెలిపారు. అభివృద్ధి చేసుకున్న రైతు బజార్ పరిసరాలు, పరిశుభ్రంగా ఉండేలా రైతులందరూ భాగస్వామ్యులు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ చాట్రగడ్డ రవికుమార్, జనసేన ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్, గుడివాడ టిడిపి అధ్యక్షుడు దింట్యాల రాంబాబు, రూరల్ మండలం అధ్యక్షుడు వాసే మురళి, జనసేన పట్టణ అధ్యక్షుడు మజ్జి శ్రీనివాస్, సీనియర్ టిడిపి నాయకులు పీన్నమనేని బాబ్జి, డాక్టర్ గోర్జి సత్యనారాయణ, పంద్రాజు సాంబయ్య, కంచర్ల సుధాకర్, కొడాలి రామరాజు, బిజెపి నాయకులు సూరే గాంధీ, అంగడాల సతీష్ లు రైతు బజార్ ఈవో అమీర్, మార్కెటింగ్ ఏడి నిత్యానందం, మార్కెటింగ్ డిఈ బి ఎస్ ఆర్ కే ప్రసాద్.. టిడిపి నాయకులు చేకూరు జగన్ మోహన్ రావు, గుత్తా చంటి, సయ్యద్ జబీన్, ముళ్ళపూడి రమేష్ చౌదరి, గోకవరపు సునీల్, సింగవరపు ప్రభాకర్, మెరుగుమల బ్రహ్మయ్య, అల్లాడ శ్రీనివాస్, నేరుసు కాశి, మరీదు రోహిణి, సిరిపురపు తులసీరాణి, యార్లగడ్డ సుధారాణి, కొల్లు రమ్య, మాదాల సునీత, జయశ్రీ, మెటరా, గొర్ల శ్రీలక్ష్మ, లోయ విజయ్, బొంబాయి శ్రీను, రెడ్డి షణ్ముఖ, దేవాది నాగేశ్వరరావు, పొట్లూరి కృష్ణారావు, షేక్ జానీ, రెడ్డి అప్పారావు, పైడిముక్కల వంశీ, పలువురు రైతులు పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

# గుడివాడ లో పర్యటించిన జిల్లా వైద్య అధికారి యుగంధర్

**-స్క్రబ్ టైఫస్ తో మృతి చెందిన.. బాధిత కుటుంబంతో మాట్లాడిన డిఎంహెచ్వో**



**గుడివాడ,జనవరి 6 (వార్తాప్రభ) :** పట్టణంలో కృష్ణా జిల్లా హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యుగంధర్ మంగళవారం ఉదయం పర్యటించారు. బేతవోలులో స్క్రబ్ టైఫస్ పాజిటివ్ తో మృతి చెందిన వృద్ధురాలి ఇంటి పరిసర ప్రాంతాలను పరిశీలించారు. మృతి చెందిన బాధిత కుటుంబ సభ్యులతో డీఎంహెచ్వో యుగంధర్ మాట్లాడారు. అనంతరం కైకాల కళామందిర్ ప్రాంగణంలో ఆశ, హెల్త్ వర్కర్లతో సమావేశమై స్క్రిప్ టైఫస్ నియంత్రణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా యుగంధర్ మాట్లాడుతూ స్క్రబ్ టైఫస్ సోకే సమయానికి వృద్ధురాలికి పచ్చకామెర్లు కావడంతో మరణించడం జరిగిందన్నారు. వృద్ధురాలి ఇంటి పరిసర ప్రాంతాలలో అపరిశుభ్ర వాతావరణం గమనించడం జరిగిందని, ప్రజలు పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని యుగంధర్ సూచించారు. స్క్రబ్ టైఫస్ పూర్తి నియంత్రణలో ఉందని ఆందోళన చంద్రవసరం లేదని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పిపి యూనిట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సురేష్, పి హెచ్ సి వైద్య అధికారి డాక్టర్ శ్వేత మరియు పిహెచ్.సి ఉద్యోగులు పాల్గొన్నారు.

# 'పల్లె పండుగ 2.0'తో గ్రామాల్లో సుపరిపాలన : ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

**● రూరల్ మండలం సిపూడిలో రూ.50 లక్షలతో రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే..**

**చిన ఎరుకపాడులో రైతులకు పట్టాదార్ పాస్ పుస్తకాలు పంపిణీ..**





**గుడివాడ,జనవరి 6 (వార్తాప్రభ) :** గ్రామాల అభివృద్ధికి బాటలు వేస్తూ.. 'పల్లె పండుగ 2.0' తో గ్రామ గ్రామాన సుపరిపాలన అందిస్తున్నామని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. గుడివాడ రూరల్ మండలం సిపూడి గ్రామంలో పల్లె పండుగ 2.0లో భాగంగా రూ.50 లక్షల నిధులతో గ్రామంలోని బీటీ రోడ్ అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే వెనిగండ్ల రాము భూమి పూజ నిర్వహించి శంకుస్థాపన చేశారు. అనంతరం కూటమి నాయకులతో కలిసి రైతాంగానికి ప్రభుత్వం నూతనంగా మంజూరు చేసిన పట్టాదార్ పాసు పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ పల్లె పండగ 2.0 ద్వారా గుడివాడ నియోజకవర్గంలోని ప్రతి పల్లెలో అభివృద్ధి కార్యక్రమాలు చేసినట్లు చెప్పారు. ప్రతి పల్లెకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే ధ్యేయంగా మన కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో ముందడుగు వేస్తోందన్నారు. ఆర్థిక సమస్యలు ఎదురైనా వెనకడుగు వేయకుండా ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయడమే లక్ష్యంగా సీఎం చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతుందని ఎమ్మెల్యే వెనిగండ్ల రామ పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో ఏపీ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, గుడివాడ జనసేన ఇన్చార్జి బూర్రగడ్డ శ్రీకాంత్, మార్కెట్ యార్డ్ చైర్మన్ చాట్రగడ్డ రవికుమార్, మండల టిడిపి అధ్యక్షుడు వాసే మురళి, టిడిపి నాయకులు చేకూరు జగన్మోహన్రావు, గొరిపర్తి సుబ్బారావు, కొడాలి రామరాజు, రేమల్లి రజనీకాంత్, నిమ్మగడ్డ సత్యసాయి, గోవాడ శివ, నిరంజన్, గ్రామ నాయకులు వసంతరావు, నేలపల్లి పులిరాజు, నాగేశ్వరరావు, కొల్లూరు సాంబశివరావు, దానబోయిన సుబ్రమణ్యం, సాయన గోపాలకృష్ణ, నేలపాల శేషుబాబు, కొల్లూరు శ్రీనివాసరావు, పాండురంగారావు, కుసునూరి ఏసుబాబు, రుద్రపాటి విజయ్ కుమార్, పనుకుమాటి శివరామకృష్ణ, చెప్పుట వెంకన్న, జనార్దన్ రావు, శ్రీనివాసరావు, ఎంపిడిఓ విష్ణు ప్రసాద్, పిఆర్ ఏ.ఈ. సూరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

**చిన ఎరుకపాడులో పట్టాదార్ పాస్ పుస్తకాలు పంపిణీ..**

గుడివాడ మండలం చిన ఎరుకపాడు గ్రామంలో రీ సర్వే గ్రామసభ కార్యక్రమాన్ని సోమవారం సాయంత్రం నిర్వహించారు. ఈ సందర్భంగా భూమి యజమాన్యపు హక్కు మరియు పట్టాదారు పాసుపుస్తకాల ఎమ్మెల్యే రాము రైతులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ చాట్రగడ్డ రవికుమార్, మండల టిడిపి అధ్యక్షుడు వాసే మురళి, కూటమి నాయకులు చేకూరు జగన్మోహన్రావు, గుత్తా చంటి, కొడాలి రామరాజు, కర్రే వెంకటగిరి, గోరిపర్తి సుబ్బారావు, సూరపనేని చినబాబు, వీరవరపు వంశీకృష్ణ, ఇంటూరి గజేంద్ర, తోట సురేష్, కైలే రంజిత్ కుమార్, రేమల్లె రజనీకాంత్, వరీ నాగరాజు, జీ.సురేష్, కోరాకుల నాగరాజు, శాస్త్రి, మసిముక్కు గోపాలకృష్ణ, టిడిపి నవీన్, గ్రామ నాయకులు గ్రామ పార్టీ ప్రెసిడెంట్ మరీదు విజయేంద్ర బాబు, కనకదుర్గయ్య, సురగని సూరిబాబు, భూపతి బోడి బాబు తదితరులు పాల్గొన్నారు.

# పొలం పిలుస్తోంది కార్యక్రమంలో రైతులకు సూచనలు సలహాలు అందించిన వ్యవసాయాధికారి



**హనుమాన్ జంక్షన్,జనవరి 6 (వార్తాప్రభ) :** పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా మంగళవారం బాపులపాడు మండల వ్యవసాయాధికారి బత్తిన రంగనాథ్ బాబు కానుమోలు, ఆరుగోలను గ్రామాల్లోని మినుము, పెసర పంటలను పరిశీలించారు. పంటలో వచ్చే తెగులు పురుగుల గురించి రైతులకు వివరించారు. వాటిని ఎలా నివారించుకోవాలో తెలియజేశారు. పంట తొలిదశలో ఉంది కావున మీరు అవసరమేర మాత్రమే పెట్టాలని అలా కాకుండా నీరు అధికంగా పెట్టటం వలన కాండంలో గజ్జి తెగులు ఉందని గమనించారు. కావున రైతులు కాండం గజ్జి నివారణకు ట్రైకోడేర్మా విరిడి ని మొక్క మొదలు తడిచేవిధంగా లీటరు నీటికి 5 గ్రాముల చొప్పున కలిపి వేరు తడిచేవిడంగా పిచికారి చేయాలని సూచించారు. లేదా మెటాలెక్సీ మరియు రేడోమిల్ గోల్డ్ ఎకరానికి 400 గ్రాములు, వేపనూనె 500 ఎం ఎల్ కలిపి పిచ్చికారీ చేయాలని రైతులకు సూచనలు సలహాలు అందించారు.



గుడివాడ –ఆటోనగర్‌లో బ్యాటరీ వర్కర్‌గా పనిచేస్తున్న టిడ్కో కాలనీకి చెందిన మహ్మమద్ యూసుఫ్ అలియాస్ మగ్బుల్‌కు ఇటీవల ప్రమాదంలో కాలికి ఇన్‌ఫెక్షన్ అయ్యింది. ఈ నేపథ్యంలో ది గుడివాడ ఇండస్ట్రియల్ అండ్ ఆటోమొబైల్ ఆటోనగర్ కమిటీ ఆధ్వర్యంలో కార్మికుడు మగ్బుల్‌కు రూ.10వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ గౌరవాధ్యక్షులు తమ్మిశెట్టి లక్ష్మణరావు అధ్యక్షులు అబ్దుల్ హమీద్ ప్రధాన కార్యదర్శి అబ్దుల్ కుద్దుస్ తదితరులు పాల్గొన్నారు.

**–గుడివాడ,జనవరి 6 (వార్తాప్రభ) :**

# ఘనంగా లయన్స్ ప్రగతి వ్యవస్థాపక దినోత్సవం

**గుడివాడ,జనవరి 6 (వార్తాప్రభ) :** స్థానిక సత్యనారాయణపురంలోని ఉపద్రష్ట ఫంక్షన్ హాల్‌లో లయన్స్ క్లబ్ గుడివాడ ప్రగతి 28వ ఆవిర్భావదినోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ప్రగతి నేతలు మాట్లాడుతూ క్లబ్ యొక్క విశిష్ట ప్రాముఖ్యతను తెలియజేశారు. అనంతరం లయన్స్ క్లబ్ ప్రగతికి సేవలు అందించిన పూర్వధ్యక్షులను ఘనంగా దుశ్శాలువతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మాదల సురేష్, క్లబ్ నేతలు డా॥ మన్నెం భవాని శంకర్, మామిళ్ళపల్లి చిన్న నారాయణరెడ్డి, డివి సత్యనారాయణ, చింతల ప్రసాద్, అట్లూరి శశి, రామధేని వేణుబాబు, నల్లారి శేషిగిరిరావు, పి.నాంచారయ్య, మహంకాళి వీరశేఖర్, వాసే మురళి, ఆర్.మురళీధర్, దొడ్డ పైడేశ్వరరావు, ఉపద్రష్ట రాంబాబు, సనకా సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీలక్ష్మి గణపతి హోమం

**-పూజాక్రతవులో పాల్గొన్న 120కు పైగా దంపతుల జంటలు..**



**గుడివాడ,జనవరి 6 (వార్తాప్రభ) :** స్థానిక మెయిన్ రోడ్డులోని శ్రీ విఘ్నేశ్వర దేవాలయంలో సంకటహర చతుర్దశి పర్వదినాన్ని పురస్కరించుకొని దేవస్థాన మండపంలో శ్రీ లక్ష్మ గణపతి హోమ పూజలు ఘనంగా జరిగాయి. 120కు పైగా దంపతుల జంటలు పీటలపై కూర్చొని పూజలు చేశారు. వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య, దేవస్థాన ధర్మకర్తల కమిటీ సభ్యులు భక్తులతో కలిసి హోమగుండంలో పూర్ణాహుతిని సమర్పించారు. లోక కళ్యాణార్థమై విశిష్టత కలిగిన శ్రీ సంకటహర చతుర్దశి పర్వదినాన్ని పురస్కరించుకొని దేవాలయంలో లక్ష్మ గణపతి హోమ పూజలు నిర్వహిస్తున్నామని దేవస్థానం ధర్మకర్తల కమిటీ చైర్మన్ శాయన రాజేష్ తెలిపారు. హోమ పూజల్లో శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థాన కమిటీ చైర్మన్ లింగం చిట్టిబాబు, మాజీ కౌన్సిలర్ పొట్లూరి కృష్ణారావు, దేవస్థానం ఈ.ఓ. యార్లగడ్డ వాసు, కమిటీ సభ్యులు లోయ వాసు, పంచుమర్తి శ్రీనివాసరావు, రమణమూర్తి, పోతురాజు, వీరమాచినేని శైలజ, విజయలక్ష్మ, శారద, దుర్గ భవాని, గణపతి శాస్త్రి, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# సహకార ఉద్యోగుల రిలే నిరాహార దీక్షలు



**గుడివాడ,జనవరి 6 (వార్తాప్రభ) :** సహకార బ్యాంకు ఉద్యోగుల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గుడివాడలో సహకార ఉద్యోగులు నిరసనలు చేపట్టారు. రైల్వే స్టేషన్ రోడ్డులోని కృష్ణాజిల్లా సహకార కేంద్ర బ్యాంకు వద్ద డిమాండ్లను పరిష్కరించాలని నినాదాలు చేస్తూ ఉద్యోగులు రిలే దీక్షల్లో కూర్చున్నారు. బ్రాంచ్ ల కంప్యూటరీకరణ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని ఉద్యోగుల సంఘ నాయకులు డిమాండ్ చేశారు. ఉద్యోగుల సమస్యలపై అధికారులు కనీసం స్పందించకపోవడం దారుణమని, ప్రభుత్వ తీరు మారకుంటే ఆమరణ నిరాహార దీక్ష చేపడతామని ఏపీ పిఎసిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు టిపిఎస్ హనుమంతరావు అన్నారు. ఈ కార్యక్రమంలో బిఎసిఎస్ కృష్ణాజిల్లా ఎంప్లాయిస్ ట్రెజరర్ నాగరాజు, కమిటీ మెంబర్ రమేష్ బాబు, గుడివాడ కన్వీనర్ సురేష్ బాబు మరియు జేఏసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్‌సీఎస్ & ఉపాధి నమోదు లపై అవగాహన తప్పనిసరి



**గుడివాడ,జనవరి 6 (వార్తాప్రభ) :** స్థానిక అక్కినేని నాగేశ్వర రావు కళాశాలలో జాతీయ కేరీర్ సేవలు & ఉపాధి నమోదు అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మోడల్ కెరియర్ సెంటర్ / జిల్లా ఉపాధి అధికారి వై. సత్య బ్రహ్మం, శాక జయరాజు –యంగ్ ప్రొఫెషనల్ హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఎన్‌సిఎస్ పోర్టల్ ద్వారా ఉపాధి నమోదు విధానం, ప్రభుత్వ ఆధ్వర్యంలో అమలవుతున్న ఉచిత స్కిల్ శిక్షణ కార్యక్రమాలు, భవిష్యత్ ఉద్యోగావకాశాలపై సమగ్ర అవగాహన కల్పించారు. స్కిల్ కాలేజ్ ద్వారా యువత నైపుణ్యాలను పెంపొందించుకొని ఉపాధి అవకాశాలు మెరుగుపరుచుకోవచ్చని వక్తలు తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమం విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా నిలిచిందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.జె.ఎస్. కుమార్ పేర్కొన్నారు. కళాశాల పాలక వర్గ ప్రెసిడెంట్ ఎల్.ఆర్.కె. ప్రసాద్, సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ కె.ఎస్.అప్పారావు, వైస్ ప్రిన్సిపాల్ శ్రీమతి బి.ఎస్.ఎస్.పద్మజ మరియు కెరీర్ గైడెన్స్ అండ్ ప్లేస్ మెంట్ సెల్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రాణా వెల్ఫేర్ ఆధ్వర్యంలో దుప్పట్ల పంపిణి కార్యక్రమం

**● రాణా వెల్ఫేర్ సేవలు అభినందనీయం:గరికిపాటి శివశంకర్ ఏపీ రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్**



**హనుమాన్ జంక్షన్, జనవరి 6 (వార్తాప్రభ) :** రాణా వెల్ఫేర్ సొసైటీ చేస్తున్న సేవ కార్యక్రమాలు అభినందనీయమని ఏపీ స్టేట్ రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ గరికిపాటి శివశంకర్ అన్నారు.బాపులపాడు మండలం,వీరవల్లి గ్రామ శివారు కాలువ గట్లు వెంబడి నివాసం ఉంటున్న నిరాశ్రీయులకు చలికాలం కావడంతో చలికి ఇబ్బంది పడుతున్నరు అని విషయం తెలుసుకున్న రాణా వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు సుంకర సాంబ శివ రాయల్ వారికీ దుప్పట్లు పంపిణి కార్యక్రమం చెపట్టారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రభుత్వ బాధ్యత రీత్యా ముఖ్య కార్యక్రమాలు ఉన్నప్పటికీ ఈ కార్యక్రమం లో పాల్గొని దుప్పట్లు పంపిణి చేసిన గరికిపాటి శివశంకర్ కు ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు. సాంబశివరావు తండ్రి సుంకర భాస్కరావు ప్రధమ వర్ధంతి సందర్భంగా ఈ సేవ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు రాణా వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు సుంకర సాంబ శివరాయల్ తెలిపారు.ఈ కార్యక్రమం లో గేదెల నాగరాజు, వీరవల్లి జనసేన పార్టీ గ్రామ అధ్యక్షులు కె. శ్రీనివాసరావు, జొన్న గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## మైలవరం యల్ బి ఆర్ సి ఈ లో.......
# సత్యనారాయణ రెడ్డి,తిమ్మారెడ్డి స్మారకార్థం శిలాఫలక ఆవిష్కరణ



**మైలవరం,జనవరి 6 (వార్తాప్రభ) :** స్థానిక లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజినీరింగ్ కళాశాల(యల్ బి ఆర్ సి ఈ) అభివృద్ధికి ఎనలేని సేవలందించిన మాజీ సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ దివంగత గోగులమూడి సత్యనారాయణ రెడ్డి, కాలేజ్ మాజీ డైరెక్టర్- ఇన్ఫ్రాస్ట్రక్చర్ దివంగత కుడుములు తిమ్మారెడ్డి స్మారకార్థం కాలేజ్ యాజమాన్యం ఆధ్వర్యంలో శిలాఫలక ఆవిష్కరణ కార్యక్రమం మంగళవారం ఘనంగా నిర్వహించారు. శిలాఫలకాలను యల్ బి ఆర్ సి ఈ మేనేజింగ్ ట్రస్టీ డా.లకిరెడ్డి హనిమి రెడ్డి, కళాశాల కో-ఫౌండర్ లకిరెడ్డి జయప్రకాశ్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించా రు. ఈ సందర్భంగా దివంగత గోగులమూడి సత్యనారాయణ రెడ్డి,దివంగత కుడుములు తిమ్మారెడ్డి ఇంజనీరింగ్ కాలేజ్ అభివృద్ధికి అందించిన విశిష్ట సేవలను స్మరించుకుంటూ నివాళులు అర్పించారు. శిలాఫలక ఆవిష్కరణ కార్యక్రమానికి సత్యనారాయణ రెడ్డి, తిమ్మారెడ్డి కుటుంబ సభ్యులను ఆహ్వానించి వారిని కాలేజ్ యాజమాన్యం ఘనంగా సత్కరించారు. అనంతరం గోగులమూడి సత్యనారాయణ రెడ్డి సేవలను స్మరిస్తూ వక్తలు ప్రసంగించారు. కళాశాల అభ్యున్నతికి ఆయన అహర్నిశలు కృషి చేశారని గోగులమూడి కుటుంబంతో లకిరెడ్డి కుటుంబాని కి ఉన్న ఆత్మీయ అనుబంధాన్ని గుర్తు చేసుకు న్నారు. రైతు బిడ్డగా, స్నేహశీలిగా, నిరంతర కృషీవలుడిగా,అలుపెరుగని శ్రామికుడి గా, కర్మయోగిగా గోగులమూడికి ప్రత్యేక గుర్తింపు ఉందని పేర్కొన్నారు. మైలవరం గ్రామానికి కీర్తి ప్రతిష్టలు తీసుకువచ్చిన లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజినీరింగ్ కళాశాల, డా. లకిరెడ్డి హనిమిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల, డా. లకిరెడ్డి హనిమిరెడ్డి ప్రభుత్వ హై స్కూల్, అలాగే ఇండోర్ స్టేడియం నిర్మాణాల్లో ఆయన చేసిన సేవలు అనితర సాధ్యమని కొనియాడారు.

**కుడుములు తిమ్మారెడ్డి సేవలు మరువలేనివి:-లకిరెడ్డి జయప్రకాశ్ రెడ్డి..**

దివంగత కుడుములు తిమ్మారెడ్డి లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలకు అందించిన సేవలు మరువరానివని కళాశాల కో-ఫౌండర్ లకిరెడ్డి జయప్రకాశ్ రెడ్డి అన్నారు. పరిపాలన, ఎలక్ట్రికల్, మౌలిక వసతుల అభివృద్ధి వంటి అనేక రంగాల్లో చురుకుగా పాల్గొని కళాశాల అభ్యున్నతికి ఎనలేని సేవలు అందించారని కొనియాడారు. ఆయనను ఎల్లప్పుడూ యల్ బి ఆర్ సి ఈ ఐరన్‌మ్యాన్ ‌గా గుర్తుంచుకుంటామని భావోద్వేగంతో ప్రసంగించారు. అలాగే యాజమాన్య సభ్యులు మాట్లాడుతూ ఈ శిలాఫలకాలు దివంగతుల సేవలకు చిరస్థాయి గుర్తులుగా నిలిచి, భవిష్యత్ తరాలకు ప్రేరణగా నిలుస్తాయన్నారు. అధ్యాపకులు మరియు సిబ్బంది కూడా తమ అనుభవాలను పంచుకున్నారు. ఇరు నాయకుల మార్గదర్శకత్వం, అంకితభావాన్ని వారు స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రెసిడెంట్ జి. శ్రీనివాస రెడ్డి , లకిరెడ్డి సిద్ధార్థ్ , గోగులమూడి సాంబశివారెడ్డి , డాక్టర్ కుడుముల విక్రమ్ రెడ్డి మరియు వారి కుటుంబ సభ్యులు లకిరెడ్డి విజయలక్ష్మి, కళాశాల ప్రిన్సిపాల్ డ్యా..అప్పారావు, వివిధ విభాగాధిపతులు, విద్యార్థులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

# ఆదిత్య డిగ్రీ కళాశాలలో మెడికవర్ హాస్పిటల్ వారిచే ఉచిత వైద్య శిబిరం

● ఆదిత్య విద్యాసంస్థల బస్సు డ్రైవర్లకు జరిగిన ఉచిత వైద్య శిబిరంలో ప్రసంగించిన ఆదిత్య విద్యాసంస్థల అధినేత ● అతివేగం వద్దు సమయపాలన పాటించండి- డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి

**కాకినాడ,జనవరి 6 (వార్తాప్రభ) :** స్థానిక ఆదిత్య డిగ్రీ, పీజీ కళాశాలల (స్వయం ప్రతిపత్తి) జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో కాకినాడ మెడికవర్ హాస్పిటల్ వారిచే ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించినట్లు ఆదిత్య డిగ్రీ, పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి ఈ వి ఎల్ నాయుడు తెలిపారు. ఆదిత్య విద్యాసంస్థలలో సేవలు అందిస్తున్న బస్ డ్రైవర్ల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలనే ఉద్దేశ్యంతో కాకినాడ మెడికవర్ హాస్పిటల్ వారిచే ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆదిత్య యూనివర్సిటీ ఛాన్సర్ మరియు ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి మాట్లాడుతూ విద్యారంగంలో డ్రైవర్ల యొక్క పాత్ర చాలా ముఖ్యమైనదని అన్నారు. డ్రైవర్లు వారి ఆరోగ్యాన్ని సంరక్షించుకుంటూనే తమ పిల్లల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ఉన్నత చదువులకు ప్రోత్సహించాలని అన్నారు. ఆదిత్య విద్యా సంస్థలో డ్రైవర్లకు ఇస్తున్న ప్రోత్సాహకాలను, చేస్తున్న సేవలు గురించి తెలిపారు. అతివేగం వద్దు సమయపాలన పాటించండి అని డ్రైవర్లకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి గౌరవ అతిథిగా విచ్చేసిన ఆదిత్య డిగ్రీ పీజీ కళాశాలల సెక్రటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణా రెడ్డి మాట్లాడుతూ డ్రైవర్లు తమ బస్సులో ప్రయాణిస్తున్న విద్యార్థుల పట్ల మంచి ప్రవర్తన కలిగి ఉండాలని, చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని అన్నారు. తమ కళాశాలలో మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించడానికి విచ్చేసిన మెడికవర్ హాస్పిటల్ బృందానికి ధన్యవాదాలు తెలిపారు. రవాణా శాఖ మేనేజర్ కృష్ణమూర్తి డ్రైవర్లు పాటించవలసిన నియమాలను వివరించారు. ఈ సందర్భంగా గత నెలలో శ్రీకిరణ్ ఐ హాస్పిటల్ వారిచే నిర్వహించిన కంటి వైద్య పరీక్షలలో కళ్ళజోళ్ళు అవసరమయ్యే 30 మంది డ్రైవర్లకు ముఖ్య అతిథి డాక్టర్ శేషారెడ్డి చేతుల మీదుగా కళ్ళజోళ్లను పంపిణీ చేశారు. తదుపరి సుదీర్ఘకాలంగా ఆదిత్య విద్యాసంస్థల రవాణా శాఖలో సేవలందిస్తున్న



డ్రైవర్లను సత్కరించి నగదు ప్రోత్సాహకాలను అందించారు. అనంతరం మెగా వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ శిబిరంలో కార్డియాలజిస్టు డాక్టర్ చెన్నకేశవరావు, జనరల్ ఫిజీషియన్ డాక్టర్ లక్ష్మణ్ రోహిత్ బిపి, బ్లడ్ షుగర్, ఈసీజీ, టు డి ఈకో వంటి పరీక్షలు నిర్వహించారు. డ్రైవర్లు, క్లీనర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఎన్ ఎస్ ఎస్ బృందాన్ని ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల సెక్రటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణా రెడ్డి, డైరెక్టర్ డాక్టర్ నాయుడు అభినందించారు. ఈ కార్యక్రమంలో మెడికవర్ హాస్పిటల్ ప్రోగ్రాం మేనేజర్ జి. శివప్రసాద్, కో-ఆర్డినేటర్ సూర్య భాస్కర్, ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కే కరుణ,వైస్ ప్రిన్సిపాల్స్ సత్యనారాయణ,జి. నాగ శ్రీకాంత్, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం అధికారులు టి తేజేశ్వరరావు,డి. అశ్విని,సురేఖ,ఫిజికల్ డైరెక్టర్ సత్యవతి, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ను విమర్శించే స్థాయి మొండితోక సోదరులిద్దరికీ లేదు

● మూడు రాజధానులకు మద్దతు పలికిన మిమ్మల్ని నియోజకవర్గ ప్రజలు ఎన్నటికీ నమ్మరు

● మండల దేశం పార్టీ అధ్యక్షులు వీరంకి వీరస్వామిన్

**నందిగామ,జనవరి 6 (వార్తాప్రభ) :** అధికారంలో ఉన్న ఐదు సంవత్సరాలు ప్రజల సంక్షమాన్ని పట్టించుకోని మొండితోక సోదరులు ఈనాడు ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక, కుసంస్కారంతో విమర్శిస్తున్నారని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వీరంకి వీరస్వామిన్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరులు సమావేశంలో మండల పార్టీ నాయకులతో కలిసి వీరంకి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వీరంకి వీరస్వామిన్ మాట్లాడుతూ అమరావతి రాజధానికే కట్టుబడి ఉంటామని శ్రీశైలం వరకు పాదయాత్ర చేసిన మాజీ ఎమ్మెల్యే మూడు రాజధానులకు మద్దతు పలికి నియోజకవర్గ గౌరవాన్ని తాకట్టు పెట్టిన విషయం ఇంకా నియోజకవర్గ ప్రజలు మరువలేదన్నారు. మిర్చి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయలేకపోయారు. సుబాబులకు గిట్టుబాటు కల్పించడంలో విఫలం చెందారు. వ్యవసాయ మార్కెట్లను నిర్వీర్యం చేసి నేడు నీతులు వల్లించటం మొండితోక సోదరులకే చెల్లిందని వీరంకి హేళన చేశారు. నిత్యం నియోజకవర్గ ప్రజలతో మమేకమై ప్రజా సంక్షమం కోసం, అభివృద్ధి కోసం కృషి చేస్తున్న మా నాయకురాలు తంగిరాల సౌమ్య గురించి మాట్లాడే అర్హత మీ సోదరులు



ఇద్దరిలో ఏ ఒక్కరికి లేదని గుర్తెరిగి మాట్లాడాలని ఈ సందర్భంగా వీరంకి వీరస్వామిన్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు నెలకొదిట్టి నాగేశ్వరరావు,ఇంటూరి సీతయ్య, సురేష్,ఉన్నాం అప్పారావు, జమ్మలమడుగు విష్ణు, చిరుమామిళ్ల కృష్ణ, కొల్లూరు నాగేశ్వరరావు, పంగులూరి నరసింహారావు,వడ్లమూడి చిన్న శ్రీనివాసరావు, బండారు రోశయ్య, నంబూరు లక్ష్మనారాయణ, పెసరమల్లి మరియదాసు, శేఖర్, పెమ్మసాని శ్రీనివాసరావు మరియు తదితర నాయకులు పాల్గొన్నారు.

## హెల్మెట్ ధరించకుండా ద్విచక్ర వాహనాలు నడప రాదు : సి.ఐ. మురళీకృష్ణ



**కంకిపాడు/ పెనమలూరు, జనవరి 6 (వార్తాప్రభ) :** పెనమలూరు నియోజకవర్గం, కంకిపాడు మండలం, గోసాల గ్రామం ప్రధాన రహదారి పై తనిఖీలు నిర్వహించారు. ఎక్కువగా హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనాలు నడిపే వారిని గుర్తించి వారికి సీఐ మురళీకృష్ణ కౌన్సిలింగ్ ఇచ్చారు. హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, హెల్మెట్ లేకుండా వాహనాన్ని నడప రాదని, ప్రమాద సమయంలో హెల్మెట్ మీ ప్రాణాలను కాపాడుతుంది అన్నారు. మీ కుటుంబ రోడ్డును పడకుండా కాపాడుతుందని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ సందీప్, అదనపు ఎస్.ఐ తాతాచార్యులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# అక్రిడిటేషన్ కమిటీ సభ్యునిగా అప్పాజీ



**అమలాపురం,జనవరి 6 (వార్తాప్రభ) :** డా. బి. ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ సభ్యునిగా చొల్లంగి అప్పాజీ నియమితులయ్యారు. ఆయ న్ను ఆంధ్రప్రదేశ్ మీడియా పెడరేషన్ ఈ నియామకానికి సిఫార్స్ చేసింది. అప్పాజీ గతః ః రెండు న్నర దశాబ్దాలుగా జర్నలీజం లో పనిచేస్తున్నారు. దీర్ఘకాలం పాటు ఆయన పలు పత్రికలు తోపాటు ఎలక్ట్రానిక్ మీడియా లోని పలు ఛానెల్స్ లో రిపోర్టర్గా పనిచేశారు. గత రెండేళ్లు గా సివిఆర్, బి. ఆర్. న్యూస్ ఛానల్లో గోదావరి జిల్లాల రీజినల్ కోర్డినేటర్ గా పనిచేస్తున్నారు. అప్పాజీ నియామకం తో అక్రిడేషన్ల విషయం లో తమకు న్యాయ్యం జరుగుతుందని కోనసీమ జిల్లాకు చెందిన జర్నలిస్ట్ లు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. అప్పాజీ నియామకం పట్ల యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఢిల్లీ బాబు రెడ్డి, నాయకులు చెల్లుబోయిన శ్రీనివాసరావు, బోళ్ల సతీష్ బాబు, సుధీర్, శ్రీను తదితరులు అప్పాజీకి శుభాకాంక్షలు తెలిపారు

# విధ్యార్ధి దశ నుండే రహదారి భద్రత నియమాలు తెలుసుకోవాలి



**నందిగామ,జనవరి 6 (వార్తాప్రభ) :** జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల సంధర్భంగా మంగళ వారం స్థానిక ప్రాంతీయ రవాణా శాఖ కార్యాలయములో రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సంధర్భంగా స్థానిక కాలేజీ విధ్యార్థులు మరియు ట్రయినెడ్ వాలంటీర్ లతో కలిసి ప్రాంతీయ రవాణా శాఖ అధికారి ఎం పద్మావతి వాక్ థాన్ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా యం.పద్మావతి మాట్లాడుతూ రోడ్డు భద్రతా నియమాలను పాటిస్తూ ప్రయాణం చేస్తే ఎలాంటి ప్రమాదాలకు తావుండదని ప్రతి ఒక్కరు రోడ్డు నియమ నిబంధనలను పాటించి తమ ప్రయాణాలను శుభప్రదం చేసుకోవాలని తెలిపారు. తదుపరి మోటార్ వాహన తనిఖీ అధికారిణి యం. పూర్ణిమ మాట్లాడుతూ మద్యం సేవించి వాహనములు నడపటం వలన కలిగే నష్టాలు,హెల్మెట్ ధరించి మోటార్ సైకిల్ నడపడము వలన కలిగే లాభాల గురించి, సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయకూడదని మరియు కారులో ప్రయాణము చేసేటప్పుడు తప్పనిసరిగా సీట్ బెల్ట్ ధరించాలని పేర్కొన్నారు. హెల్మెట్ సీటు బెల్ట్ లేకుండా మితిమీరిన వేగంతో, నిర్లక్ష్యంతో, అవగాహన రాహిత్యంతో వాహనాలు నడపడం ప్రమాదం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో నందిగామ ప్రాంతీయ రవాణా శాఖ పరిపాలన అధికారి బి ఎస్ కే ప్రభాకర లింగం, ఎయిచర్ మోటార్స్ రీజనల్ ట్రైనర్ ఆంధ్రప్రదేశ్ యన్ జగదీష్ , చైతన్య జూనియర్ మరియు డిగ్రీ కాలేజీ విధ్యార్థులు, పర్వతనేని సుభాష్ చంద్రబోస్, అన్నపూర్ణ డ్రైవింగ్ స్కూల్ ట్రాయినెడ్ వాలంటీర్లు , విధ్యార్థులు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ తెలుగు మహా సభల్లో విజయా డెయిరీ చైర్మన్ చలసాని ఆంజనేయులు కు దక్కిన అరుదైన గౌరవం



**హనుమాన్ జంక్షన్,జనవరి 6 (వార్తాప్రభ) :** గుంటూరు గత 3 రోజులుగా జరిగిన 3 వ ప్రపంచ తెలుగు మహా సభలు ముగింపు కార్యక్రమం లో కృష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు కు అరుదైన గౌరవం దక్కింది. ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, ఆంధ్రప్రదేశ్ హైకోర్ట్ న్యాయమూర్తి బి. కృష్ణ మోహన్ ,గాజువాక శాసనసభ్యులు , తెలుగు దేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు చైర్మన్ చలసాని ఆంజనేయులుని ఘనంగా సత్కరించారు.

## పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన మండల విద్యాశాఖాధికారి



**నూజివీడు,జనవరి 6 (వార్తాప్రభ) :** జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల అన్నవరంలో నూజివీడు మండల విద్యాశాఖాధికారి 2 జ మలయ్య ఆకస్మిక సందర్శన చేసి పదవత రగతి విద్యార్థినీ విద్యార్థులకు వంద రోజుల ప్రణాళిక మరియు రోజువారి సాయంత్రం స్నాక్స్ గూర్చి విద్యార్థులను అడిగి తెలుసు కొనటం జరిగినది. పరీక్షలు బాగా వ్రాయాలి అని, సమయపాలన చాలాముఖ్యమని తెలిపారు. ప్రతి రోజు ఉదయమే నిద్ర లేచి పఠనము చేయాలని, ఆహార నియమాలు పాటించాలని కోరారు. బాగా ఇష్టపడి చదవాలని అప్పుడే మీరు ఉన్నత స్థానాలకు వెళతారని తెలిపారు. వంద శాతము ఉత్తీర్ణత సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయని విజయకుమారి, ఉపాధ్యాయని జయకుమారి, ఫిజికల్ డైరక్టర్ రవీంద్ర పాల్గొన్నారు.

## పిఆర్సి కమిషన్ ఏర్పాటు చేయాలి - సోలా రాఘవ రాజు

● పిఆర్టియు నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



**జి.కొండూరు,జనవరి 6 (వార్తాప్రభ) :** రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పిఆర్సి కమిషన్ ఏర్పాటు చేయాలని,మధ్యంతర భృతి 30 శాతం ఇవ్వాలని పిఆర్టియు ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి సోలా రాఘవ రాజు విజ్ఞప్తి చేశారు. పిఆర్టియు జి.కొండూరు మండల శాఖ తరుపున స్థానిక విద్యాశాఖ అధికారి కార్యాలయం ఆవరణలో మండల విద్యాశాఖ అధికారులు 1, 2 పజ్జూరు వెంకట నరసింహా రావు, యమ్. వీరాస్వామి చేతులు మీదుగా పిఆర్టియు వాలు క్యాలెండర్, స్టికర్ క్యాలెండర్, డైరీలను మంగళవారం ఆవిష్కరించారు. అనంతరం రాఘవరాజు సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ప్రభుత్వం ఒక డీఏ విడుదల చేయ్యాలని, ఉపాధ్యాయులకు యాజూజూం భారం తగ్గించాలని మాయీ డిమాండ్లను ప్రభుత్వానికి తెలియజేయాలని మండల విద్యాశాఖ అధికారు లను కోరారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు జి.కొండూరు మండల శాఖ అధ్యక్షులు నెమలిపురి శ్రీనివాసరావు, మండల ప్రధాన కార్యదర్శి మెండు రాజ్యలక్ష్మ తదితరులు పాల్గొన్నారు.

## సహకార సంఘాల ఉద్యోగులు రిలే నిరాహార దీక్షలు

● న్యాయమైన డిమాండ్లు ప్రభుత్వం పరిష్కరించాలంటూ సిబ్బంది నినాదాలు



**మైలవరం,జనవరి 6 (వార్తాప్రభ) :** తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని కోరుతూ ది. వ్యవసాయ సహకార పరపతి సంఘాలలో పనిచేస్తున్న ఉద్యోగులు రిలే నిరాహార దీక్షలకు దిగారు. గత కొన్ని రోజులుగా ఉద్యోగులు తమ డిమాండ్లు పరిష్కరించాలని ఆందోళన చేస్తున్నప్పటికి ప్రభుత్వం స్పందించకపోవడంతో మంగళవారం వ్యవసాయ సహకార పరపతి సంఘం పీఏసీఎస్ ఎదుట మండలంలోని ఏడు సహకార సంఘాల ఉద్యోగులు రిలే నిరాహా దీక్షలు చేపట్టారు. ప్రభుత్వంపై ఎటువంటి భారం పడని, దీర్ఘకాలం గా పెండింగ్లో ఉన్న సమస్యలు పరిష్కరించాలం టూ ఉద్యోగులు నినాదాలు చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తమ డిమాండ్లను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. జనవరి 9వ తేదీ వరకు ఈ రిలే నిరాహార దీక్షలు కొనసాగుతా యని ప్రభుత్వం స్పందించకపోతే రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు అవసరమైతే రైతులతో కలసి తమ పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరిం చారు. రిలే నిరాహార దీక్షలలో మండలంలోని మైలవరం, వెల్వడం, తోలుకోడు, చంద్రాల, చంద్రగూడెం, పుల్లూరు, మొర్సుమిల్లి పీఏసీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

## 37వ జాతీయ రహదారి భద్రత మాస ఉత్సవాల్లో భాగంగా శిక్షణతో భద్రత - సాంకేతికత ద్వారా పరివర్తన అవగాహన కార్యక్రమం



**నూజివీడు,జనవరి 6 (వార్తాప్రభ) :** నూజివీడు ప్రాంతీయ రవాణా యూనిట్ కార్యాలయంలో 37వ జాతీయ రహదారి భద్రత మాస ఉత్సవాల్లో భాగంగా శిక్షణతో భద్రత - సాంకేతికత ద్వారా పరివం-ర్తన అనే స్లోగన్ తో కార్యక్రమం నిర్వహించారు. నూజివీడు ప్రాంతీయ రవాణా యూనిట్ కార్యాలయ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఎస్ బాలెందు శేఖర్, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ టీ వీ కృష్ణవేణి, అన్నపూర్ణ ఈరోజు కార్యక్రమంలో భాగంగా నూజివీడు పట్టణంలో గిఫ్ఫర్డ్ మెమోరియల్ హాస్పిటల్ ( అమెరికన్ హాస్పిటల్) మెటస్ అనుబంధ సంస్థ వారి ఆధ్వర్యంలో రోడ్డు భద్రత మోసోత్సవాల కార్యక్రమం చేయడం జరిగినది. ముఖ్య అతిథులుగా ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ అమెరికన్ హాస్పిటల్ నూజివీడు శ్రీ శ్యామ్ మోసెస్ పాల్గొనడం జరిగినది. ఈ అమెరికన్ హాస్పిటల్ 1925 నూజివీడు పట్టణంలో ప్రారంభించడం జరిగినది. ఈ కార్యక్రమంలో స్కూల్ బస్సు డ్రైవర్స్,కాలేజీ యాజమాన్యం, హాస్పటల్ సిబ్బంది పాల్గొనడం జరిగినది. డ్రైవర్స్ అందరికి కంటి పరీక్షలు మరియు బిపి వంటి జనరల్ చెకప్ చేసినారు, అంతేకాకుండా ఈ రోడ్డు భద్రత నియమాలు గురించి డ్రైవర్ తీసుకోవాల్సిన జాగ్రత్తలు వాహనాన్ని నడిపేటప్పుడు మద్యం సేవించకుండా వాహనం నడపాలని రోడ్డుమీద ఎటువంటి ప్రమాదాలను జరగకుండా మన వంతు బాధ్యతగా డ్రైవింగ్ చేయాలని, రోడ్డు ప్రమాదం జరిగినప్పుడు క్షతగాత్రులను అంబులెన్స్ సర్వీస్ ద్వారా హాస్పటల్ పంపించటం గాని, మన దగ్గర ఉన్న ఫస్ట్ ఎయిడ్ కిట్ ద్వారా అత్యవసర చికిత్స అందించడం గాని డ్రైవర్స్ యొక్క పూర్తి బాధ్యత కలిగి ఉండాలని, ప్రతి ప్రమాదానికి నిర్లక్ష్యమే కారణం కాకుండా మన వంతు బాధ్యతగా డ్రైవింగ్ చేయాలని ముఖ్యంగా సెల్ఫోన్ డ్రైవింగ్ చేయకూడదని, ట్రాఫిక్ సిగ్నల్స్ ని పాటించాలని, వాహనం యొక్క కండిషన్ పూర్తి అవగాహన కలిగి ఉండాలని, వచ్చిన ప్రతి డ్రైవర్ కు మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ తెలియజేశారు. ఇటువంటి ముఖ్య కార్యక్రమంలో మేము భాగస్తులు అవుతామని సాయి ప్రణీత స్కూల్ పిల్లలు రోడ్డు భద్రతా నియమాల విషయాలు స్లోగన్స్ మరియు ప్లగ్ ఆర్ట్స్ తాము సొంతగా తయారుచేసి ఈ రోడ్డు భద్రత మాసోత్సవాలు వారు పాలుపంచుకున్నారు. ఈ కార్యక్రమంలో రవాణా శాఖ సిబ్బంది మరియు హాస్పిటల్ యాజమాన్యం మరియు సాయి ప్రణీత స్కూల్ పిల్లలు పాల్గొన్నారు. ప్రజలందరికి పూర్తి అవగాహన కల్పించడం కొరకు ప్రభుత్వం వారు ఈ రహదారి భద్రతా కార్యక్రమాలను చేపట్టడం జరిగింది. కావున ఈ కార్యక్రమాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరుకుంటున్నాం.

## సుబ్రహ్మణ్యేశ్వరున్ని దర్శించుకున్న పంచాయతీ రాజ్ కమీషనర్ కృష్ణ తేజ



**మోపిదేవి/అవనిగడ్డ,జనవరి 6 (వార్తాప్రభ) :** కృష్ణాజిల్లా, మోపిదేవి మండలం, మోపిదేవిలో కొలువుతీరిన శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పంచాయతీరాజ్ కమిషనర్ మైలవరపు కృష్ణ తేజ మంగళవారం దర్శించుకున్నారు. స్వామివారి దర్శనానికి ఆలయానికి వచ్చిన కృష్ణ తేజ కు ఆలయ అధికారులు, అర్చకులు సాదర స్వాగతం పలికారు. తొలుత నాగ పుట్టలో పాలు పోసి మొక్కు బడులు చెల్లించుకున్న అనంతరం గర్భాలయంలో కొలువుదీరిన శ్రీ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ డిప్యూటీ కమిషనర్ మరియు కార్యనిర్వాహణ అధికారి దాసరి శ్రీరామ వరప్రసాదరావు ,ఆలయ అర్చకులు స్వామివారి తీర్థప్రసాదాలు, వేద ఆశీర్వచనాలు, చిత్రపటాన్ని అందించారు. వీరి వెంట వివిధ శాఖల అధికారులు ఉన్నారు.

## వాలీబాల్ పోటీల్లో ప్రతిభ కనబరిచిన కీర్తి



**కంకిపాడు / పెనమలూరు,జనవరి 6 (వార్తాప్రభ) :** విజయవాడ లో జరిగిన జిల్లా స్థాయి వాలీబాల్ పోటీల్లో కంకిపాడు కు చెందిన టీడీపీ నేత కాకుమాను రమేష్ కుమార్తె గుణకీర్తిచౌదరి ప్రతిభను కనబరిచింది. గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కాలేజీలో పాలిటెక్నిక్ చదువుతుంది. కాలేజీలో నిర్వహించిన పోటీల్లో మండల స్థాయి పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరచడంతో కాలేజీ తరపున తరపున జిల్లాస్థాయి వాలీబాల్ పోటీల్లో పాల్గొని విన్నర్ ట్రోఫీ ను టీం సాధించారు. ఈనెల 28 న జరిగే రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు గుణకీర్తి ఎంపికయ్యారు. కంకిపాడుకు చెందిన పలువురు గుణ కీర్తికి అభినందనలు తెలిపారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada, Andhra Pradesh and Published from D.No.30-22-3/11, Beside Union Bank Of India, Kotha Vantena Road, Seetaramapuram, Vijayawada - 520004, A.P. Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188